హల్‌చల్ చేసిన ఆకతాయిలు అరెస్టు - 2లో

చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి - 6లో

డ్వాక్రా మహిళలకు ఆర్థిక సాయం పెంపు - 15లో

ఈనాడు
కడప
బుధవారం 23 ఆగస్టు 2017
16 పేజీలు

చాలా కష్టపడుతున్నాం



మేం 40 ఏళ్లుగా విగ్రహాల తయారీలో కష్టపడుతున్నాం. ఏటా మట్టివిగ్రహాలను తయారుచేసి మార్కెట్‌లోకి పంపిస్తున్నాం. ఆదాయం ఉన్నా లేకున్నా మా ప్రయత్నం మాత్రం ఆగదు. కొన్నేళ్లు మేం తీసుకెళ్లిన బొమ్మలు అమ్ముడుకాక వెనక్కి తెచ్చాం. పెట్టుబడీ గిట్టుబాటు కాలేదు. తయారీ మాత్రం ఆపలేదు. ఈ ఏడాది కాస్త మెరుగ్గానే ఉంది. పర్యావరణానికి మంచి చేసే మా ప్రయత్నానికి ఎప్పటికీ వృథాపోదు.

- పెద్దసుబ్బయ్య, తయారీదారు, పాలెంపల్లి

పిండిబొమ్మలు మా ప్రత్యేకత



మా ఇంట్లో పిండిబొమ్మలు తయారుచేస్తాం. మట్టితో పాటు ఈ పిండిబొమ్మలు మా ప్రత్యేకత. మైదాతో పాటు కొన్ని వృథా కాగితాలను గుజ్జు కింద మార్చి ఈ బొమ్మను రూపొందిస్తాం. ఒక్కో బొమ్మకు రూ.1500 వరకు పెట్టుబడి అవుతుంది. రూ.2000-2500 మధ్యన విక్రయిస్తాం. పర్యావరణానికి నష్టం లేని విగ్రహాల తయారీనే మా లక్ష్యం.

- భరత్, తయారీదారు, బీటెక్ విద్యార్థి

★ మట్టి ప్రతిమల తయారీలో ప్రత్యేకత

★ 40 ఏళ్లుగా అదే బాట.. పర్యావరణ హితమే లక్ష్యం

★ ఈ ఏడాది భలే గిరాకీ.. హైదరాబాద్ నుంచి భారీ ఆర్డర్లు

★ కలిసొచ్చిన 'పీవోపీ'పై నిషేధం

పర్యావరణ రక్షణ పాలెంపల్లె ప్రతిన

ఈనాడు ఈటీవీ పరిశీలన



ఈనాడు, కడప - న్యూస్‌టుడే, చిన్నచౌకు

పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టారు. . ప్రకృతి వనరులను కాపాడుకునేందుకు పాలెంపల్లి వాసులు ప్రతిన బూనారు.. జనహితమే తమ అభిమతమై, రసాయనాల వాడకంపై ప్రత్యక్ష యుద్ధం ప్రకటించారు.. ఆశించిన కూలీ దక్కకున్నా, ఆర్థికంగా అంతంతమాత్రంగానే అయినా సహజ సిద్ధమైన ప్రతిమలే పూజకు వెళ్లాలనే సదుద్దేశంతో ఉద్యమంలా కృషి చేస్తున్నారు.. 40 ఏళ్లుగా మట్టి విగ్రహాల తయారీలో ప్రత్యేకత చాటుతూ అంతర్రాష్ట్ర మార్కెట్‌లో ప్రధాన భూమిక పోషిస్తున్నారు కడప శివారు పాలెంపల్లివాసులు ఇక్కడ సుమారు 500 కుటుంబాలు నివాసం ఉంటుండగా.. అందులో 300 కుటుంబాలు ప్రస్తుతం మట్టి (మిగతా 7లో)



పాలెంపల్లిలో ప్రతి ఇంటి ముందు ఇలా మట్టి గణపయ్య విగ్రహాలే కనిపిస్తాయి



విక్రయానికి సిద్ధంగా మట్టి బొమ్మలు

14 నెలలుగా మరుగునే మాఫీ



రుణమాఫీ పత్రం

✻ రుణమాఫీ పత్రాలు తీసుకెళ్లని రైతులు

✻ జేడీ కార్యాలయంలో నాలుగు వేల పత్రాలు

✻ వాటి విలువ సుమారు రూ.40 కోట్లు

న్యూస్‌టుడే-కడప వ్యవసాయం

చాపాటి వెంకట శివారెడ్డి తండ్రి వెంకట స్వామిరెడ్డి, యర్రగుంట్ల మండలం కలమల్ల గ్రామం. ఆధార్ సంఖ్య 333828632189. ఈయన ఓ బ్యాంకు నుంచి రుణం పొందారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. తొలివిడతగా రూ.23,438 రైతు ఖాతాలో ప్రభుత్వం జమ చేసింది. మిగిలిన రూ.93,754 రుణ ఉపశమన అర్హత పత్రాన్ని జారీ చేసింది. నాలుగు వార్షిక వాయిదాల్లో బ్యాంకుల నుంచి ఆ మాఫీ మొత్తాన్ని పొంద వచ్చని రైతు సాధికార సంస్థ రుణ ఉప శమన అర్హత పత్రాన్ని జారీ చేసి ఇప్పటికి సరిగ్గా 14 మాసాల 14 రోజులవుతోంది. ఆ పత్రాన్ని పొందేందుకు రైతు రాలేదు.

పాడవుతున్న పత్రాలు : చాపాటి వెంకట శివారెడ్డి లాగే సుమారు నాలుగు వేల మంది రైతులకు సంబంధించిన రుణ ఉపశమన అర్హత పత్రాలు వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు కార్యాలయంలో పడిఉన్నాయి. రుణ మాఫీ కాక రాజధానికి, జిల్లా కేంద్రానికి పరుగులు తీసి అవస్థలు పడుతున్న రైతులను మనం నిత్యం చూస్తునే ఉన్నాం. సోమవారం అయితే పదుల సంఖ్యలో రుణమాఫీ కాలేదని, అయినా సమస్యలు ఉన్నాయంటూ అర్జీలు పట్టుకుని ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్, జేసీలకు ఇస్తున్న రైతులు ఉన్నారు. స్పష్టంగా రుణం మాఫీ అయినా స్పందించక పోవడం ఏమిటని అంతుపట్టని (మిగతా 7లో)



కడపలో సమ్మె

ప్రైవేటీకరిస్తే సమ్మెటపోటే

బ్యాంకుల ప్రైవేటీకరణ వైపు మొగ్గు చూపితే 'సమ్మె'టపోటు తప్పదని బ్యాంకు ఉద్యోగులు హెచ్చరించారు. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ పిలుపు మేరకు దేశవ్యాప్త బంద్‌లో భాగంగా బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మెలో పాల్గొన్నారు. జిల్లావ్యాప్తంగా అన్ని బ్యాంకుల వద్ద ఆందోళన చేపట్టారు. కార్పొరేట్ మొండి బకాయిలను రద్దు చేయ వద్దని, బ్యాంకు రుణ ఎగవేతదారులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. కడపలో సమ్మెలో పాల్గొన్న వివిధ బ్యాంకులకు చెందిన సిబ్బందిని చిత్రంతో చూడవచ్చు. వివరాలు 16లో

పాలికల జాగా.. అక్రమార్కుల పాగా



ఈ చిత్రంలో కనిపిస్తున్నది ప్రొద్దుటూరు పురపాలికకు చెందిన విలువైన స్థలం.. వసంతపేటలో ఉన్న ఈ భూమి దశాబ్దాల కిందట పాలిక స్థలంగా రికార్డుల్లో నమోదైంది. ఇక్కడ బాలబడి కొనసాగింది. ప్రస్తుతం ఆక్రమణల పాలైంది. ఓ ధార్మికసంస్థ వ్యక్తులు పాగా వేశారు.. అనధికారికంగా ఓ కల్యాణ మండపాన్ని నిర్మించారు. ఆ మండపంలో వచ్చే సొమ్ము నిర్వాహకులకే వెళుతోంది. స్వాధీనానికి పాలిక ప్రయత్నిస్తున్నా వీలుకావడం లేదు. తాఖీదులతో కథ ముగిసింది.



ఇక్కడ కనిపిస్తున్నదీ ఆక్రమణల్లో చిక్కిన స్థలమే. రాయచోటి నడిబొడ్డున బస్టాండు సమీపంలో ప్రధాన రహదారి ఆనుకుని ఉన్న పురపాలిక భూమి ఇది.. వ్యాపార సముదాయాల మధ్యన ఉన్న ఈ స్థలం కూడా ప్రస్తుతం ఆక్రమణకు గురవుతోంది.. ఒకప్పుడు ఇందులో తాగునీటి ట్యాంకు ఉండగా క్రమంగా అది కనుమరుగైంది. రూ.40 లక్షల విలువైన ఆ స్థలంపై కొందరు కన్నేశారు. పదేళ్లుగా ఖాళీగా ఉన్న ఇందులో ప్రస్తుతం నిర్మాణాల దిశగా అడుగులు పడుతున్నాయి.

జిల్లాలోని పుర, నగరపాలికల్లో ఇష్టారాజ్యంగా కబ్జాలు

రూ.కోట్ల ప్రభుత్వ స్థలాలకు ఎసరు వందల ఎకరాలు హస్తగతం

ఏళ్లుగా ఆక్రమణల పరంపర.. శాశ్వత నిర్మాణాలతో దర్జా

ఈనాడు, కడప

పాలిక స్థలాలు పరాధీనమవుతున్నాయి.. కాపాడాల్సిన కంచే చేను మేస్తుండటం.. కట్టడి చేయాల్సిన యంత్రాంగమే అక్రమార్కులకు సహకరిస్తుండటం.. వెరసి జిల్లాలోని పుర, నగరపాలికల్లో రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములు అక్రమార్కుల చేతుల్లోకి చేరిపోతున్నాయి.. తప్పుడు పత్రాలు, రిజిస్ట్రేషన్ల మాటున కొందరు, రాజకీయ అండ చూసుకుని మరికొందరు అడ్డంగా కథ నడిపిస్తున్నారు. జిల్లాలో కడప నగరపాలిక కాగా.. ప్రొద్దుటూరు, పులివెందుల, రాయచోటి, బద్వేలు, మైదుకూరు, జమ్మలమడుగు, రాజంపేట, యర్రగుంట్ల పురపాలికల జాబితాలో ఉన్నాయి. జిల్లా భూభాగంలో సుమారు 466.76 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని పాలికలే కలిగి ఉండగా.. 9,06,769 మంది జనాభా నగర, పట్టణాలకే పరిమితమయ్యారు. 256 వార్డులు/డివిజన్లు ఉన్న ఈ పాలికల్లో 2,09,525 కుటుంబాలు నివాసముంటున్నాయి. ఏటా పట్టణాలకు వచ్చే జనాభా సంఖ్య పెరుగుతోంది. వారి అవసరాలకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయడం పాలికలకు ప్రధాన సమస్యగా తయారవుతోంది. ట్యాంకుల నిర్మాణం నుంచి పార్కుల ఏర్పాటు వరకు ప్రతిదీ 'అదనం'గా నెలకొల్పాల్సిన అవసరం ఏర్పడుతోంది. పాలికలకు ఉన్న స్థలాలు కబ్జా కావడం.. అదనపు స్థలాలు లేకపోవడం సమస్యగా మారుతోంది.

ఇదీ పరిస్థితి.. : జిల్లా పరిధిలోని పుర, నగరపాలికల్లో స్థలాల కొరత తీవ్రంగా (మిగతా 7లో)

చోరీకి పాల్పడిన నిందితురాలి అరెస్టు

13 తులాల బంగారు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న సి.ఐ. సదాశివయ్య

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : పట్టణంలోని మోడంపల్లిలోని ఓబులమ్మ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన జిన్నారోడ్డుకు చెందిన మల్లెల అప్సర్ అలియాస్ అప్సర అనే మహిళను రెండో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసు వివరాలను పట్టణ సి.ఐ. సదాశివయ్య వెల్లడించారు. మల్లెల ఓబులమ్మ అనే మహిళ మోడంపల్లిలో తన ఇంట్లో ఒక్కరే నివాసముంటున్నారు. ఈమెకు గేదెలున్నాయి. రోజులాగానే వాటిని మేత కోసం బయటి ప్రాంతానికి తీసుకెళ్లారు. ఇంటి తాళం వేసి చెవిని కిటికీలో పెట్టి వెళ్లటం ఈమె అలవాటు. జిన్నా రోడ్డుకు చెందిన మల్లెల అప్సర మూడు రోజులుగా ఓబులమ్మ ఇంటికి పాల కోసం వస్తున్నారు. ఈ సమయంలో ఓబులమ్మ తాళం చెవిని ఎక్కడెక్కడ పెట్టి వెళుతుందనే విషయాలను గమనించారు. ఈనెల 19వతేదీన అప్సర పాల కోసం ఓబులమ్మ ఇంటికి వెళ్లారు. తాళం వేసి ఉండటాన్ని గమనించిన అప్సర కిటికీలో ఉంచిన చెవిని తీసుకుని తలుపు తీసుకుని ఇంటి లోపలకు వెళ్లారు. బీరువాలో దాచిన 13 తులాల బంగారు నగలును ఎత్తుకెళ్లారు. ఇంటి నుంచి వెళ్తున్న నిందితురాలిని సమీపంలోని ఒక వ్యక్తి గమనించారు. ఓబులమ్మ ఇంటికి రాగానే విషయాన్ని తెలియజేశారు. దీంతో ఓబులమ్మ ఇంట్లోని బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారని నిర్ధరించుకుని ఈనెల 20వతేదీన రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు పాలకని వచ్చే జిన్నారోడ్డుకు చెందిన మల్లెల అప్సర ఈ దొంగతనానికి పాల్పడ్డారని గుర్తించారు. ఆమెను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా నేరాన్ని నిందితురాలు అంగీకరించినట్లు సి.ఐ. సదాశివయ్య తెలిపారు. బాధితురాలు ఓబులమ్మ కూతురు హైదరాబాదులో ప్రైవేటు ఉద్యోగం చేస్తోంది. తన కూతురుకు పెళ్లి చేయాలని బంగారును ఇటీవలే కొనుగోలు చేసి ఇంట్లో పెట్టుకున్నట్లు ఆమె ఫిర్యాదులో పుర్కొందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుమల్లేశ్వరరెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

హల్‌చల్ చేసిన ఆకతాయిల అరెస్టు



ఆర్టీసీ బస్సుపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేసి మీడియాకు చూపిస్తున్న పోలీసులు

పలు సెక్షన్ల కింద కేసుల నమోదు

సమావేశంలో డీఎస్పీ మాసూం బాషా

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండు నుంచి బస్సును వెంబడిస్తూ.. డ్రైవర్ విధులకు ఆటంకం పరచి.. రాయితో బస్సు అద్దాన్ని పగులకొట్టి.. ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేసి.. డ్రైవరుపై హత్యా యత్నానికి పాల్పడిన ఆకతాయిలను కడప రెండో పట్టణ ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. వారిపై పలు కేసులను నమోదు చేసి రిమాండుకు తరలించారు. అరెస్టైన వారిని మంగళవారం కడప రెండో పట్టణ ఠాణాలో డీఎస్పీ మాసూంబాషా మీడియా ఎదుట హాజరు పరిచారు. డీఎస్పీ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి.. ఈనెల 20వ తేదీ రాత్రి 11 గంటలకు కడప డిపో నుంచి విజయవాడకు 0155 నంబరు గల సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరింది. ఇంతలో కడప బెల్లం మండీ వీధికి చెందిన షేక్ యూనస్, బీవీ.రావు వీధికి చెందిన వంశీలిద్దరు ద్విచక్ర వాహనంపై బస్సును ఛేజ్ చేశారు. ద్విచక్ర వాహనాన్ని అడ్డదిడ్డంగా నడుపుతూ బస్సు డ్రైవర్ విధులకు తీవ్ర ఆటంకం కలిగించారు. ఒక దఫాలో బస్సు డ్రైవర్ నచ్చజెప్పినప్పటికీ వారు వినకుండా కోటిరెడ్డి కూడలి, సంధ్యాకూడలి, ఐటీఐ కూడలి మీదగా మరియాపురం చర్చి వరకు బస్సును వెంబడించారు. మరియాపురం వద్ద డ్రైవర్ బస్సును ఆపాడు. వెంటనే షేక్ యూనస్ రాయితో బస్సు వెనకవైపు అద్దాలు పగులగొట్టాడు. వెంటనే ప్రయాణికులు షేక్ యూనస్‌ను బస్సులో వేసుకుని అల్మాస్‌పేట మీదుగా ఒకటో పట్టణ ఠాణాకు తీసుకెళ్లాలని బయలుదేరారు. వారిలో రెండో వాడు వంశీ మిగిలిన స్నేహితులకు ఫోన్ చేసి మట్టి పెద్దపులి వీధి వద్దకు రమ్మని చెప్పాడు. బస్సు మట్టి పెద్దపులి వీధి వద్దకు రాగానే ఐదుగురు ఆకతాయిలు అక్కడికి చేరుకుని బస్సును ఆపి రాళ్లు, కట్టెలతో బస్సు డ్రైవర్‌ను చంపేందుకు ప్రయత్నించారు. డ్రైవర్ ఎంతో చాకచక్యంగా బస్సును ఆర్టీసీ బస్టాండుకు తీసుకెళ్లి ప్రయాణికులందరినీ సురక్షితంగా వేరే బస్సు ఎక్కించి విజయవాడకు పంపించారు. అప్పటికై షేక్ యూనస్‌ను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. బస్సు డ్రైవర్ కొండయ్య, డిపో అదనపు మేనేజరు గోవర్ధన్‌రెడ్డిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెండో పట్టణ ఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. దేవుని కడప మత్స్యశాఖ కార్యాలయం వద్ద ఉన్న వంశీతో పాటు బెల్లంమండీ వీధికి చెందిన చంద్రశేఖర్, అలీ, సత్యరామసాయి, కుమ్మరి కుంటకు చెందిన వినయ్‌కుమార్‌రెడ్డి, రాజారెడ్డి వీధికి చెందిన సతీష్‌బాబులను అరెస్టు చేశామని డీఎస్పీ చెప్పారు. వీరిందరి వయస్సు 23 సంవత్సరాలలోపే ఉందన్నారు. వీరిలో వంశీ, సతీష్‌బాబులు డిగ్రీ చదువుతుండగా, సత్యరామ్‌సాయి బీ.ఫార్మసీ చదువుతున్నారు. చదువుకోవాల్సిన వయస్సులో ఇలాంటి ఘటనలకు పాల్పడటం నేరమన్నారు. ఈ ఘటనను పోలీసు శాఖ చాలా తీవ్రంగా పరిగణించింది. ఈ మేరకు వీరందరిపై 147, 148, 307, 341, 353 రెడ్‌విత్ 149 ఐపీసీ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశామని డీఎస్పీ పేర్కొన్నారు. బుల్లెట్ వాహనాన్ని స్వాధీనపరచుకున్నామని డీఎస్పీ చెప్పారు. కార్యక్రమంలో అర్బన్ సీఐ భాస్కర్‌రెడ్డి, ఎస్సై రుషేంద్రబాబుతో పాటు సిబ్బంది ఉన్నారు.

ఆకతాయిలు-రౌడీమూకల ఆటకట్టిస్తా

యువత దేశానికి వెన్నెముక, అలాంటి యువత ఇలాంటి ఘటనలకు పాల్పడటం క్షమించరాని నేరమని డీఎస్పీ స్పష్టం చేశారు. ఇలాంటి వారిని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఎంతటి వారికైన శిక్ష తప్పదని హెచ్చరించారు. మంచి మార్గంలో నడవాల్సిన యువత మద్యానికి బానిసై చదువుకోవాల్సిన వయస్సులో చెడు అలవాట్లు నేర్చుకోవడం దారుణమని ఖండించారు. కడప నగరంలో ఎవరైనా ఆకతాయిలు, రౌడీమూకలు అల్లర్లు సృష్టించాలని చూస్తే సహించేది లేదని చెప్పారు. నగరంలో ఇలాంటి రౌడీమూకలు, ఆకతాయిలున్నట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. ఆప్రాంతాలపై పోలీసుల నిఘా ఎక్కువగా ఉంటుందన్నారు. అలానే కడప శివారు ప్రాంతాల్లో బైక్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తమకు సమాచారం ఉందన్నారు. బైక్ పోటీలు చేస్తే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని డీఎస్పీ చెప్పారు. తల్లి దండ్రులు తమ పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా చదువుకుంటున్న విద్యార్థులకు బైక్‌లు ఇవ్వరాదని కోరారు. పిల్లలు ఇలా తయారు కావడానికి తల్లిదండ్రుల బాధ్యత కూడా ఉందన్నారు.

ఉసురు తీసిన 'వ్యసనం'

ఉరివేసుకుని అటవీశాఖ ఒప్పంద ఉద్యోగి మృతి



ఉరివేసుకుని చనిపోయిన గోవర్ధన్

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఒక గుక్కెడు మద్యం తాగినంత మాత్రాన కుటుంబాలు రోడ్డునపడతాయా..? ఎవర్రా చెప్పింది. మాకు అన్నీ తెలుసు. తాగుతాం.. చక్కగా ఇంటికెళ్లి భార్యాపిల్లలను చూసుకుంటాం. ఇలా ఉంటుంది మద్యానికి బానిసలైనవారి మనోభావం. కానీ వారు తాగే ఆ గుక్కగుక్క మద్యం ఏదోఒకరోజు వ్యవసనంలామారుతుంది. మత్తులో ఏంచేస్తున్నామోకూడా తెలియని దారిద్ర్యం దాపురిస్తుంది. మంగళవారం రైల్వేకోడూరులోకూడా ఇదే జరిగింది. ప్రేమించి పెళ్లిచేసుకున్న భార్య, పండంటి బిడ్డ ఉన్నా.. తాగుడుకు బానిసైన భర్త ఉరితాడుకు వేలాడుతూ కనిపించాడు. తననే నమ్ముకున్న భార్యాబిడ్డలను విధిన పడేశాడు. వివరాల్లోకెళితే.. జమ్మలమడుగుకు చెందిన ముత్రాసు గోవర్ధన్(31), సరస్వతి ఇద్దరూ ప్రేమించుకున్నారు. కులాలు వేరుకావడంతో పెద్దలు అంగీకరించలేదు. వారిని ఎదిరించి ఇద్దరూ ఒక్కటయ్యారు. కుటుంబ సభ్యులు పట్టించుకోకపోవడంతో రైల్వేకోడూరుకు చేరారు. గోవర్ధన్ బాలపల్లె రేంజ్ కార్యాలయంలో ఒప్పంద కంప్యూటర్ ఆపరేటర్‌గా, సరస్వతి ఓ కార్పొరేట్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేసుకోసాగారు. వీరికి ఆరేళ్ల కుమారుడున్నాడు. గోవర్ధన్ మెల్లిగా మద్యపానానికి బానిసయ్యాడు. తన జీతం సరిపోక భార్య జీతంకూడా తీసుకెళ్లిపోయేవాడు. అదీ సరిపోకపోతే ఆమెను డబ్బులు తీసుకురమ్మని చావగొట్టేవాడు. ప్రేమించి పెళ్లిచేసుకున్నందున తన బాధలను ఎవరికీ చెప్పుకోలేక సరస్వతి తనలోతానే కుమిలిపోయేది. ఈనేపథ్యంలో గోవర్ధన్ కార్యాలయానికి కూడా సరిగా వెళ్లడంలేదు. అధికారులు రమ్మని పిలిచినా తాను రానంటూ సమాధానం చెప్పేవాడు. మంగళవారం మధ్యాహ్నం భార్య పాఠశాలనుంచి తిరిగి వచ్చి తలుపులు తెరిచేసరికి భర్త ఉరితాడుకు వేలాడుతూ కనిపించాడు. ఈ హఠాత్పరిణామంతో ఆమె దిగ్భ్రాంతికి గురైంది. స్థానికుల సమాచారంతో సీఐ సాయినాథ్, ఎస్సై వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకున్నారు. గోవర్ధన్ మృతిపై ఆరాతీశారు. జమ్మలమడుగులో ఉన్న అతని కుటుంబసభ్యులకు వివరం తెలిపారు. ఆత్మహత్య చేసుకున్నాడా లేక ఇంకేదైనా జరిగిందా అనేకోణంలో విచారిస్తామని సీఐ తెలియజేశారు.



విలపిస్తున్న కుటుంబసభ్యులు

18 మంది ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్టు





పోరుమామిళ్ల : స్మగ్లర్ల వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనువాసులు.. రైల్వేకోడూరు : పట్టుబడిన దుంగలు, నిందితులతో అటవీ అధికారులు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పోరుమామిళ్ల అటవీ ప్రాంత పరిధిలోని మూడుచోట్ల నిర్వహించిన దాడుల్లో 16 ఎర్రచందనం దుంగలు, 16 మంది రెండు వాహనాలను స్వాధీనం చేసుకున్నామని మైదుకూరు డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. పోరుమామిళ్ల సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టు అయిన వారిలో మోస్టువాంటెడ్ స్మగ్లర్లు బెంగళూరుకు చెందిన శశికుమార్, నెల్లూరు జిల్లా ఇంజమూరు గుద్దేటి రాంనాథ్‌రెడ్డికి అనుచరులైన చలమచర్ల శ్రీనివాసులు, నల్లు కిష్టయ్య, షేక్ చింపర్తి పకృవల్లి ఉన్నారన్నారు. వీరు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఎర్రచందనం దుంగలను నరికి బెంగళూరు ప్రాంతాలకు అక్రమంగా తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని చెప్పారు. పోరుమామిళ్ల మండలం పరిధిలోని వెంకటాపురం సమీపంలో చేపట్టిన వాహనాల తనిఖీలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న ఆరు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. రామేశ్వరం గ్రామానికి చెందిన చలమల చెర్ల శ్రీనివాసులు, సవరం కిట్టయ్య, షేక్ నాయబ్ రసూల్ ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం సంజీవరాయుపేట, బసన్నపల్లెకు చెందిన రత్తయ్య, రామాపురం ఆవుల పోలిరెడ్డి, కర్నూలు జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలానికి చెందిన సవరం వీరయ్యలను ఈ కేసులో అరెస్టు చేశామన్నారు. కలసపాడు మండలంలోని నీలాపురం అటవీ ప్రాంతంలో అక్రమంగా తరలించేందుకు సిద్ధపరచిన 5 ఎర్రచందనం దుంగలను కూడా స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ కేసులో కర్నూలు జిల్లా పాణ్యంకు చెందిన నల్లు కిట్టయ్య, ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం దిగువమెట్ట మెగావత్ రామకృష్ణనాయక్, కర్నూలు జిల్లా రుద్రవరంపల్లెడ మల్లేశ్వరుడు, రామాపురం రసూల్‌బాషా, రామేశ్వరానికి చెందిన సవరం రమణయ్యలను అరెస్టు చేశామని చెప్పారు. వీరి నుంచి ఒక ద్విచక్ర వాహనం, 141 కిలోల బరువున్న 5 ఎర్రచందనం దుంగలు, మూడు చరవాణులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాశినాయన మండలం ఇగుళ్లపాడు అటవీప్రాంత పరిధిలోని తోకరస్తా ప్రాంతంలో రవాణాకు సిద్ధపరచిన 5 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ దాడిలో చాపాడు మండలం ఖాదరపల్లె చింపతి ఫకృవల్లి, మహబూబ్‌బాషా, యాపరపల్లె ఆలీ, కడప పట్టణంలోని భాగన్యనగర్ కాలనీకి చెందిన సురభి మహేష్, రామేశ్వరం గ్రామానికి చెందిన సవరం శ్రీనివాసులను అరెస్టు చేశామని తెలిపారు. ఈ దాడిలో పాల్గొన్న సీఐ పద్మనాభన్, పోరుమామిళ్ల, కలసపాడు, బి.కోడూరు మండలాల ఎస్సైలు పెద్దఓబన్న, వెంకటరమణ, మద్దిలేటి, ఏఎస్సై పుల్లన్న, సర్కిల్ పోలీసులు పాల్గొన్నారు. 16 మంది స్మగ్లర్లను అరెస్టు చేయటంలో కృషి చేసిన ఎస్సైలు, పోలీసులను డీఎస్పీ అభినందించారు.

వైకోట అటవీప్రాంతంలో

రైల్వేకోడూరు : నియోజకవర్గంలోని వైకోట అటవీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారుఝామున ఐదు ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు రేంజర్ నయీంఅలీ పేర్కొన్నారు. అక్రమరవాణా జరుగుతోందన్న సమచారం మేరకు తమ సిబ్బందితో కలసి దాడులు చేసినట్లు ఆయన చెప్పారు. కన్నెగుంట గిరిజనకాలనీకి చెందిన నల్లం మల్లీశ్వరి, మేకల రమేష్ అనేవారు ఈ దుంగలను తరలించడానికి ప్రయత్నిస్తుండగా పట్టుకున్నామన్నారు. వీటి విలువ ప్రభుత్వ ధరప్రకారం రూ. 52,000 ఉంటుందన్నారు. నిందితులపై కేసునమోదుచేసి కోర్టుకు హాజరుపరిచినట్లు ఆయన తెలియజేశారు.

వృద్ధురాలి సంబంధికులపై సుమోటో కేసు నమోదు

స్పందనకు వందనం

ఈ నెల 28న కోర్టు హాజరు కావాలి

చిన్నచౌకు (కడప, న్యూస్‌టుడే): ఆస్తి కోసం వృద్ధురాలిని ఇంటి నుంచి గెంటేసిన సంబంధీకులపై సుమోటో కింద కేసు నమోదు చేసినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 28న కోర్టు హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. 'ఈనాడు'లో మంగళవారం 'న్యాయం కోసం నాలుగేళ్లుగా ఎదురుచూపులు' శీర్షికన కథనం ప్రచురితమైంది. కడప జిల్లా రైల్వేకోడూరులో ఆస్తి కోసం వెంకటమ్మను సంబంధీకులు నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేశారు. ఆమె పొలానికి నీటిని ఇవ్వకుండా చేశారు. పెద్ద మనుషుల జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరిస్తామని వృద్ధురాలికి చెప్పారు. కానీ నాలుగేళ్లు అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదు. నాలుగేళ్ల నుంచి వృద్ధురాలు న్యాయం కోసం ఎదురు చూస్తోంది. వెంకటమ్మ దీనగాథ 'ఈనాడు'లో ప్రచురితం కావడంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ స్పందించారు. ఆమె సంబంధీకులపై సుమోటో కింద కేసు నమోదు చేస్తూ నోటీసులు జారీ చేశారు. ఈనెల 28న కోర్టుకు హాజరు కావాలని ఆదేశించారు.

ఆకతాయిల ఆటలు.. స్టేడియానికి బీటలు!



చేతులు శుభ్రం చేసుకునే వాష్‌బేసిన్‌ను ఇలా పగులగొట్టేశారు



రాజంపేటలో రూ.2.10 కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియం

వృథాగా రూ.2.10 కోట్ల విలువైన ఆటల కేంద్రం

అద్దాలు.. కిటికీలు.. తలుపులు.. మరుగు దొడ్లు ధ్వంసం

ఇదీ రాజంపేట ఇండోర్ స్టేడియం దుస్థితి

ప్రభుత్వం ఖర్చుచేసే ప్రతిపైసా ప్రజలకు ఉపయోగపడాలి. ప్రజాధనంతో చేపట్టే పని జనం అవసరాలు తీర్చేలా ఉండాలి.. గుత్తేదారుల కోసం, కమీషన్ల కోసం అన్నట్లు పనులుచేస్తే ఆశించిన ప్రయోజనం కలగక పోగా ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది.. రాజంపేట ప్రభుత్వ క్రీడా మైదానంలో నిర్మించిన ఇండోర్ స్టేడియం దుస్థితి ఇందుకో ఉదాహరణగా నిలుస్తోంది. సుమారు రూ.2.10 కోట్ల వ్యయంతో నిర్మించి ఈ ఇండోర్ స్టేడియం ప్రస్తుతం ఆకతాయిల అడ్డాగా మారింది. ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలు నిత్యకృత్యమయ్యాయి. నాసిరకం పనుల వల్ల కట్టడంలో అప్పుడే చీలికలు కనిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ.. కాపలా లేకపోవడంతో భవనం దారుణంగా మారింది. ఇందులో క్రీడా సామగ్రి లేదు.. క్రీడలు కూడా మొదలవనే లేదు. అప్పుడే అధ్వాన స్థితికి చేరింది. ఇంతాచేసి దీన్ని ఎవరి కోసం.. ఎందుకోసం కట్టారో తెలియని అయోమయ పరిస్థితి క్రీడాకారులకు శాపంగా మారింది.

రాజంపేట, న్యూస్‌టుడే : రాజంపేట పట్టణంలోని ప్రభుత్వ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన ఇండోర్ స్టేడియం నిరుపయోగంగా మారి అసాంఘిక కార్యకలాపాలకు నిలయమైంది. నాలుగేళ్లపాటు కొనసాగిన దీని నిర్మాణ పనులు గతేడాది నవంబరులో పూర్తయ్యాయి. సీఎం చంద్రబాబునాయుడు రాజంపేట పర్యటనలో భాగంగా గత నవంబరు 26న దీన్ని ప్రారంభించారు. ఇంతవరకు ఈ భవనాన్ని ఎవర్నికైనా అప్పటించటం గాని, లేదా సంబంధిత అధికారులు పర్యవేక్షించడం గాని చేయలేదు. ఫలితంగా సాయంత్రమైందంటే చాలా ఆకతాయిలు, తాగుబోతులు ఇందులో తిష్టవేస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. జిల్లాకు మంజూరైన ఇండోర్ స్టేడియాలలో పూర్తయింది ఇదొక్కటే. రైల్వేకోడూరులో పనులు అసంపూర్తిగా ఉన్నాయి. జమ్మలమడుగులో ఇటీవలే అవసరమైన స్థలాన్ని గుర్తించారు. ప్రొద్దుటూరు, వేంపల్లె, రాయచోటి ప్రాంతాల్లో స్టేడియం నిర్మాణం కోసం స్థల అన్వేషణ జరుగుతోంది. అలాంటిది రాజంపేటలో సీఎం చేతులమీదుగా ప్రారంభించారన్న సంతోషం క్రీడాకారుల సంతోషం అధికారుల తీరుతో నీరుగారిపోయింది.

అద్దం కనిపిస్తే ధ్వంసమే.. : నిర్వహణ, పర్యవేక్షణ లేమితో ఇండోర్ స్టేడియం ప్రస్తుతం పాడుబడిన భవనంగా మారింది. ఆకతాయిలు భవనం చుట్టూ ఉన్న కిటికీలకు, ముందుభాగంలోని తలుపులకు ఉన్న అద్దాలను ధ్వంసం చేశారు. ఎక్కడా ఒక్క అద్దం లేకుండా చేశారు. భవనంలోని మరుగుదొడ్లలో ఏర్పాటు చేసిన పింగాణీ వస్తువులను పగలగొట్టారు. ఇక గదులను పరిశీలిస్తే గోడలు నెర్రెలు చీలాయి. ఎటుచూసినా చీలికలే దర్శనమిస్తున్నాయి. అవన్నీ గాలి నెర్రెలని అధికారులు తేలిగ్గా కొట్టిపడేస్తున్నారు. ఇక స్టేడియంలో క్రీడాకారులు, ప్రేక్షలకు కూర్చోవడానికి ఏర్పాటు చేసిన గ్యాలరీ కూడా నిరుపయోగంగా మారింది. ప్రభుత్వ క్రీడా మైదానానికి ముందు భాగంలో వ్యాపార గదులను నిర్మించారు. వాటిని సైతం ఎవరికీ కేటాయించకుండా వదిలేశారు.

పరికరాలు ఎక్కడ..? : రూ.కోట్ల వ్యయంతో నిర్మించిన ఇండోర్ స్టేడియం నిర్వహణ బాధ్యతలను అధికారులు ఎవరికీ అప్పగించలేదు. జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఆధీనంలో ఉన్న దీన్ని స్థానికంగా ఉండే ప్రభుత్వ పాఠశాలకు లేదా స్వచ్ఛంద సంస్థలకు అప్పగించి ఉంటే నేడు ఈ దుస్థితి తలెత్తేది కాదు. సీఎం ప్రారంభించి తొమ్మిది నెలలు కావస్తున్నా వినియోగంలోకి తేవడంలో అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారు. టెన్నిస్, బాల్‌బ్యాడ్మింటన్, షటిల్, బాస్కెట్‌బాల్ వంటి ఆటలు ఆడేందుకు వీలుగా ఈ భవనాన్ని నిర్మించారు. కాని ఇంతవరకు క్రీడా సామగ్రి రాలేదు. బాస్కెట్‌బాల్ స్తంభాలను తెప్పించినా పక్కన పడేశారు.



ఇండోర్ స్టేడియం ముఖద్వారం అద్దాలు ధ్వంసం



కిటికీలనూ వదల్లేదు



గత ఏడాది నవంబరులో సీఎం చంద్రబాబు ప్రారంభించిన శిలాఫలకాన్ని ఇలా మూలనపడేశారు

ప్రజాధనం దుర్వినియోగం..

క్రీడాకారుల సౌలభ్యం కోసం రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన ఇండోర్‌స్టేడియం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. ఇంతకూ స్టేడియాన్ని ఏ ఉద్దేశంతో కట్టారో అది నెరవేరలేదు. ఎవరి కోసం కట్టారో, ఎందుకు కట్టారో అధికారులకే తెలియాలి. ఎంతోమంది క్రీడాకారులు సరైన అవకాశాలు, వేదికల్లేక ఇబ్బంది పడుతున్నారు. నిర్మించిన భవనాన్ని వినియోగంలోకి తేకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. ఈ భవనాన్ని మాకు అప్పగిస్తే క్రీడలను చక్కగా నిర్వహిస్తాం. ఆటగాళ్లకు ఉపయోకరంగా తీర్చిదిద్దుతాం.

- కొండూరు శరత్‌కుమార్‌రాజు, వాకర్స్ అసోషియేషన్,రాజంపేట

వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేస్తాం..

రాజంపేటలో ఇండోర్ స్టేడియంతో పాటు వ్యాపార సముదాయం నిర్మించాం. వీటికి ఈనెల 22న ఆర్డీవో కార్యాలయంలో టెండర్లు నిర్వహించనున్నాం. వ్యాపార గదుల కేటాయింపు తర్వాత ఆదాయం వస్తుంది. దాంతో ఇడోర్‌స్టేడియానికి వాచ్‌మెన్‌ను ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతం డబ్బుల్లేని కారణంగా ఏర్పాటు చేయలేదు. భవనం అద్దాలు ధ్వంసమైన విషయాన్ని పరిశీలిస్తాం. ఇకపై అలా జరగకుండా చర్యలు తీసుకుంటాం.

- ఉమాశంకర్, డీఎస్‌డీవో, కడప

పాలకుల నిర్లక్ష్యంతోనే రాయలసీమలో కరవు

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: రాయలసీమలో గత పదేళ్లుగా పాలకుల నిర్లక్ష్యంతోనే రాయలసీమలో కరవు తాండవం చేస్తోందని సీమ అభివృద్ధి కన్వీనర్ జి.ఓబుల్ ఆరోపించారు. స్థానిక ఎన్జీవోహోంలో మంగళవారం రైతుసంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించడంలో వివక్ష కారణంగా ప్రాజెక్టులు పూర్తి కాలేదన్నారు. హంద్రీ-నీవా, గాలేరునగరి, 3దశాబ్దాలు కావస్తున్నా పూర్తి కాలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమ శాశ్వతంగా కరవును నివారించవచ్చన్నారు. రాయచోటి ప్రాంతం ఏటా కరవుకు గురవుతోందన్నారు. వెలిగల్లు ప్రాజెక్టు పూర్తయినా పంట కాలువ నిర్మించలేదన్నారు. గత ఖరీఫ్ సీజన్‌లో వేరుసెనగ పంట పూర్తిగా నష్టం వాటిల్లిందన్నారు. పంట నష్టపరిహారం, పంటల బీమా అరకొరగా ఇచ్చి చేతులు దులుపుకొందన్నారు. రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఉన్నారని, ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ రైతుల ఖాతాలో జయ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. శాశ్వత కరవు నివారణ చర్యలు చేపట్టాలని రాయలసీమ వ్యాప్తంగా ఆందోళనలు, పోరాటాలకు రూపకల్పన చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భగవాన్ సహాయరెడ్డి, లక్కిరెడ్డిపల్లె మండల అధ్యక్షుడు ఈశ్వరయ్య, సీఐటీయూ ఏరియా కార్యదర్శి రామాంజులు, ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకుడు ఫయాజ్, రైతు సంఘం నాయకులు లక్ష్మీరెడ్డి, శివారెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీమ అభివృద్ధి కన్వీనర్ ఓబుల్

రైల్వేకోడూరు

ఘనంగా వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు



అలంకరణలో వెంకయ్య స్వామి ←

పెనగలూరు,న్యూస్‌టుడే: మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి వద్ద ఉన్న వెంకయ్య స్వామి ఆరాధనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం ఉదయం వెంకయ్యస్వామి ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేశారు. స్వామి చేసిన మంచి పనులను ప్రజలకు వివరించారు. ఆలయంలో భజన బృందం ప్రత్యేక కీర్తనలు పాడారు. ఆరాధనోత్సవాలలో భాగంగా మధ్యాహ్నం, రాత్రి వేళలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

ధర్మపరిచయ పరీక్షలో చిట్వేలి విద్యార్థి ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్

చిట్వేలి, న్యూస్‌టుడే: విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ఆధ్యాత్మిక, సామాజిక అంశాలలోనే ప్రావీణ్యాన్ని సాధించాలని చిట్వేలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం చిట్వేలి ఉన్నత పాఠశాల విద్యార్థి నాగరాజు సోమవారం తితిదే ఆధ్వర్యంలో జరిగిన ధర్మపరిచయ పరీక్షలో తృతీయస్థానం సాధించడం పట్ల అభినందనలు తెలియజేశారు. నాగరాజుకు ప్రశంసాపత్రంతో పాటూ రూ.1000 నగదును కూడా ప్రదానం చేశారు. జిల్లాస్థాయిలో తృతీయ స్థానం సాధించి పాఠశాల పేరు ప్రతిష్ఠలను ఇనుమడింపజేసిన విద్యార్థిని తాత్కాలిక ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్, పీడీ డేవిడ్‌ప్రసాద్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

బోధనా పద్ధతులపై తంత్రీగోష్ఠి



పాల్గొన్న ఓబులవారిపల్లె క్లస్టర్ అధికారి

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : ఉపాధ్యాయులు విద్యార్థులకు ఎలా బోధించాలనే విషయంపై ప్రత్యేక నిపుణులు మంగళవారం తంత్రీగోష్ఠి ద్వారా ఉపాధ్యాయులకు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఓబులవారిపల్లె ఉన్నత పాఠశాలలో మంగళవారం క్లస్టర్ అధికారి అబ్బిగారివేణుగోపాల్‌స్వామి అధ్యక్షతను గోష్ఠి ప్రారంభించారు. రాజ్యలక్ష్మి లెర్నింగ్ ఇండికేటర్స్, లెర్నింగ్ అవుట్ కమ్స్‌లపై వివరించారు. ఎస్ఏఎస్ నిర్వహణ ఫలితాలలో ఆంధ్రప్రదేశ్ స్థాయి వంటి అంశాలను వివరించారు. బోధనాభ్యసన ఫలితాల సాధనలో ఉపాధ్యాయులు అనుసరించాల్సి పద్ధతులు, వ్యూహాలను ఉదాహరణలతో వివరించారు. నిత్య జీవితంలో ఎదురయ్యే సందర్భాలు, సంఘటనల ద్వారా ఫలితాలను సాధించాలని సూచనలు చేశారు. లెర్నింగ్ అవుట్‌కమ్స్, ఆర్‌టీఈ యాక్ట్-2009 మధ్య సంబంధాన్ని పాండురంగస్వామి వివరించారు.

రైల్వేకోడూరులో మార్కెట్ ధరలు (నిన్నటివి)



రకాలు	కిలో (రూ)
బెండకాయలు	40
మటిక్కాయలు	50
వంకాయలు	40
బీట్‌రూట్	40
బంగాళదుంప	30
కాకర	50
టమోటాలు	40
పచ్చిమిరప	60
క్యాలీఫ్లవర్	40
అల్లం	80
చిక్కుడు	70
క్యారెట్	60
ఎర్రగడ్డలు	40
క్యాబేజీ	30
మునక్కాయలు	50
బీన్స్	80
దొండ	40
ముల్లంగి	40

మాంసం ధరలు



	కిలో (రూ)
మటన్	480
చికెన్	140
చికెన్ (స్కిన్‌లెస్)	160
100 గుడ్లు	380
డజను గుడ్లు	50
చేపలు	100

తెరపై ఈనాడు

శ్రీ లక్ష్మీ ప్యారడైజ్ : నక్షత్రం
శ్రీ కృష్ణా : గౌతమ్‌నంద, **లవ :** నేనేరాజు నేనేమంత్రి
సిద్ధేశ్వర :జయ జానకీ నాయకా. **ఎఎస్ఆర్ :** లై

మద్యం సీసాలు స్వాధీనం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తిమ్మిశెట్టిపల్లె క్రాస్‌రోడ్డు వద్ద ఓ గొలుసుదుకాణంపై దాడిచేసి 15 మద్యంసీసాలు స్వాధీనం చేసుకున్నట్లు మంగళవారం ఎస్సై వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. దుకాణం నిర్వహిస్తున్న సంగరాజు చంద్రరాజు అనేవ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు.

మూడు విడతలు వచ్చినా 30 శాతం కొరతే

◆ 70శాతమే చేరిన పాఠ్యపుస్తకాలు ◆ ఎదురుచూస్తున్న విద్యార్థులు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యం. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేశామని సమావేశాల్లో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే విద్యాశాఖాధికారులు కనీస వసతుల కల్పనకే మీనమేషాలు లెక్కిస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారభమై మూడు అవుతున్నా ఇంత వరకూ ప్రభుత్వ పాఠశాలలకు పూర్తిగా పాఠ్యపుస్తకాలు చేరలేదు. మూడువిడతలుగా పాఠ్యపుస్తకాలు సరఫరా చేసి 70 శాతం పుస్తకాలే అందాయి. విద్యార్థులు పుస్తకాలు లేకండానే తరగతి గదుల్లో పాఠాలు నేర్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మరి కొన్ని పాఠశాలలో పాతపుస్తకాలతో నెట్టుకొస్తున్నారు. ఓబులవారిపల్లె, రైల్వేకోడూరు, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటి వరకూ 30 శాతం పుస్తకాల పంపిణీ కాలేదు. ఎక్కువగా మూడు,నాలుగు తరగతులకు ఆంగ్లపుస్తకాలు అందలేదు. ఉన్నత పాఠశాలలో తెలుగు పుస్తకాలు ఎక్కువగా కొరత ఉంది. ఇది ఇలా అంటే చాలా ఉన్నత పాఠశాలలో పదో తరగతికి పాఠ్యపుస్తకాల కొరత ఎక్కువ ఉందని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు. మంగంపేట ఉన్నత పాఠశాలలో 24 మంది ఉంటే కేవలం 11 మందికి మాత్రమే పుస్తకాలు అందాయని ప్రధానోపాధ్యాయులు టి.వి. రమణ తెలిపారు. పాఠ్య పుస్తకాలు సగం మేర అందక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

పుస్తకాల వివరాలు ఇలా...

ఐదు మండలాలకు 1,71,666 పాఠ్యపుస్తకాలు అవసరమని ఉన్నత అధికారులకు నివేదిక అందించారు. అయితే మూడు విడతలుగా వచ్చినవి 1,25,719 పాఠ్యపుస్తకాలు మాత్రమే. ఇంకా 45,947 పాఠ్యపుస్తకాలు అందాలసి ఉంది. మొత్తం మీద 73 శాతం అందాయి. ఇంకా 27 శాతం పుస్తకాలు అందాల్సి ఉంది. చాలా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పాత పస్తకాలను ఇచ్చి బోధన కొనసాగిస్తున్నారు.



ఎంఈవో కార్యాలయంలో ఉన్న పాఠ్యపుస్తకాలు

నియోజకవర్గంలో పాఠశాలలు, వచ్చిన పుస్తకాల తీరు..

మండలం	ఎంపీపీఎస్	యూపీ	ఉన్నత	కావాల్సినవి	అందినవి	రావాల్సినవి
ఓబులవారిపల్లె	62	3	9	37,648	33,000	4648
రైల్వేకోడూరు	75	9	7	36,216	32,256	3,960
పుల్లంపేట	57	9	6	21,742	21,214	528
చిట్వేలి	59	0	6	33,527	19,734	13,793
పెనగలూరు	56	2	7	42,533	19,515	23,018

ప్రతిపాదనలు పంపాం



ఈ ఏడాది పాఠ్యపుస్తకాలు బడులు ప్రారంభానికి ముందే వచ్చాయి. అవసరమైన మేరకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులు ఎక్కువగా ఉండడంతో కొన్ని తక్కువ వచ్చాయి. అవసరమైన పుస్తకాల కోసం ఉన్నత అధికారులకు ప్రతిపాదలు పంపాం. మరో వారంలో పూర్తిగా పాఠ్యపుస్తకాలు వస్తాయి. అవి వచ్చిన వెంటనే విద్యార్థులకు పంపిణీ చేస్తాం. **-ఎం.పద్మజ, మండల విద్యాశాఖాధికారిణి, ఓబులవారిపల్లె**

తెలుగు పుస్తకాలు కొరతగా ఉన్నాయి



పాఠ్యపుస్తకాలు లేకపోవడంతో పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థం కావడం లేదు. పాఠశాల ప్రారంభమై రెండు నెలలు పూర్తిగా గడుస్తుంది. ఇప్పటికీ పూర్తిగా పుస్తకాలు అందలేదు. ఏటా ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు ఆలస్యంగానే వస్తాయి. వచ్చిన పుస్తకాలను అరకొరగా పంపిణీ చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. మా పాఠశాలలో చాలా మందికి తెలుగు పుస్తకాలు అందలేదు. అధికారులు వెంటనే స్పందించి కొరతగా ఉన్న పుస్తకాలు పంపిణీ చేస్తే బాగుంటుంది. **-మహ్మద్‌అలి, విద్యార్థి, చెన్నరాజుపోడు**

అన్నీ సరఫరా చేయాలి



మా పాఠశాలలో మూడు, నాలుగు తరగతులకు ఆంగ్లపుస్తకాలు అందలేదు. కొన్ని పాఠశాలలు తెలుగు, గణితశాస్త్రం పుస్తకాలు ఇవ్వాలి. పదో తరగతి విద్యార్థులకు కూడా పాఠ్య పుస్తకాలు కొరతగానే ఉన్నాయి. ఓబులవారిపల్లె ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులను గతేడాది పుస్తకాలను ఇచ్చారు. కొరతగా ఉన్న పుస్తకాలను జిల్లా అధికారులు ఆయా పాఠశాలలకు సరఫరా చేస్తే బాగుంటుంది. **- అంజనేయులు**

అభివృద్ధి చేయలేకపోతే - రాజీనామా చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న బత్యాల చెంగల్రాయుడు

రైల్వేకోడూరు: ప్రజలు ఏది అడిగినా తాము అధికారంలో లేమని, అధికారంలో ఉన్నవాళ్లు అడ్డుపడుతున్నారని కుంటిసాకులు చెప్పి తప్పించుకుంటున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు నిజంగా నియోజకవర్గ అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నట్లయితే తన పదవికి రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా నాయకుడు బత్యాల చెంగల్రాయుడు సూచించారు. స్థానిక తన నివాసంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నంద్యాలలో ఉపఎన్నికలు రావడంతోనే అక్కడ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తున్నారంటూ ఇక్కడి ఎమ్మెల్యేతోపాటు వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికూడా ఒకటేపాట పాడుతున్నారని చెప్పారు. ఆయనకూడా ఇక్కడ తన పదవిని వదులుకుంటే రైల్వేకోడూరుకు మళ్లీ ఉపఎన్నికలు వస్తాయన్నారు. అప్పుడు ముఖ్యమంత్రి ఇక్కడకూడా అభివృద్ధి చేస్తారన్నారు. కేవలం ఇరవైనెలల పదవీకాలాన్ని వదులుకుంటే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. పదేళ్లుగా ఎమ్మెల్యే పదవిలోఉంటూ ఏమీ చేయలేకపోతున్నానని చెప్పుకుంటున్న ఆయన రూ.వెయ్యికోట్ల అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ముందు పెట్టి తన పదవిని త్యజించగలిగితే అవన్నీ నెరవేరే అవకాశముందని బత్యాల తెలియజేశారు. సమావేశంలో సర్పంచి తిప్పన కృష్ణయ్య, ఉపసర్పంచి నార్జాల హేమరాజ్, ఎంపీటీసీ సభ్యులు శోడిశెట్టి భాస్కర్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

అందరికీ మీరే ‘అన్నదాతలు’



దేశానికే అన్నంపెట్టే రైతన్న ‘అన్నదాత’గా వెలుగొందుతున్నాడని మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు పేర్కొన్నారు. మంగళవారం చిట్వేలిరోడ్డులో ఉన్న బాలికోన్నత పాఠశాల ప్రాంగణాలను ఆయన పరిశీలించారు. వీవీ కండ్రిక గ్రామానికి చెందిన నరసయ్య అనే సన్నకారురైతు తన పొలంలో పండించిన అరటికాయలను గంపలోపెట్టి అక్కడ విక్రయించుకుంటున్నాడు. బత్యాలనుచూసి పలకరించగానే ఆయన స్పందిస్తూ అరటిరైతులు మన జిల్లా వ్యవసాయాన్ని జాతీయస్థాయిలో నిలబెడుతున్నారని ప్రశంసించారు. రైతు ప్రేమగా అందించిన అరటిపండును ఆయనకే తిపించి మీరు ఆరోగ్యంగాఉంటే దేశంమొత్తం ఆరోగ్యంగా ఉంటుందని చెప్పారు. **- రైల్వేకోడూరు, న్యూస్‌టుడే**

ప్రకృతిపై అవగాహన ఉండాలి

చిట్వేలి, న్యూస్‌టుడే: ప్రకృతిని అర్థం చేసుకుని, దాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ఏఎస్ ఇండేన్‌గ్యాస్ సంస్థ అధినేత తోట సాయి పేర్కొన్నారు. మంగళవారం ఉన్నత పాఠశాలలో శక్తివనరుల వినియోగంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా తాత్కాలిక ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రపంచంలో సంప్రదాయ శక్తివనరుల లభ్యత క్రమేణా తగ్గిపోతోందని, అనవసర వాడకం-దుబారాను తగ్గించుకోవాలని పిలుపునిచ్చారు. శక్తిని ఆదాచేస్తే శక్తిని తయారు చేస్తున్నట్లు అన్న విషయాన్ని సమాజంలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. వ్యాసరచనలో మానస ప్రథమ స్థానం, సువర్ణ ద్వితీయస్థానం పొందగా తృతీయ స్థానంలో నితీష్ పొందారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు డేవిడ్, శిబువతుల్లా పాల్గొన్నారు.



గెలుపొందిన విద్యార్థులను బహుమతులను అందిస్తున్న సాయి, ప్రధానోపాధ్యాయులు

రైల్వేకోడూరు

భూసార పరీక్ష పత్రాలు ఉంటే ఎరువు ఉచితం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : భూసార పరీక్షా పత్రాలు ఉన్న రైతులకు ఎరువులు ఉచితంగా ఇస్తామని ఓబులవారిపల్లె వ్యవసాయ శాఖాధికారి శ్రీరాములు పేర్కొన్నారు. మండల పరిధిలోని బొమ్మవరం, బి.కమ్మపల్లె గ్రామాలలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రైతులతో మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్షలను చేయించుకోవాలన్నారు. రైతుల వద్ద ఉన్న భూసార పరీక్షా పత్రాలను పరిశీలించి ఆ భూములకు ఎలాంటి ఎరువులను వినియోగించాలో వివరించారు. ఇందులో భాగంగా అరటి, బొప్పాయి తోటల యాజమాన్యంపై ఆయన రైతులకు సూచనలు చేశారు. వ్యవసాయ సిబ్బంది శిరీష, రెడ్డిబాషా, వీడీఏ మణెమ్మ పాల్గొన్నారు.

ఒక టీకాతో రెండు వ్యాధులు దూరం



ఎమ్మార్ టీకా వేస్తున్న వైద్యులు, పర్యవేక్షిస్తున్న ఎంఈవో

బావికాడపల్లె(పుల్లంపేట), న్యూస్‌టుడే: ఒకే టీకాతో రెండు ప్రమాదకరమైన తట్టు, రుబెల్లా వ్యాధులు ధరి చేరవని డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బావికాడపల్లె ఉన్నత పాఠశాలలో ఎమ్మార్ టీకా వేసే కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు 90 శాతం లక్ష్యం పూర్తి చేశామన్నారు. మిగిలిపోయిన విద్యార్థులను, చిన్నారులను గుర్తించి లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. ఉపాధ్యాయులు, అంగన్వాడీ కేంద్రం సిబ్బంది సహకరిస్తే విజయం సాధిస్తామన్నారు. ఎంఈవో రంగనాథయ్య మాట్లాడుతూ పాఠశాలలకు గైర్హాజరైన విద్యార్థుల వివరాలను అందిస్తామన్నారు. వైద్యాధికారి దేవేంద్రరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మధుసూధనరెడ్డి, సీఆర్పీ లక్ష్మిదేవి పాల్గొన్నారు.

మట్కా వద్దు.. కుటుంబమే ముద్దు



మానహారంలో విద్యార్థులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: మట్కా వద్దు.. కుటుంబమే ముద్దు అంటూ విద్యార్థులు పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం పుల్లంపేట పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. వ్యసనాలపై పరివర్తన అనే కార్యక్రమంపై ఎస్ఐ చెన్నకేశవ అధ్యక్షన నాలుగు రోడ్ల కూడలిలో మానహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో ఎస్ఐ మాట్లాడుతూ చెడు వ్యసనాలను వీడాలని, ఆనందదాయకమైన జీవితాన్ని గడపాలన్నారు. మట్కా ఓ వ్యసనం.. దానిని వీడకపోతే బ్రతుకు నాశనమైతుందన్నారు. ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికి వన్నెతేవాలి



బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులతో ఎంఈవో, చైర్మన్, కార్యదర్శి

అనంతంపల్లె(పుల్లంపేట), న్యూస్‌టుడే: పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నెతేవాలని ఎంఈవో రంగనాథయ్య పేర్కొన్నారు. మంగళవారం అనంతంపల్లె పాఠశాల సముదాయ పరిధిలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా సాయమ్మ, శ్రీనివాసులు, కిరణ్‌కుమార్, ప్రగతి, మాధవి, శ్రీనివాసులు, శివలక్ష్మి తదితరులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో చైర్మన్ ఎస్వీనారాయణ, కార్యదర్శి రామక్రిష్ణయ్య, సీఆర్పీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి



పండుగల శుభాకాంక్షలను తెలుపుతున్న ముస్లిం నాయకులు



ఎస్సై డాక్టర్ నాయక్

చిట్వేలి, న్యూస్‌టుడే: మత సామరస్యానికి ప్రతీక చిట్వేలి.. హిందూ-ముస్లింలు ఐకమత్యంగా ఉండే చోటు ఇది.. ఈనెలలో వచ్చే వినాయకచవితి, సెప్టెంబరు 2న వచ్చే బక్రీదు పండుగలను రెండు మతాలవారు ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని చిట్వేలి ముస్లిం వెల్ఫేర్ కమిటీ అధ్యక్షుడు ఖదీర్ కోరారు. మంగళవారం తమ కార్యాలయంలో మాట్లాడుతూ పండుగలు ఎప్పుడూ ప్రత్యేకమైనవే వాటిని ఆనందంగా జరుపుకుంటే మరింత సంతోషదాయకంగా ఉంటుందన్నారు. కమిటీ సభ్యుడు షఫీ మాట్లాడుతూ పేద, ధనిక తారతమ్యం లేకుండా ఆధ్యాత్మిక భావనతో పండుగలను జరిపే ప్రశాంత వాతావరణాన్ని మనమే కల్పించుకోవాలన్నారు. వినాయకచవితి పండుగను జరుపుకునే హిందువులకు, బక్రీదును జరుపుకునే ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఖదీర్, అల్లాబకాష్, షబ్బీర్, జిలానీ పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలనే వాడండి

చిట్వేలి: సహజసిద్ధమైన రంగులద్దిన మట్టివినాయక ప్రతిమలనే వినాయక చవితి నాడు ప్రతిష్ఠించి పూజించాలని ఎస్సై డాక్టర్‌నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం పోలీసుఠాణాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మట్టివినాయక ప్రతిమల ఆవశ్యకత, నిమజ్జన ప్రదేశాల గుర్తింపులపై చర్చించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యతగా గుర్తించాలన్నారు. పండుగలను ఆనందంగా జరుపుకోవాలే తప్ప ఆడంబరాలతో హంగామాను నిర్వహించడం తగదన్నారు. రసాయనాలతో మారిన రంగులను వాడడం వల్ల శారీరక హాని కూడా జరిగే ప్రమాదముందని, చిన్నపిల్లలను నిమజ్జన ప్రాంతానికి తీసుకురాకూడదన్నారు. వినాయక మండపంలోనికి పూజల నిమిత్తమై వచ్చే భక్తులను ముఖ్యంగా మహిళా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఆకతాయిల అల్లరి తీవ్రంగా పరిగణిస్తామన్నారు. గత సంవత్సరం వినాయక వేడుకల్లో జరిగిన సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడని ఇటువంటి పొరబాట్లకు తావివ్వకుండా జాగ్రతగా ఉండాలని సూచించారు. మట్టి వినాయక ప్రతిమలనే వినాయకచవితి నాడు వాడి పర్యావరణాన్ని పరిరక్షించాలని జైభారత్ సంస్థ సభ్యులు ప్రజలకు సూచించారు. పండుగలన్నీ దైవం మెచ్చే రీతిలో, పుడమితల్లికి నచ్చేరీతిలో భక్తి పారవశ్యంతోనే జరుపుకోవాలని మండల అభివృద్ధి అధికారి ఎస్.మస్తాన్‌వల్లీ పేర్కొన్నారు. మంగళవారం జైభారత్ సంస్థ రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

పిడుగుపాటుకు పాడైన విద్యుత్తు నియంత్రికలు



విద్యుత్తు నియంత్రికను పరిశీలిస్తున్న అధికారులు

పెనగలూరు,న్యూస్‌టుడే: మండల పరిధిలో సోమవారం రాత్రి పిడుగుపాటు శబ్దానికి రెండు విద్యుత్తు నియంత్రికలు కాలిపోయాయి. ఫలితంగా కొత్తపల్లి, ఇండ్లూ, పెనగలూరు దళితవాడల్లో సోమవారం రాత్రి నుంచి మంగళవారం సాయంత్రం వరకు విద్యుత్తు సరఫరా లేదు. కొత్తపల్లి వెంగతాత దేవాలయం వద్ద, ఇండ్లూరు రామమ్మ ఇంటి వద్ద ఉన్న రెండు నియంత్రికలు కాలిపోయాయి. విద్యుత్తు లేకపోవడంతో దోమల ప్రభావానికి ప్రజలు, వృద్ధులు, పిల్లలు గాలి తోలకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పిడుగు ప్రభావానికి గ్రామాలలోని ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వెంటనే స్పందించిన ఏఈ అబ్దుల్ జబ్బార్ రెండు నియంత్రికల మరమ్మతులు చేయించి మంగళవారం సాయంత్రానికి సరఫరా ఇచ్చారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా శ్రీనివాసకల్యాణం

వల్లూరుపల్లె(పుల్లంపేట), న్యూస్‌టుడే: మండల పరిధిలోని వల్లూరుపల్లెలో వెలసిన వెంకయ్యస్వామి ఆశ్రమ పరిధిలో మంగళవారం భూదేవి, శ్రీదేవి సమేత శ్రీనివాసకల్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. తిరుమలకు చెందిన వేద పండితుల మంత్రోచ్ఛరణాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా నిర్వహించారు. తొలుత ఉత్సవ విగ్రహాలకు పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా స్వామివారి ఉత్సవ విగ్రహాలను కల్యాణ వేదికపైకి తీసుకొని వచ్చారు. ఈ కల్యాణాన్ని తిలకించడానికి పలుగ్రామాల నుంచి తరలివచ్చారు. ఈ కల్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేపట్టారు. స్వామివారి కల్యాణాన్ని పురస్కరించుకొని అప్పయ్యరాజుపేట గ్రామానికి చెందిన చిన్నారుల నృత్యప్రదర్శనను భక్తులు వీక్షించారు.



భూదేవి, శ్రీదేవి సమేత శ్రీనివాస కల్యాణాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

పరిసరాలు బాగుంటేనే పాఠాలు తలకెక్కేది



మరుగుదొడ్లను పరిశీలిస్తున్న బత్యాల

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: చదువుకునేచోట పరిసరాలు బాగుంటేనే ఉపాధ్యాయులుచెప్పే పాఠాలు విద్యార్థులకు ఒంటపడతాయని మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్రాయుడు పేర్కొన్నారు. సర్పంచి తిప్పన కృష్ణయ్యతో కలసి మంగళవారం ఆయన పట్టణంలోని బాలికోన్నత పాఠశాలను పరిశీలించారు. అక్కడ 640మంది విద్యార్థినులు చదువుకుంటున్నా వారికి కేవలం నాలుగు మరుగుదొడ్లు మాత్రమే ఉన్న విషయాన్ని గమనించారు. తరగతిగదుల కిటికీలవద్ద పేరుకుపోతున్న చెత్తాచెదారాలను చూశారు. అక్కడి పరిస్థితులపై ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలతాదేవితో చర్చించారు. వెంటనే చెత్తాచెదారాలను శుభ్రం చేయించాల్సిందిగా సర్పంచిని ఆదేశించారు. ప్రభుత్వంతో మాట్లాడి ఇక్కడ అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణానికి రూ. 60లక్షల నుంచి 70లక్షల వరకు మంజూరు చేయిస్తామని చెప్పారు.

దివ్యదర్శనం సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న దేవాదాయశాఖాధికారి

పెనగలూరు,న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశ పెట్టిన దివ్యదర్శనం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీటీసీ కొత్త బాలకృష్ణ, దేవాదాయశాఖాధికారి ఎ.శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం మండల వ్యాప్తంగా దేవాదాయ శాఖ అధికారులు పలు ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఉచితంగా మహానంది, శ్రీశైలం, శింగరాయకొండ, పెద్దకాకాని, విజయవాడ కనకదుర్గమ్మ, తిరుమల, తిరుచానూర్ దేవాలయాల సందర్శన జరుగుతుందని చెప్పారు. మండల వ్యాప్తంగా 140 ఎస్సీ, ఎస్టీలు, 40 మంది బీసీలు, ఓసీలు 20 రావాడానికి వీలు ఉందని తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలు పలు రకాల ప్రసిద్ధి చెందిన దేవాలయాలు సందర్శన చేయించాలని, అక్కడ విశిష్టత గురించి తెలుసుకోవడమే ఉద్దేశంగా ఏర్పాటు చేసిందని ఎంపీటీసీ పేర్కొన్నారు. దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. ఈ నెల 27 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, సభ్యులు పాల్గొన్నారు.

రైతుక్షేత్రం.. అభివృద్ధి మార్గం

అనంతరాజుపేట(రైల్వేకోడూరు గ్రామీణ), న్యూస్‌టుడే : చంద్రన్న రైతుక్షేత్రం ద్వారా రైతులు అభివృద్ధి చెందుతారని ఏడీఏ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనంతరాజుపేట పంచాయతీలోని తుంగావాండ్లపల్లె, రెడ్డివారిపల్లె పంచాయతీలలో వ్యవసాయ అధికారిణి మల్లిక ఆధ్వర్యంలో చంద్రన్న రైతుక్షేత్రం ప్రదర్శనా క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ ఒక్కొక్క చంద్రన్న రైతుక్షేత్రానికి 10 హెక్టార్ల విస్తీర్ణంలో వరి పంటసాగు చేసిన రైతులకు 400 కిలోల జింకసల్ఫేట్, 40 లీటర్ల వేప నూనె, 25 కిలోల ట్రైకోడర్మావిరిడై, 40 కిలోల ఫాస్పరస్ సాల్యుబులైజింగ్ బ్యాక్టీరియాలను రైతులకు అందజేసినట్లు పేర్కొన్నారు. ఏఈవో ప్రవీణ్, పావని, రైతులు పాల్గొన్నారు.



రైతుక్షేత్రంలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు

చవితి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి


మాట్లాడుతున్న శివప్రసాద్‌రెడ్డి

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేస్తున్న విగ్రహాల వద్ద విద్యుద్దీపాలంకరణ కోసం విద్యుత్తు సరఫరా తీసుకునేందుకు అనుమతి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్తు సరఫరా సంస్థ పర్యవేక్షక ఇంజినీరు శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వినాయక చవితి పందిళ్ల దగ్గర తీసుకునే విద్యుత్తు కోసం అనుమతి తప్పక తీసుకోవాలన్నారు. ఎవరు కొక్కీలు మీద తీసుకోరాదన్నారు. ఆయా సమీపంలోని తమ సంస్థ అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకుంటే వారు వచ్చి ఎంత విద్యుత్తు వినియోగం అవుతుంది ఎన్ని రోజులు వినియోగిస్తారు అనేది లెక్కించి డబ్బు ఎంత చెల్లించాల్సింది చెబుతారన్నారు. జిల్లాలోని అన్ని ఆయా ఏడీఈ కార్యాలయాల్లో ఉన్న విద్యుత్తు వినియోగ సేవా కేంద్రాల్లో డబ్బు చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా జిల్లాలోని అన్ని ఏడీఈ కార్యాలయాల్లో వున్న సేవా కేంద్రాల్లో డబ్బు చెల్లంచాలన్నారు.

సేవల కోసం... : విద్యుత్తు వినియోగదారులు తాము పొందాల్సిన సేవలకోసం తమ సంస్థ ఎప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. ఎక్కడైనా విద్యుత్తు నియంత్రిక కాలిపోతే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్లు.. 1800425155333, 1800425151912లకు ఫోన్ చేసి సమస్యను వివరించాలన్నారు. ఫిర్యాదు చేసిన 12 గంటల్లోపు పట్టణాల్లోను, 24 గంటల్లోపు గ్రామీణ ప్రాంతాల్లోను నియంత్రిక (ట్రాన్స్‌ఫార్మర్)లను ఏర్పాటు చేస్తారన్నారు.


మంచినీటి సరఫరాను పరిశీలిస్తున్న అధికారులు


గతంలో రంగుమారి నీరు ఇలా సరఫరా అయ్యేది.. (దాచిన చిత్రం)


నేడు సరఫరా అవుతున్న మంచినీరు ఇలా..

'బృహత్తర'ం నుంచి శుభ్రమైన నీరు

మరమ్మతులకు చర్యలు తీసుకున్న ఈఈ
పర్యవేక్షణకు 'వర్క్ఇన్‌స్పెక్టరు' నియామకం

స్పందనకు వందనం

లింగాల, న్యూస్‌టుడే: ఒకరోజు, రెండు రోజులు కాదు.. నెలల తరబడి పార్నపల్లె బృహత్తర మంచినీటి పథకం మీద అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో గత నెల 25 వరకు ఈ పథకం నుంచి నియోజకవర్గవాసులకు పసుపు పచ్చని, మలినాలతో కూడిన నీరు సరఫరా అయ్యేది. ఈ పథకం నుంచి పులివెందుల పురపాలికతో పాటు లింగాల, సింహాద్రిపురం, తొండూరు, వేముల మండలాల పరిధిలో 90 పంచాయతీలకు తాగునీటిని సరఫరా చేసేవారు. అపరిశుభ్రమైన నీటి సరఫరాతో గ్రామీణులు వ్యాధుల బారిన పడుతున్నారని జులై 15న 'ఈనాడు'లో 'నీటి శుద్ధి.. శుద్ధ అబద్ధం' అన్న శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. ఈ కథనంలో శుభ్రమైన నీటిని సరఫరా చేసేందుకు గ్యాస్ వాడకాన్ని నిలిపేశారని, ఆలం వాడడం లేదని, పథకం గొట్టాలు లీక్ అయ్యి కలుషిత నీటి సరఫరా జరిగి వ్యాధులు ప్రబలుతున్నాయని దాని సారాంశం. దీనికి స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చిన్నవీరన్న కొండమీద ఉన్న మంచినీటి పథకాన్ని అదే నెల 25న పరిశీలించి పలు మరమ్మతులు చేయించారు. గ్యాస్ వాడకాన్ని పునరుద్ధరించారు. తద్వారా రంగుమారిన నీటి సరఫరాకు బ్రేక్ పడింది. పాడైన మోటారుకు మరమ్మతులు చేయించారు. ఇప్పటివరకు అరకొరగా ఆలం వాడేవారు. నిత్యం 25 కిలోల ఆలంను కలిపేందుకు చర్యలు తీసుకున్నారు. తద్వారా మలినాల బరువు పెరిగి అవి నీటి అడుగు భాగంలోకి చేరుతాయి. అప్పుడు సురక్షిత, శుభ్రమైన నీటిని సరఫరా చేసేందుకు వీలుంది. అప్పటివరకు వాల్వ్ ఆపరేటర్ల ద్వారా మంచినీటి సరఫరా జరిగేది. పథకాన్ని రోజూ పర్యవేక్షించేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం నుంచి వర్క్ఇన్‌స్పెక్టరు రామాంజనేయులను నియమించారు. పీబీఆర్ జలాశయంలో నీరు అడుగంటడంతో రోజుమార్చి రోజు ఇస్తున్నామని, సురక్షిత, శుభ్రమైన నీటి సరఫరాకు చర్యలు చేపట్టామని, ఇందులో రాజీపడే ప్రసక్తే లేదని ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ చిన్న వీరన్న 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

బ్యాంకర్లకు ఖాతాదారులే దేవుళ్లు

ఏపీజీబీ ఆర్‌ఎం ప్రసాదు


ప్రజాప్రతినిధులు, రైతులతో మాట్లాడుతున్న ఆర్‌ఎం

లింగాల, న్యూస్‌టుడే: బ్యాంకర్లకు ఖాతాదారులే దేవుళ్లని, వారితో సిబ్బంది అమర్యాదగా ప్రవరిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఏపీజీబీ కడప ఆర్‌ఎం ప్రసాదు అన్నారు. మంగళవారం వెలిదండ్ల, లింగాల శాఖలను తనిఖీ చేసేందుకు వచ్చిన ఆయన లింగాలశాఖ మేనేజరు కల్యాణ్‌జానకీరామ్‌తో కలసి విలేకర్లతో మాట్లాడారు. ఖాతాదారులతో కలసి ముందుకుసాగితేనే బ్యాంకులు మనుగడ సాధిస్తాయని ఆయన గుర్తుచేశారు. తమ రీజియన్‌లోని 61 శాఖల పరిధిలో సెప్టెంబరు 30 నాటికి రూ.1,833 కోట్ల డిపాజిట్లు సేకరించాలన్న లక్ష్యం కాగా ఇప్పటివరకు రూ. 1,805 కోట్లు సేకరించామన్నారు. రూ.1,265 కోట్ల రుణాలు ఇవ్వాలన్నది లక్ష్యం కాగా.. రూ.1,245 ఇచ్చామని చెప్పారు. రీజియన్ పరిధిలో రూ.25 కోట్ల మొండి బకాయిల వసూలుకు త్వరలో ప్రగతి లోక్ అదాలత్ ద్వారా 'వన్‌టైమ్ సెటిల్‌మెంటు' సౌకర్యం కల్పిస్తామన్నారు. వ్యవసాయ రుణాలతో పాటు, అనుబంధ రుణాలు ఇస్తామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వెలిదండ్ల శాఖ మార్చిలో ప్రారంభమైనా డిపాజిట్ల సేకరణలో, రుణాల మంజూరులో వెనుకబడి ఉందని, ప్రగతి సాధించాలని ఇన్‌ఛార్జి మేనేజరు రంజిత్, క్షేత్ర సహాయకులు లక్ష్మీనారాయణను ఆదేశించారు. బీసీ కార్పొరేషన్, వ్యవసాయ అనుబంధ రుణాలు, వాతావరణ బీమా, గతేడాది రాయితీ రుణాలను సత్వరం లబ్ధిదారులకు ఇవ్వాలని ఎంపీపీ పీవీ సుబ్బారెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టరు అమర్‌లు ఆర్‌ఎంను కోరారు.

శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు

రామాలయంలో ఉప్పొంగిన భక్తిభావం



భక్తులకు దర్శనమిచ్చిన సీతారామలక్ష్మణ మూర్తులు.. పవిత్రోత్సవాల హోమాలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఏకశిలానగరిలో కొలువైన కోదండ రామాలయంలో మంగళవారం పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ పర్యవేక్షకుడు కేవీ లక్ష్మీ నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. పాలిక కుంభరాధన, పవిత్ర దేవత హోమం, పరివార ప్రాయచిత్తం, లఘుపుర్ణాహుతి, నివేదన, వేద స్వస్తి, నివేదనను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాత కల్యాణ వేదిక మండపం తూర్పు దిశలో హోమాలు చేశారు. ఈసందర్భంగా రామాలయంలో భక్తిభావం ఉప్పొంగింది. ఆలయానికి విచ్చేసిన భక్తులు సీతారామలక్ష్మణులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఏఈ కళావతి, తనిఖీ అధికారి కృష్ణ ప్రసాద్ పాల్గొనారు.

లక్ష్యాలను సత్వరం పూర్తి చేయాలి

- డీఆర్‌డీఏ పీడీ: రామచంద్రారెడ్డి

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు సకాలంలో పూర్తి చేయాలని డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల వెలుగు కార్యాలయంలో ఏడు మండలాల వెలుగు ఏపీఎంలు, సీసీలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం డ్వాక్రా మహిళలతో పండ్లతోటల పెంపకం చేపడుతోందన్నారు. ప్రతి మండలానికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని తప్పక పూర్తి చేయాలని కోరారు. పంచాయతీల్లో రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమం కూడా విజయవంతంగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ప్రతి గ్రామంలో పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, డ్వాక్రా మహిళలకు బ్యాంకు రుణాలు ఇప్పించాలన్నారు. రికవరి కూడ అదేస్థాయిలో చేపట్టాలని, బ్యాంకు రుణాల ద్వారా సభ్యులు జీవనోపాదులు పెంపొందించుకునేలా కృషి చేయాలని కోరారు. మండలాల వారీగా ప్రభుత్వ పథకాలు ఏమేరకు లక్ష్యం సాధించారో ఏపీఎంలు, సీసీలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల వెలుగు ఏపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి


హాజరైన ఏపీఎంలు, సీసీలు

పాలికల జాగా.. అక్రమార్కుల పాగా!

(మొదటిపేజీ తరువాయి) వేధిస్తోంది. ఇక్కడ కొత్త నిర్మాణాలకు అవసరమైన స్థలాలు లేకపోవడంతో సమస్యగా మారింది. చాలా చోట్ల ప్రభుత్వ, పాలిక స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి. కడప నగరంలోనే మూడోవంతు మేర ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో చిక్కాయి. దశాబ్దాలుగా పట్టింపు లేకపోవడంతో ఇబ్బంది ఏర్పడింది. ఈ అక్రమ నిర్మాణాలను తొలగించే దిశగా అడుగులు లేకపోవడం కొన్ని న్యాయస్థానంలో ఉండటంతో అధికారులు మిన్నకుండిపోతున్నారు. ప్రస్తుతం కడపలో కొత్త నిర్మాణాలు మంజూరైనా, అభివృద్ధికి నిధులు వచ్చినా వాటిని వెచ్చించి నిర్మించలేని దుస్థితి.

స్థలం సమస్య ఇక్కడ ప్రధానంగా కనిపిస్తోంది. : అంతటా అంతే : రెండో ముంబైగా పేరొందిన ప్రొద్దుటూరులోనూ అలాగే మారింది. అక్కడా అనేక స్థలాలు అన్యాక్రాంతమయ్యాయి. కొన్నింటిని తిరిగి చేజిక్కించుకోవడం.. అందులో వాణిజ్య సముదాయాలు నిర్మించడంతో కొంత ఉపశమనం ఏర్పడింది. వాణిజ్య సముదాయాలను పక్కాగా అద్దెకిచ్చి సొమ్ము రాబట్టలేకపోతున్నారు. బద్వేలు ఆక్రమణలకు అడ్డాగా మారింది. కనిపిస్తే చాలు.. అక్రమార్కులు పాగా వేసేస్తున్నారు. వందల ఎకరాల్లో వేలకొద్దీ గుడిసెలు వేసి వేరే జిల్లాలకు చెందిన వ్యక్తులకు అమ్ముకుంటున్న ఉదంతాలు కోకొల్లలు. ఓ రకంగా జిల్లాలోనే బద్వేలు భూకబ్జాల్లో మొదటిస్థానంలో నిలుస్తోంది. రాజంపేటలో కూడా చాలా వరకు స్థలాలు కబ్జాల కోరల్లో చిక్కాయి. కడప - తిరుపతి ప్రధాన రహదారి వెంబడి ఆక్రమణలు పెరిగాయి. వంకలను పూడ్చేయడం.. శాశ్వత నిర్మాణాలతో చేజిక్కించుకున్న దుస్థితి స్పష్టమవుతోంది. రాయచోటి, పులివెందులలో ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల కోసం కేటాయించిన స్థలాలను ప్రైవేటు వ్యక్తులు చెరబట్టారు. జమ్మలమడుగులో సంగతి సరేసరి.. పెన్నానది సమీపం వరకు కనిపించిన చోటల్లా పాగా వేస్తున్న తీరు పక్కాగా ప్రస్ఫుటవుతోంది. చాలా తక్కువగా ఉండే పాలిక స్థలాల్లో అక్రమార్కులు పాగా వేసినప్పుడు పాలిక యంత్రాంగం వెంటనే స్పందిస్తే సమస్య ఉండదు. ఆ దిశగా అడుగులు లేవు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి స్పెషల్ డ్రైవ్ చేపడితే అక్రమార్కుల ఆటకట్టించడానికి అవకాశం ఉంటుంది. విలువైన స్థలాలను కాపాడినట్లవుతుంది.

రేపు విద్యాసంస్థల బంద్‌కు పిలుపు

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యాసంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం కావాలని కోరుతూ ప్రైవేట్ విద్యాసంస్థల ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టనున్న రాష్ట్ర బంద్‌కు మద్దతుగా కడప జిల్లావ్యాప్తంగా గురువారం ప్రైవేట్ విద్యాసంస్థల బంద్‌ను నిర్వహించనున్నామని నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక సాయిబాబా విద్యాసంస్థల ఆవరణలో ప్రైవేట్ యాజమాన్య ప్రతినిధుల సమావేశం జరిగింది. ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ.. ఇటీవల కర్నూలులోని పాఠశాలలో జరిగిన ఉదంతంలో విద్యార్థి సంఘాల ఆగడాలు పరాకాష్టకు చేరుకున్నాయని ఆరోపించారు. తల్లిదండ్రులను పరామర్శించడానికి వెళ్లిన ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లపై విచక్షణా రహితంగా వివిధ విద్యార్థి సంఘాల నాయకులు దుర్భాషలాడుతూ దాడిచేసి హత్యాప్రయత్నం చేయడం, కార్లను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం తీవ్ర గాయాలతో ఒకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారన్నారు. అసాంఘిక శక్తులను ఎదుర్కొవడానికి విద్యాసంస్థలకు ప్రత్యేక రక్షణ చట్టం అవసరమన్నారు. బంద్‌కు జిల్లాలో పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో ప్రైవేట్ విద్యాసంస్థల ఐక్యవేదిక నాయకులు ఎంపీ రామచంద్రారెడ్డి, ఇలియాస్‌రెడ్డి, గంగయ్య, రమేష్ రెడ్డి, రమణారెడ్డి, మెసెక్‌బాబు, రాజగోపాల్‌రెడ్డి, సురేష్, సుధాకర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

మిద్దెపై నుంచి కిందపడి వివాహిత మృతి



మృతి చెందిన విమల

రాజంపేట నేరవార్తలు, న్యూస్‌టుడే : పట్టణంలోని రైల్వేస్టేషన్ రహదారిలో సబ్‌కలెక్టర్ కార్యాలయానికి సమీపంలో మంగళవారం రాత్రి మిద్దెపై నుంచి పడి వివాహిత విమల (28) మృతి చెందారు. స్థానికులు, కుటుంబీకులు తెలిపిన వివరాల మేరకు.. మంగంపేటలో గనుల శాఖలో పనిచేస్తున్న రమేష్ భార్యాపిల్లలతో కలసి రాజంపేటలో ఓ ఇంట్లో రెండో అంతస్తులో నివశిస్తున్నారు. మంగళవారం యథావిధిగా అతను విధి నిర్వహణకు వెళ్లారు. రాత్రి 7 గంటల సమయంలో ఆయన భార్య విమల మిద్దెపై నుంచి పెద్ద కిటికీ ద్వారా మంచాన్ని కిందికి దించేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పట్టు తప్పడంతో మంచంతో సహా ఆమె కిందపడ్డారు. ఇంటి పక్కనే వెళుతున్న విద్యుత్తు తీగలపై పడటంతో విద్యుదాఘాతానికి గురైనట్లు తెలుస్తోంది. కిందపడిన వెంటనే తలపగిలి తీవ్ర రక్తస్రావం కావడంతో ఘటనా స్థలంలో మృతి చెందారు. ఆ సమయంలో మృతురాలి తల్లి బుజ్జమ్మ సమీపంలో ఉన్నారు. కళ్లెదుటే కూతురు మృతి చెందడంతో ఆమె రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకొన్న స్థానికులు పెద్ద ఎత్తున ఘటనా స్థలానికి చేరుకొన్నారు. పట్టణ ఎస్సై రాజగోపాల్ ప్రమాదస్థలాన్ని పరిశీలించారు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయనున్నట్లు ఎస్సై వివరించారు.

14 నెలలుగా మరుగునే 'మాఫీ'

(మొదటిపేజీ తరువాయి)విషయంగా మారింది. అసలు వారికి తెలిసా, తెలియదా అనేది స్పష్టం కావడం లేదు. గత ఏడాది జూన్ 8న జారీ చేసిన పత్రాలివి. అంటే 14 నెలలా 14 రోజులు అయినా నాలుగు వేల మంది రైతులు రుణ ఉపశమన పత్రాలు అందుకునేందుకు రాకపోవడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

రూ.40 కోట్ల వరకు : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణ మాఫీలో రూ.1.50 లక్షల వరకు అర్హత ఉంది. అందులో రూ.50 వేలకు లోపు బ్యాంకులో రుణం తీసుకుని ఉంటే అలాంటి రైతులకు నేరుగా ఎలాంటి రుణ ఉపశమన అర్హత పత్రం లేకుండా ఆయా రైతుల ఖాతాల్లో జమ చేశారు. రూ.50 వేలకు పైగా ఉన్న మొత్తానికి నాలుగు విడతలుగా రుణాన్ని మాఫీ చేస్తామని ప్రకటించింది ప్రభుత్వం. మొదట ఎంత మొత్తాన్ని రైతు సాధికార సంస్థ నుంచి బ్యాంకు ద్వారా ఇచ్చింది. మిగిలిన మొత్తాన్ని నమోదు చేస్తూ రుణ ఉపశమన పత్రాలను ప్రభుత్వం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయానికి పంపింది. వాటిని గ్రామ సభల ద్వారా ఆయా మండలాల వ్యవసాయాధికారులకు అందచేసి రైతులకు ఇవ్వాలని అప్పట్లో పంపిణీ చేశారు. ఆ మేరకు మండలాధికారులు రైతులకు చేరవేశారు. నాలుగు వేల పత్రాలు వ్యవసాయశాఖ కార్యాలయంలోనే నాటి నుంచి నేటి వరకు అలాగే ఉన్నాయి. రూ.50 వేలకు పైమొత్తం నుంచి రూ.1.50 లక్షల వరకు ఉన్న మొత్తాలకు అర్హత పత్రాలు వచ్చాయి. వాటిని సరాసరిగా రూ.లక్ష ప్రకారం నిలువు ఉన్న నాలుగు వేల పత్రాల మొత్తం సుమారు రూ.40 కోట్ల వరకు సంబంధించిన పత్రాలు వ్యవసాయశాఖ కార్యాలయంలోనే మగ్గిపోతున్నాయి.

ఎందుకు నిల్చిపోయాయి.. : వ్యవసాయశాఖ అధికారులు పత్రాల్లో ఉన్న చిరునామా ప్రకారం తమ మండల వ్యవసాయశాఖ సిబ్బంది, అధికారులతో కబురు పెట్టే ప్రయత్నం చేశామని కానీ అక్కడ లేరనేది వ్యవసాయశాఖ అధికారుల వాదన. రైతుకు సమాచారం ఇవ్వాల్సింది ఆయా బ్యాంకుల అధికారులే అనేది వ్యవసాయశాఖ మరో వాదన తెస్తోంది. పలుమార్లు ప్రకటించామంటున్నారు అధికారులు. వాస్తవానికి బ్యాంకు అధికారుల వద్ద పూర్తి చిరునామాలుంటాయి. అందరికి సెల్ ఫోన్స్ అందుబాటులో ఉన్నాయి. అర్హత పత్రాలు తీసుకోని రైతులను వెతికి పట్టుకోవడం పెద్ద పనేమికాదని వ్యయశాఖలోనే అధికార వర్గాలు పేర్కొనడం గమనార్హం. పైన సూచించిన చాపాటి వెంకట శివారారెడ్డి చిరునామా ప్రకారం కల్లమల్లకు వెళ్లి గ్రామంలో ఎవరిని అడిగినా ఆయన అక్కడ ఉన్నారా? లేరా? లేకపోతే ఎక్కడకు వెళ్లారు? ఎక్కడ నివాసం ఉంటున్నారో సెల్ నెంబర్ సహా గ్రామస్థులకు తెలియకుండా ఉండదు.

పట్టణ ప్రాంతాల్లోనే : ఈ సమస్య ప్రధానంగా నగరపాలక, పురపాలక, పట్టణ ప్రాంతాల్లోనే ఉందనేది వ్యవసాయశాఖ అధికారుల మాటల్లో వ్యక్తమవుతోంది. బతుకు దెరువు కోసం గల్ఫ్ దేశాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు ఉన్నారు. మృతి చెందిన వారు ఉన్నారు. ఒక గ్రామం నుంచి మరో గ్రామానికి వలస పోయిన వారు ఉన్నారు. రుణం మాఫీ కాలేదని భావించినా భావించి ఉండొచ్చు. ఏదీ ఏమైనా బ్యాంకర్లు, వ్యవసాయాధికారులు సంయుక్తంగా కసరత్తు చేస్తే ఆ పత్రాలు వారికి చేరి ఉపశమనం కలగనుంది.

వెనక్కి పంపాలని : రుణ అర్హత పత్రాలను వెనక్కి పంపాలని రైతు సాధికార సంస్థ నుంచి జిల్లా వ్యవసాయశాఖకు మంగళవారం ఆదేశాలు అందాయి. ఎన్ని మిగిలి పోయాయి, ఎంత మొత్తం ఉందనేది ఆరా తీశారు. వాటిని వెనక్కి పంపాలని సూచించినట్లు అధికార వర్గాలు తెలిపాయి.

పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువ

రుణ ఉపశమన అర్హత పత్రాలు తీసుకోని రైతుల్లో పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువ ఉన్నాయని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు ఠాగూర్‌నాయక్ అన్నారు. 'న్యూస్‌టుడే'తో ఆయన మాట్లాడుతూ చాలా సార్లు పత్రికా ప్రకట చేశామని, తమ అధికారులతో తెలియ చేశామన్నారు. కడప, ప్రొద్దుటూరు ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్నాయన్నారు. చాలాచోట్ల మనుషులు లేరని తెలిసిందన్నారు. ఎవరైనా ఆధార్ పత్రాలు తీసుకుని వస్తే పత్రాలు ఉంటే చూసి ఇస్తామన్నారు.

చెక్ బౌన్సు కేసులో విద్యాసంస్థ యజమానికి జైలు శిక్ష

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : పట్టణంలోని బొల్లవరానికి చెందిన సుధా అంకిరెడ్డికి చెక్‌బౌన్సు కేసులో 6 నెలల జైలు శిక్ష రూ. 10 వేల జరిమానా విధిస్తూ ప్రొద్దుటూరు జిల్లా కోర్టు మొదటి ఏడీఎం ప్రదీప్ కుమార్ మంగళవారం తీర్పు చెప్పారు. న్యాయవాది రామగుర్రప్ప తెలిపిన వివరాల మేరకు.. పట్టణంలోని ఎరుకలయ్య ఆశ్రమం వీధికి చెందిన ఎద్దుల పుల్లారెడ్డి నుంచి 2006 మార్చిలో సుధా అంకిరెడ్డి (మహర్షి విద్యానికేతన్ అధినేత) రూ. 10 లక్షల నగదును అవసరాల నిమిత్తం అప్పుగా తీసుకున్నారు. బాకీ తీసుకున్న రెండు నెలలకు అంకిరెడ్డి కడపలోని రాయలసీమ గ్రామీణ బ్యాంకు పేరుపై రూ. 10 లక్షల విలువైన చెక్కును బాకీదారుడైన ఎద్దుల పుల్లారెడ్డికి ఇచ్చారు. ఆ చెక్కును అదే సంవత్సరం ప్రొద్దుటూరులోని కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో వేయగా ఖాతాలో నగదు లేకపోవటంతో బౌన్సు అయింది. దీంతో బాధితుడు కోర్టును ఆశ్రయించారన్నారు. 15 రోజుల్లోగా తీసుకున్న డబ్బును తిరిగి చెల్లించాలని నోటీసులు ఇచ్చామన్నారు. తనపై పెట్టిన కేసును కొట్టివేయాలంటూ మూడు దఫాలుగా అంకిరెడ్డి హైకోర్టును ఆశ్రయించారన్నారు. వాటిని హైకోర్టు కొట్టివేసిందని ప్రొద్దుటూరు కోర్టులోనే తేల్చుకోవాలని చెప్పిందని న్యాయవాది తెలిపారు. ఈ కేసుపై మంగళవారం మొదటి అదనపు జిల్లా మెజిస్ట్రేట్ ప్రదీప్ కుమార్ తీర్పు ఇచ్చారన్నారు. సాక్ష్యాధారాలు పరిశీలన అనంతరం పుల్లారెడ్డి నుంచి తీసుకున్న రూ. 10 లక్షలను సుధా అంకిరెడ్డి తిరిగి చెల్లించకుండా మోసం చేయటం నేరారోపణ రుజువైనందున 6 నెలల జైలుశిక్షతోపాటు రూ. 10 వేల జరిమానా విధించారని న్యాయవాది గుర్రప్ప పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి





మృతి చెందిన వీరంరెడ్డి వరలక్ష్మీ అనాథలైన కుమార్తె, కుమారుడు

కమలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని అగస్తలింగాయపల్లెలో(నడింపల్లె) విద్యుదాఘాతంతో వీరంరెడ్డి వరలక్ష్మీ(32) మృతి చెందింది. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు.. అగస్తలింగాయపల్లె సమీపంలో ఉన్న భారతిసిమెంటు పరిశ్రమ యాజమాన్యం గతంలో గ్రామంలో బోరువేసి మోటారును ఏర్పాటు చేసింది. మోటారు వద్దకెళ్లి గ్రామస్థులు బిందెలతో నీరు తెచ్చుకునేవారు. మంగళవారం సాయంత్రం వరలక్ష్మీ బోరు వద్దకెళ్లి స్టాటర్ ఆన్ చేసింది. అనంతరం మోటారు ఆనుకుని ఉన్న చిన్న పైపుతో నీరు పట్టుకునేందుకు ప్రయత్నించింది. అప్పటికే మోటారుకు విద్యుత్తు సరఫరా అయింది. అది గమనించని ఆమె మోటారు కడ్డీని పట్టుకోవడంతో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే స్థానికులు గమనించి మోటారును కట్టేసి పక్కకుతీశారు. భర్త కృష్ణారెడ్డి కూడా అయిదేళ్ల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. దురదృష్టవశాత్తు ఇంటికి పెద్ద దిక్కుగా ఉంటూ కూలీ నాలీ చేసుకుని జీవించే ఆమె కూడా మృతి చెందడంతో ఆ కుటుంబానికి దిక్కులేకుండా పోయింది. 13 ఏళ్ల వయస్సుగల 9వ తరగతి చదువుతున్న కుమార్తె వైష్ణవి, 10 ఏళ్ల వయస్సుగల 5వ తరగతి చదువుతున్న కుమారుడు తేజేశ్వర్‌రెడ్డి అనాథలయ్యారు. దీంతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న ఎస్సై మహమ్మద్‌రఫీ సిబ్బందితో ఘటనా స్థలానికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. ఆ మేరకు కేసు నమోదు చేసి శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని కడప రిమ్స్‌కు తరలించారు.

పర్యావరణ రక్షణ.. పాలెంపల్లి ప్రతిన!

(మొదటిపేజీ తరువాయి) వినాయక విగ్రహాల తయారీలో ప్రత్యేకంగా నిలుస్తున్నారు. ఆరంభంలో కొన్ని కుటుంబాలకే పరిమితమైన ఈ ప్రక్రియ క్రమేణా ఊపందుకుంది. ప్రస్తుతం రెండొంతులకు పైగా ఇదే వృత్తిపై ఆధారపడ్డారు. సమీపంలోని దేవునికడప చెరువు నుంచి మట్టిని సేకరించడం.. దాంతో బొమ్మలను తయారు చేసి మార్కెట్‌లోకి పంపేవారు. అక్రమార్కులు కొందరు బొమ్మల పేరుతో ఇటుకల బట్టీలకు సరఫరా చేస్తుండటం.. అటవీశాఖ అధికారులు నిఘా పెంచడంతో ప్రస్తుతం నానాపల్లి సమీపం నుంచి ట్రాక్టరు మట్టిని 2 వేల లెక్కన కొనుగోలు చేసి తెస్తున్నారు. ఆ మట్టితో ఇంట్లో ఇద్దరు వ్యక్తులు రోజంతా కష్టపడి రోజుకు 15-40 బొమ్మల మట్టి సిద్ధం చేస్తున్నారు. వినాయక చవితికి నెల రోజుల ముందు నుంచే ఇక్కడ తయారీ ఊపందుకుంటుంది. పండగకు ఒక రోజు ముందే తయారీ నిలిచిపోతుంది. గతంలో కనీస కూలీ దక్కే పరిస్థితి లేకపోగా.. పర్యావరణ పరిరక్షణలో తాము కూడా భాగస్వాములు కావాలన్న ఉద్దేశంతో ఆదాయం ఉన్నా, లేకున్నా ఏటా పట్టువదలకుండా తయారీ కొనసాగించారు.

భారీ మార్కెట్ 'భాగ్యం' : ఇక్కడ తయారయ్యే బొమ్మలకు బహిరంగ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. చిత్తూరు జిల్లాలోని మదనపల్లె, తిరుపతితో పాటు.. అనంతపురం జిల్లాలోనూ కదిరి నుంచి ఇక్కడికి వచ్చి కొనుగోలు చేస్తుంటారు. ఏటా 60-80 వేల బొమ్మలను మార్కెట్‌లోకి పంపే పరిస్థితి ఉండగా.. ఈ ఏడాది లక్ష బొమ్మలను లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. కారణం.. హైదరాబాద్ నుంచి భారీగా ఆర్డర్లు వస్తుండటమే. ప్రస్తుతం భాగ్యనగరిలో నీరు, భూమి కలుషితమవుతున్న స్థితిలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ బొమ్మల తయారీ, వాడకంపై నిషేధం విధించడం పాలెంపల్లి వాసులకు కలిసొచ్చింది. దీంతో ఆ గ్రామ వాసులకు భారీగా ఆర్డర్లు వస్తున్నాయి. ఇప్పటికే 25 వేల వరకు బొమ్మలు భాగ్యనగరికి ఇక్కడి నుంచి వెళ్లాయి. ఎక్కువగా రంగులు వేయని బొమ్మలనే తీసుకుంటున్నట్లు తయారీదారులు చెబుతున్నారు. అందులో ఎక్కువమేర సాఫ్ట్‌వేర్ సంస్థలు, ధనికులు ఆర్డర్లు ఇస్తున్నారు. ఒక్కొక్కరు 2 వేల నుంచి 5 వేల వరకు తీసుకెళ్లి అక్కడ ఉచితంగా పంపిణీ చేసేందుకు అడుగుతున్నారు. బెంగళూరు నుంచి పలు ప్రైవేటు కంపెనీలు ఇక్కడికి భారీ వాహనాల్లో వచ్చి బొమ్మలు కొని తీసుకెళుతున్నాయి. గతేడాది వరకు తయారీదారులకు అరకొర ఆదాయం ఉండగా.. ప్రస్తుతం 'నిషేధం' పుణ్యమా అని కాస్త కలిసొచ్చినట్లయింది.


అంతా ప్రత్యేకమే : ఇక్కడ కేవలం మట్టి బొమ్మలే కాదు.. కాగితపు వ్యర్థాలతోనూ ఎకో వినాయకులను తయారు చేస్తున్నారు. ఇందులో కొందరు యువకులు ప్రధాన పాత్ర పోషిస్తుండటం ప్రత్యేకంగా నిలుస్తోంది. కాగితపు గుజ్జుతో పాటు మైదాను మెత్తని ముద్దగా చేసి దాంతో బొమ్మలను తయారు చేస్తున్నారు. ఇవి నీటిలో పడిన వెంటనే కరిగిపోయే అవకాశం ఉండటంతో పర్యావరణహితంలో భాగంగా రూపుదిద్దుకుంటున్నాయి. పాలెంపల్లిలో ప్రస్తుతం ఏ ఇంట్లో చూసినా తయారీదారుల హడావుడి కనిపిస్తోంది. ప్రతి ఇంటిముందూ వేలల్లో కొలువుదీరిన గణపయ్యలతో సందడిగా కనిపిస్తోంది. విద్యార్థుల నుంచి ఉద్యోగుల వరకు ప్రతి ఒక్కరూ ఈ క్రతువులో భాగస్వామ్యం వహిస్తున్నారు. మొత్తంగా ఎకోదంతుడు కడపలో తయారై భాగ్యనగరిలో సందడి చేయడానికి సన్నద్ధమవుతుండటం ప్రత్యేకంగా నిలుస్తోంది.

సహకారం ఉండాలి

-ప్రసాద్, తయారీదారు, పోలీసు కానిస్టేబుల్



మా ఇంట్లో మట్టి వినాయకుడి విగ్రహాల తయారీ చేస్తాం. మేం చిన్నపిల్లలుగా ఉన్నప్పటి నుంచీ ఇలాగే జరుగుతోంది. మా నాన్న అలా వచ్చిన సొమ్ముతోనే మమ్మల్ని చదివించి ప్రయోజకుల్ని చేశారు. అన్నం పెట్టిన ఆ పనిని మేం ఎప్పటికీ వదలం. ఆదాయం ఉన్నా, లేకున్నా ఏటా మా ప్రయత్నం మాత్రం ఆగదు. పర్యావరణానికి మేలు చేసేందుకు మా వంతు కృషిగా భావిస్తున్నాం. ఈ ఏడాది హైదరాబాద్ నుంచి ఆర్డర్లు రావడం చాలా సంతోషంగా ఉంది.



ఈ చిత్రంలో దిగుబడిని చూపిస్తున్న వ్యవసాయ కూలి రైతు పేరు ఈశ్వరయ్య. రాయచోటి మండలంలోని యండపల్లి గ్రామానికి చెందిన ఉమామహేశ్వరరెడ్డికి చెందిన రెండున్నర ఎకరాల పొలంలో 170 శేర్ల నారాయణి రకం వేరుసెనగ విత్తనం వేశారు. బోరు నుంచి వస్తున్న ఒకటిన్నర ఇంచు నీటితోనే స్ప్రింక్లర్లు, రెయిన్‌గన్ వినియోగించి ఆరు నీటి తడులు అందించారు. నీటికి కష్టం వచ్చినా ఇప్పుడు పంట పెరికి చూస్తే చెట్టుకు 20 నుంచి 30 కాయలు తక్కువ కాకుండా దిగుబడి కనిపిస్తోంది. హెక్టారుకు 60 బస్తాల దిగుబడి చేతికొస్తుందని రైతు 'న్యూస్‌టుడే'కి వివరించారు.



ఈ చిత్రంలో వేరుసెనగ కాయలు చూపుతున్న రైతు పేరు నూనె కృష్ణయ్య. గొర్లముదివీడు పంచాయతీ జంగంరెడ్డిగారిపల్లెలో 2 ఎకరాల మడికట్టులో 65 శేర్లు వేరుసెనగ సాగు చేశారు. విత్తనం, దుక్కి, ఎరువులు ఖర్చు వెరసి రూ.20 వేలు అయింది. పంట సాగు చేసి మూడు నెలైంది. ఇప్పుడు కాయ పట్టి గింజ ముదిరింది. చెట్టు కాయపట్టే సమయంలో బోరు నుంచి నీటి రాబడి తగ్గినా, పొరుగు రైతు నుంచి నీటిని అద్దెకు తీసుకుని దశలో పంటకు స్ప్రింక్లర్లతో నీటి తడులు అందించి కాపాడుకొన్నారు. చెట్టుకు 30కి మించి కాయలు దిగుబడి ఇచ్చాయి. ఇప్పుడిచ్చిన వర్షంతో పూర్తి పంట చేతికొస్తుందని రైతు అంటున్నారు.

అరకొర జలం.. దిగుబడి ఘనం

- 'కరవు'ను ఎదురీదిన కర్షకులు
- సూక్ష్మ, బిందు సేద్య పరికరాలతో నీటి ఆదా
- తీవ్ర వర్షాభావంలోను పంటను కాపాడుకున్న వైనం
- హెక్టారుకు 60 బస్తాలకు పైబడి దిగుబడి వస్తుందని అంచనా




చిన్నరామిరెడ్డిగారిపల్లెలో స్ప్రింక్లర్లతో వేరుసెనగకు నీటి తడులు అందిస్తున్న రైతులు

రాయచోటి, న్యూస్‌టుడే: నిత్యం కరవు పీడిత ప్రాంతం. ఎటు చూసినా బీడు పొలాలు. అరకొరగా నీటి ఆధారం ఉన్న బోరు బావుల కింద కొద్దిపాటి పంట సాగు చేసిన పంటలు కాపాడుకోలేని పరిస్థితి. అయినా నీటి పొదుపు, వ్యవసాయ అధికారులు అందించిన సూచనలతో పాటు ప్రణాళికాబద్ధంగా సాగు విధానాలను అవలంబించారు. కటిక కరవులో నీటి చుక్క బంగారమైన తరుణంలో వచ్చిన కొద్దిపాటి నీటిని కంటికి రెప్పలా [illegible] పంట పొలానికి అందిస్తూ దిగుబడిని పెంచుకుంటున్నారు. కర్షకులు [illegible]. కరవు పీడిత ప్రాంతమైన రాయచోటి డివిజన్‌లోనే ఇలాంటి రైతులున్నారు. ఈ రైతుల పంట దిగుబడి రహస్యాలను తెలుసుకుందాం.

రైతుల విజయం .. జిల్లాలో ప్రధాన పంటగా సాగే వేరుసెనగ పంటను ఏటా రైతులు ఎక్కువగా ఈ పంట దిగుబడి పైనే ఆధారపడి జీవనాన్ని సాగిస్తున్నారు. జిల్లాలో అత్యధిక సాగు రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, కమలాపురం, పులివెందుల, బద్వేలు ప్రాంతాల్లోనే ఉండడం విశేషం. ఏటా ఖరీఫ్ సీజనులోనే సాగు చేసిన వర్షాధార వేరుసెనగ పూర్తిగా దెబ్బతింటోంది. పంటను కాపాడేందుకు ప్రభుత్వం [illegible] ఇలాంటి క్లిష్ట పరిస్థితిలో ఉన్నవాటితోనే మేలును ఎంచుకుని [illegible] రైతులు వీరు. నీటి ఆధారం కింద గత మే నెలలోనే విత్తనం వేశారు. [illegible]

సాగుపై [illegible] సాగు విధానాలు చూసి అభినందిస్తున్నారు. రాయచోటి మండలంలోని యండపల్లి, చిన్నరామిరెడ్డిగారిపల్లె, జంగంపల్లి, మాధవరం, లక్కిరెడ్డిపల్లి మండలంలోని బి.యర్రగుడికి చెందిన కొండయ్య, గాలివీడు మండలంలో కె.నాగిరెడ్డి, వెంకటరమణ, సంబేపల్లె మండలం శెట్టిపల్లెలో హరినాథరెడ్డి బోరు నీటి ఆధారంగా స్ప్రింక్లర్ల నీటి తడులు అందించి దిగుబడులను సాధించారు. మరో 10 రోజుల్లో దిగుబడి చేతికొస్తుందని రైతులు అంటున్నారు. జిల్లాలోని పెన్నా, మాండవ్య, చెయ్యేరు, పింఛ, బాహుదా నదీ పరివాహక ప్రాంతాల్లో ఇలా సాగు చేసిన పంటలకు నీటి తడులు అందించడంతో మంచి దిగుబడి వచ్చే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

దిగుబడి భళా.. వేరుసెనగ విత్తు నుంచి కలుపు, ఊడ దశలలో సస్యరక్షణ చర్యలు, సేంద్రియ ఎరువుల వాడకం వరకు ప్రణాళికాబద్ధంగా సాగితే దిగుబడి [illegible] చెట్టుకు 20-30 కాయలు తక్కువ కాకుండా దిగుబడి వచ్చింది. ఈ లెక్కన ఎకరాకు 25-30 బస్తాలు అంటే హెక్టారుకు 60-65 బస్తాల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. [illegible]



దిగుబడిని చూపిస్తున్న వ్యవసాయ అధికారి జి.వెంకటమోహన్

రూ.30 వేలు ఖర్చులు పోను రూ.60 వేలు పైబడి మిగులు సాధించవచ్చు.

ఈ రకాలే దిగుబడి మూలం.. వేరుసెనగ సాగులో చాలా రకాల ఆధారంగా కొన్ని రకాల వంగడాలు మంచి దిగుబడులు ఇస్తున్నాయి. జిల్లాలో ప్రధానంగా ఎర్ర నల్లరేగడి భూములు, ఇసుక నేలలు విస్తరించాయి. రాయచోటి, లక్కిరెడ్డిపల్లె ప్రాంతాల్లో కొండల వాగు భూముల ఎర్రనేలలు, గరప భూములు ఎక్కువగా ఉంటాయి. పులివెందుల, కమలాపురం, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ప్రాంతాల్లో నల్లరేగడి భూములు అధికంగా ఉన్నాయి. [illegible] 42 వేల క్వింటాళ్లు కేటాయించగా రాయచోటి, లక్కిరెడ్డిపల్లె డివిజన్లకే 12 వేల క్వింటాళ్లు అందించారు. [illegible] అన్ని రకాలు [illegible] అయించగా [illegible] డివిజన్లకే [illegible]రు.

వులు, సులువైన సాగు పద్ధతులను అవలంబించడంతో కరవు తీరా దిగుబడిని సాధిస్తున్నారు. రాయచోటి, లక్కిరెడ్డిపల్లె డివిజన్లలోనే ఇలాంటి రైతులుండడం వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు సైతం ఈ రైతుల పట్టుదల, కాయలు తొలి దశలోనే మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉంది. విపణిలో ప్రస్తుత ధర 42 కిలోల బస్తా రూ.2600-2800 వరకు ధర పలుకుతోంది. ఈ లెక్కన హెక్టారుకు రూ.లక్ష వరకు రైతులకు ఆదాయం సమకూరనుంది.

నాలుగు ఎకరాలు కాపాడుకుంటున్నా



ఖరీఫ్ రాగానే పంట పెట్టాలన్న ఆశ మొలకెత్తుతోంది. రూ.25 వేలు అప్పు చేసి నాలుగు ఎకరాలలో వేరుసెనగ సాగు చేశా. రాయితీపై ఏడు స్ప్రింకర్లు, 30 పైపులు ఇచ్చారు. బోరులో వస్తున్న ఇంచున్నర నీటితోనే పంటకు ప్రాణం పోస్తున్నా. ఇప్పటికి 3 తడులు నీరు పెట్టాం. గతేడాది ఇలాగే కాపాడుకుంటే అర పంట చేతికొచ్చింది. ఈ సారి వర్షం వస్తేనే మంచి దిగుబడి వస్తుందని ఆశతో నీటిని పొదుపుగా వాడుకుంటూ పంటను కాపాడుకుంటూ వచ్చాం.

-నిమ్మనపల్లి వెంకటసుబ్బారెడ్డి, రైతు, చిన్నరామిరెడ్డిగారిపల్లె, రాయచోటి

రెండు బోర్లలో నీటిని ఏకం చేశా



ఖరీఫ్‌లో వర్షంపై ఆధారపడితే పంట చేతికందదు. అందుకే రెండు బోర్లు వేశాం. కొద్దిపాటి నీరు పడినా రెండింటి నీటిని కలిపి వేరుసెనగ పంటకు అందించాం.. స్ప్రింక్లర్లతో రోజు ఎకరా పొలం తడిసింది. కాయ దశలో ఉన్న పంటను కాపాడుకునేందుకు రూ.30 వేలు పెట్టి రాయితీపై సూక్ష్మ సేద్య పరికరాలు కొన్నాం. వాటి సహకారంతోనే తక్కువ నీటితో ఎక్కువ పొలానికి నీటి తడులు ఇచ్చి తీవ్ర వర్షాభావంలోను కాపాడుకున్నాం. పంట చూసిన వ్యవసాయ అధికారులు మంచి దిగుబడి వస్తుందని భరోసా ఇచ్చారు. **-దేరంగుల బయన్న, రైతు, ముసల్‌రెడ్డిగారిపల్లె**

కుర్ర కారు.. కర్రసాములో హుషారు

- ◆ రాష్ట్రస్థాయికి ఎంపికైన కాటిమాయకుంట జడ్పీ పాఠశాల చిరుతలు
- ◆ ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగం
- ◆ ప్రాచీన క్రీడకు జీవం పోస్తున్న విద్యార్థులు





కర్రలతో ఫైటింగ్ చేస్తున్న విద్యార్థులు

తమిళనాడు రాష్ట్రంలో భారతీయ ఆత్మరక్షణ(మార్షల్ ఆర్ట్స్ ఇండియా) కళగా సుమారు 3వేల ఏళ్ల క్రితం కర్రసాము పేరెన్నికగలది. ఇక్కడ కర్రసామును సెలంబం అని పిలవడమేకాక అక్కడ ప్రజలు పెద్ద సంప్రదాయ క్రీడగా వెలుగందుతోంది. ఈ కర్రసాము విద్యార్థినుల ఆత్మరక్షణ క్రీడగా ఉంటోంది. అంతేకాకుండా విద్యార్థులు శారీరకంగా ఎదగడానికి ఎంతో దోహదపడుతోంది. ప్రాచీన క్రీడ కనుమరుగు కాకుండా ఈ కంప్యూటర్ యుగంలో విద్యార్థులు కర్రసాముపై ప్రత్యేక దృష్టిపెట్టి జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈనేపథ్యంలో ప్రత్యేక కథనం.



వ్యాయామ ఉపాధ్యాయుడు ఆధ్వర్యంలో కర్రసాముపై శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: కడప జిల్లాలోని రాయచోటి మండలం కాటిమాయకుంట గ్రామం పట్టణానికి సుదూరంలో, అడువుల్లో ఉంది. ఈ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉంది. పాఠశాలలోని గ్రామీణ విద్యార్థులు ఈ క్రీడపై ఆసక్తిని కనబరచడంతో వ్యాయామ ఉపాధ్యాయుడు, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల కృషితో కర్రసాముపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈనెల 20న కడపలోని మదర్ ఇండియా ఆంగ్ల పాఠశాలలో జిల్లా స్థాయి కర్రసాము పోటీల్లో సుమారు 200 మంది పాల్గొనగా వారిలో విశేష ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలు సెప్టెంబరు 2,3 తేదీలలో కడపలోని చంద్రమౌళి ఉన్నత పాఠశాల ఆవరణలో జరగనున్నాయి. ఈ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో గెలుపొంది జాతీయ స్థాయికి ఎదగాలని ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నారు. ఈ పాఠశాలలో 8,9,10 తరగతుల్లో సుమారు 50 మంది విద్యార్థులు కర్రసాముపై ప్రతి రోజు సాయంత్రం వేళలో ఒక గంట సేపు శిక్షణ తీసుకుంటున్నారు. జాతీయ స్థాయి కర్రసాము పోటీలకు ఎంపికైతే వారికి ఉద్యోగాలు, ఉన్నతచదువుల్లో 2 శాతం రిజర్వేషన్ లభించనుంది. ఈ క్రీడలో ఫైట్, ఒక కర్ర, రెండుకర్రలు, ఒక కత్తి, రెండు కత్తులు, ఈటె అనే ఆరు భాగాలు ఉన్నాయి. ఆంధ్రలో కర్రసాము, తమిళనాడులో సెలంబం అని పిలుస్తున్నారు. ఈ క్రీడ అంతర్జాతీయ స్థాయిలో, ఆసియా క్రీడల్లో ఉండటం విశేషం. ఈ పాఠశాల చిరుతలు జరగబోవు రాష్ట్రస్థాయి కర్రసాము పోటీల్లో రాణించాలని మనందరం ఆశిద్దాం.

జాతీయస్థాయికి ఎంపికకావడమే లక్ష్యం



నేను కర్రసాములో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యా. దానిలో రాణించి జాతీయస్థాయికి ఎంపికకావడమే లక్ష్యంగా పెట్టుకున్నా.

-ఎస్.నూర్‌మహ్మద్, 10వతరగతి విద్యార్థి, జడ్పీఉన్నతపాఠశాల, రాయచోటి

కర్రసాము ఎంతో ఉపయోగకరం



కర్రసాము ఎంతో ఉపయెగకరం. మా పాఠశాలలో ఈ క్రీడపై తర్ఫీదు ఇవ్వడం ఎంతో బాగుంది. రాష్ట్రస్థాయిలో రాణించేందుకు సిద్ధం అవుతున్నా.

-బి. విష్ణువర్ధన్, 9వతరగతి విద్యార్థి, రాయచోటి

జాతీయ స్థాయిలో రాణించేందకు శిక్షణ



జిల్లా స్థాయిలో మంచి తర్ఫీదు శిక్షణ ఇవ్వడంతో మా పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లా. రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయస్థాయిలో రాణించేందుకు ఇప్పటి నుంచే తగిన శిక్షణ ఇస్తున్నా.

-ఎస్. రెడ్డెయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు, జడ్పీ ఉన్నత పాఠశాల, కాటిమాయకుంట, రాయచోటి

బాలికలకు ఈ క్రీడ ఎంతో మంచిది



ఆడపిల్లల ఆత్మరక్షణకు ఉపయోగపడే ప్రాచీన క్రీడ సెలంబం(కర్రసాము) మా పాఠశాల నుంచి విద్యార్థులు జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది. తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విశేష ప్రతిభకనపరచి జాతీయస్థాయిలో రాణిస్తారని ఆశిస్తున్నా.

-వి.జయన్న, ప్రధానోపాధ్యాయుడు, జడ్పీ ఉన్నత పాఠశాల, కాటిమాయకుంట, రాయచోటి

జాతీయ స్థాయికి ఎదగాలి



నేను కర్రసాములో జాతీయ స్థాయికి ఎదగాలని శిక్షణ తీసుకుంటున్నా. జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యా. రాష్ట్ర స్థాయిలో రాణించేందుకు తర్ఫీదు పొందుతున్నా.

-డి.మౌనిక, పదోతరగతి విద్యార్థినీ, రాయచోటి

కర్రసామంటే ఇష్టం



నాకు చిన్నతనం నుంచి కర్రసామంటే ఇష్టం. మా తాతలు చెబుతుంటే వినేదాన్ని. కానీ ఈ పాఠశాలలో ఈ క్రీడ నేను కర్రసాముపై ప్రత్యేకంగా తర్ఫీదు పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యా.

-జి.శ్రావణి, 8వతరగతి విద్యార్థిని, రాయచోటి

ఆత్మరక్షణకు శిక్షణ ఇస్తా



నేను ఈ శిక్షణను తీసుకొని రాబోవు రోజుల్లో మహిళలకు ఆత్మరక్షణ కోసం శిక్షణ ఇస్తా. రాష్ట్ర స్థాయిలో రాణించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టా.

-జి.చిన్నరెడ్డెమ్మ, 10వతరగతి విద్యార్థినీ, జడ్పీ ఉన్నత పాఠశాల, కాటిమాయకుంట, రాయచోటి

శిక్షణ ఎంతో ఉపయోగపడింది



నేను పాఠశాలలో తీసుకున్న శిక్షణ జిల్లా స్థాయి పోటీల్లో ఎంతో ఉపయోగపడింది. రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం ఆనందంగా ఉంది.

బి.మల్లేశ్వరి, 8వతరగతి విద్యార్థినీ, జడ్పీ ఉన్నత పాఠశాల, కాటిమాయకుంట, రాయచోటి

రాష్ట్ర స్థాయిలో రాణిస్తా



జిల్లా స్థాయిలో బాగా రాణించి రాష్ట్ర స్థాయిలో ఎంపికయ్యా. రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నదే నా లక్ష్యం.

-డి.హేమలత, 9వతరగతి విద్యార్థిని, రాయచోటి

శేషాచలం.. జీవవైవిధ్య నిలయం

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: శేషాచలం అడవులంటే కేవలం ఎర్రచందనం అక్రమాలకు నిలయంగా భావిస్తున్న పరిస్థితులివి. అయితే ప్రకృతి అందాలను సంతరించుకున్న అడవితల్లి ఇక్కడ [illegible]న్నో వన్యప్రాణులకు, ఔషధ మొక్కలకూ ఆశ్ర[illegible]యమిస్తోంది. రైల్వేకోడూరు, బాలపల్లె రేంజ్‌ల [illegible] - తిరుమలగిరుల మధ్య అటవీప్రాంతంలో [illegible]ప్పులు, ఎలుగుబంట్లు, చిరుత పులులు, ఏను[illegible]గొర్రెలు, కుందేళ్లు, నెమళ్లు, అడవిపందులు, అడవి [illegible], జింకలతోపాటు అనేక రకాల పక్షులు ఇక్క[illegible] జలపాతాలు, పచ్చదనపు సోయగాలతో శేషా[illegible]కంతోనే కలియుగ దేవుడు ఇక్కడ కొలువ[illegible]ణులను వేటాడడం, అవే రోడ్డుప్రమాదాలకు [illegible] అరణ్యాలనుంచి జనారణ్యంలోకి అడుగుపెట్టి [illegible]ప్రాణులపట్ల చర్యలు చేపట్టడానికి అటవీశాఖ [illegible]ల హెక్టార్లలో విస్తరించిఉన్న ఈ అడవులు [illegible]నికి నిలయాలుగా [illegible]అలరారుతున్నాయి.

జంతువులపై మనుషుల పంజా... జీవవైవిధ్యాన్ని సంరక్షించుకోవాల్సిన మనుషులు వాటిపాలిట మృత్యువుగా మారుతున్నారు. జింకలు, కొండగొర్రెలు, కణుతులను వేటాడేస్తున్నారు. 2015లో నాగవరం అడవుల్లో ఆరు మంది వ్యక్తులు రెండు జింకలను వేటాడి వాటి మాంసం విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అదే సంవత్సరంలో మామిడికాయలకోసం శెట్టిగుంటవద్ద తోటల్లోకి వచ్చిన ఏనుగు ఒకటి విద్యుదాఘాతానికి గురై చనిపోయింది. ఇటీవల వైకోట అడవుల్లో కణితను వేటాడి ముగ్గురు దొరికిపోయారు. గడచిన నాలుగు నెలల్లోనే వన్యప్రాణుల వేటకు సంబందించి మూడుకేసులు నమోదైనట్లు రేంజర్ నయీంఅలీ చెబుతున్నారు. ఇవేగాక బాలపల్లెవద్ద గతనెలలోనే రెండు చుక్కలదుప్పులు రోడ్డుప్రమాదానికి గురై చనిపోయాయి. ఇలా మనుషుల చేతిలో వన్యప్రాణులు బలైపోతుండడం బాధాకరం.



ఇక్కడ సుమారు 400నుంచి 500వరకు నక్షత్ర తాబేళ్లు ఉన్నట్లు అంచనా.

శిక్ష - జరిమానా.. వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్‌యాక్ట్ - 1972 ప్రకారం వన్యప్రాణులను వేటాడితే శిక్షలు కఠినంగా ఉంటాయి. జంతువులను చంపితే రూ. 10,000 జరిమానాతో పాటు మూడు నుంచి ఏడేళ్ల కారాగారశిక్ష తప్పదు. ఆయా జంతువుల స్థాయినిబట్టి కూడా ఈ శిక్షలు అమలుచేస్తారు. పులిని వేటాడితే రూ. 5నుంచి 50లక్షలవరకు జరిమానాతోపాటు జైలుశిక్ష విధించే అవకాశముంటుంది. వన్యప్రాణులను వేటాడితే శిక్షలు కఠినంగా ఉంటాయన్న విషయాన్ని తెలుసుకుని మసలుకుంటే మంచిదని అటవీశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

చర్యలు చేపడుతున్నాం



అడవుల్లో వన్యప్రాణులను రక్షించడానికి వాటికి తాగునీటి ఏర్పాట్లు చేస్తున్నాం. జంతువులను వేటాడేవారిపై కేసులు నమోదుచేసి జైలుకు పంపుతున్నాం. బాలపల్లెవద్ద ఇటీవల జింకలు, దుప్పులు రోడ్డుపైకివచ్చి ప్రమాదాలకు గురై చనిపోతున్నాయి. అందువల్ల ఆయా ప్రాంతాల్లో వేగనిరోధకాలు, సూచికలు ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని తగ్గించడానికి చర్యలు చేపడుతున్నాం. జీవవైవిధ్యాన్ని రక్షించుకుంటేనే మంచి వాతావరణం ఉంటుంది. వన్యప్రాణులను వేటాడితే శిక్షలు కఠినంగా ఉంటాయి.

- నయీంఅలీ, అటవీశాఖ రేంజర్, రైల్వేకోడూరు

- ■ పెరుగుతున్న వన్యప్రాణులు
- ■ వేటగాళ్లు, ప్రమాదాలతో ముప్పు
- ■ అటవీ చట్టం అత్యంత కఠినం




జింకలు, దుప్పులు కలిసి 400పైగానే ఉన్నాయి. వీటి సంఖ్య ఎక్కువవుతుండడంతో జీవాలు బాలపల్లెవద్ద రోడ్డుపైకి వచ్చేస్తున్నాయి. వాటిలోకొన్ని ప్రమాదాలకు గురవుతున్నాయి.



ఎలుగుబంట్ల సంఖ్య సుమారు 40వరకు ఉంటుంది.



అంజన్న కొలను...
సాహసం చేస్తేనే దక్కును





ఈ చిత్రం చూశారా.. ఇది అంజన్న స్వామి సన్నిధిలో ఉన్న రాతి కొలను. ఇక్కడికి చేరుకోవాలంటే సాహసం చేయాలి. యువకులు తప్పా వృద్ధులు, మహిళలు చేరుకోవాలంటే చాలా కష్టం. ఏటా శ్రావణమాసం, శివరాత్రి పర్వదినాల్లో స్థానికులు ఎత్తైన కొండపై చేరుకుని భక్తిశ్రద్ధలతో కొలనులో స్నానాలు చేస్తారు. ఆంజనేయస్వామికి రోజంతా పూజలు చేపడతారు. గాలివీడు మండలం గోపనపల్లి పంచాయతీ శివపురంవాండ్లపల్లి సమీపంలోని తిప్పని కొండకు ఓ ప్రత్యేకత ఉంది. కొండపైన రాతికి ఆంజన్న ప్రతిరూపం ఉంది. అక్కడే పెద్ద రాతి బండలో కొలను ఏర్పడింది. ఆ కొలనుకు దిగువన నీరు వృథాగా కిందకు వెళ్లకుండా పూర్వీకులు ఇటుకలు, సున్నంతో కట్టడం నిర్మించారు. వర్షాకాలంలో పడిన నీరు కొలనుకు చేరుతుంది. పండుగలు , పర్వదినాల్లో కొండపైకి వెళ్లిన స్థానికులు కొలను నీటితో అంజన్న విగ్రహాన్ని శుద్ధి చేస్తారు. కొలనులో స్నానాలు చేస్తారు. అనంతరం స్వామిని పూలమాలలో అలంకరిస్తారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. **-గోపనపల్లి(గాలివీడు) న్యూస్‌టుడే**

ఎస్‌సీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో విచారణ

వైఎంఆర్ కాలనీ (ప్రొద్దుటూరు), న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌సీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డీనోవో కమిటీ మంగళవారం విచారణ చేపట్టింది. కళాశాలలో పనిచేసిన క్లరికల్ సిబ్బంది విజయకుమారి, సంజీవరాయుడులపై అందిన ఫిర్యాదులపై ఎమ్మిగనూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా॥ వి.సుబ్రహ్మణ్యం కుమార్ విచారణాధికారిగా, అదే కళాశాల సీనియర్ అసిస్టెంట్ మద్దిలేటి ప్రెజెంటింగ్ అధికారిగా విచారణ నిర్వహించారు. చార్జ్, రికార్డులు అప్పగించకపోవటం, నిధుల దుర్వినియోగంపై వారిని విచారించారు. అనంతరం పంచనామా కమిటీకి చెందిన ఐదుమంది సభ్యులను కూడా విచారణ చేశారు. వారం లేక పదిరోజుల్లో దీనిపై ఆర్జేడీకి నివేదిక సమర్పించనున్నట్లు వారు తెలిపారు.



కళాశాలలో విచారణ చేస్తున్న డీనోవో కమిటీ అధికారులు

రాయచోటిలో ఓ మోస్తరు వర్షం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: గడచిన రెండు రోజులుగా జిల్లాలో ఓ మోస్తారు వర్షం కురుస్తోంది. రాయచోటిలో అత్యధికంగా 40.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా వీరబల్లిలో 38.4, గాలివీడులో 25.0. టి.సుండుపల్లెలో 18.4, సంబేపల్లెలో 14.6, చిన్నమండెంలో 25.0, రామాపురంలో 5.0, లక్కిరెడ్డిపల్లెలో 2.2, చెన్నూరులో 4.8, ఖాజీపేటలో 1.2, సీకేదిన్నెలో 4.4. పెండ్లిమర్రిలో 24., వల్లూరులో 1.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. రాజంపేటలో 24.2, నందలూరులో 3.6, పెనగలూరులో 9.6, కోడూరులో 7.4, ఓబులవారిపల్లెలో 4.8, పుల్లంపేటలో 10.2, చిట్వేలిలో 22.2, పోరుమామిళ్లలో 2.2, బీ.కోడూరులో 2.4, కలసపాడులో 5.4, కాశీనాయనలో 2.0, బీ.మఠంలో 4.8, సిద్దవటంలో 2.0, ఒంటిమిట్టలో 13.2, మైదుకూరులో 2.4, పులివెందులలో 4.0, లింగాలలో 10.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: వ్యాపారాభివృద్ధికి బుధవారం గణపతిని ఎలా పూజించాలి?, చిత్రపటాలు అదృష్టాన్నిస్తాయా?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: సామాన్యుడు (జగపతిబాబు, కామ్నజెఠ్మాలని).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': మసాలా వంటలు 'చికెన్ మంచూరియా', 'కీమాఫ్రై', కారం కారంగా 'క్రాబ్స్‌పెప్పర్‌ఫ్రై', చెఫ్స్ స్పెషల్ 'ప్రాన్స్‌పకోడీ' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సాటైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఢీ 10: సూపర్ డాన్సుల సుప్రీమ్ షో...

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్

మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్

01:00 మహాతల్లి రిపీట్

01:15 ఫ్రూట్స్ రిపీట్

01:30 పటాస్ రిపీట్

02:00 అల్లరే అల్లరి రిపీట్

02:30 సరదాగా కాసేపు రిపీట్

03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్

03:30 పోవే..పోరా రిపీట్

సాయంత్రం

04:30 నా షో నా ఇష్టం

05:00 జిల్ జిల్ జిగా

06:00 అమృతం రిపీట్

06:30 ఎక్స్‌ప్రెస్ రాజా

రాత్రి

07:30 తారక్ మామా అయ్యోరామ

08:00 నా షో నా ఇష్టం

09:00 పటాస్

09:30 అల్లరే అల్లరి

10:00 సరదాగా కాసేపు

10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్

11:00 పటాస్ రిపీట్

11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)

★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)

★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)

★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)

★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ. 3:00, రా. 09:00)

★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ.9:30, సా. 4:00)

★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ.10:00)

★ విహారి (మ.12:00, సా. 6:30, రా. 10:00)

★ హెల్దీ డయాబెటిక్ (మ.1:30)

★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (మ.2:00, రా. 7:00)

★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (మ. 2:30, రా. 09:30).

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: జీవనజ్యోతి (జయసుధ), 10-00: మార్నింగ్ షో: భార్యాభర్తల బంధం (బాలకృష్ణ, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మువ్వగోపాలుడు (బాలకృష్ణ, విజయశాంతి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జనం (సాయికుమార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: పెద్దలు మారాలి (కృష్ణ, జమున), 10-00 సెకండ్ షో: అగస్టు 15 రాత్రి (అర్జున్, గౌతమి).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - చికెన్ మసాలా ఇడ్లీ శాండ్విచ్ & హార్స్‌గ్రామ్ ఫ్రైడ్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – స్పినాచ్ బేసిల్ క్రేప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – వెన్న చెక్కలు & మొక్కజొన్న బూరెలు, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – టమోట కోకోనట్ సూప్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – క్యాబేజి చట్నీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - వంకాయ పప్పు & వంకాయ రోటి పచ్చడి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - పటిస్టప (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – ఆలూ పన్నీర్ బైట్స్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ అవకాడొ చపాతీ రోల్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - బట్టర్ గార్లిక్ పెప్పర్ ప్రాన్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్)– జపనీస్ ఫిష్ సూప్ & ప్రాన్స్ అండ్ ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - స్ప్రౌట్స్ గోకరకాయ కూర, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – చాక్లెట్ కప్ కేక్స్ & ఫిష్ ఫింగర్స్, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – సెజ్వాన్ చిల్లీ నూడుల్స్, మ.2.30: చోటా షెఫ్ – చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.3.00: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: **శ్రీ పద్మనాభ స్వామి ఆలయం, పద్మనాభం, విశాఖపట్నం,** 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360 ^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30తీర్థయాత్ర: **శ్రీహరిహరక్షేత్రం, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీ భవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360 ^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 23-08-2017

(SVBC) **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (సహస్ర కలశాభిషేకం), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - వినాయకుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు-కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కళ్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), **సాయంత్రం:** 04-30 అష్టగణపతితత్వం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు + ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + ఖడ్గమాలస్తోత్రం, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయదర్శనం - త్రివిక్రమాలయం, 09-30 దేవీసప్తసతి - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV **ఉదయం:** 06-00 శ్రీవిష్ణు సహస్రం, 06-30 గోవింద నామాలు, 7-00 అర్చన, 7-30 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వినాయక వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రీవేంకటేశ్వరస్తోత్రం, 05-30 గోవిందనామాలు, 06-00 శ్రీవిష్ణుసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 గణేశాయ నమః 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

Zee తెలుగు **ఉదయం:** 07-30 గోపురం, 08-00 సినిమా: భీమవరం బుల్లోడు, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: జై చిరంజీవా.

maa **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: సీతారామరాజు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: పెళ్ళిసందడి, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI **ఉదయం:** 06-00 టెలిషాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: శీను, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: **గోలిమార్,** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: కరెంట్ తీగ.


HBO ఉదయం: 06-16 ప్యాసింజర్ 57, 07-43 ఫైనల్ డెస్టినేషన్ 5, 09-25 ఫూల్స్ గోల్డ్, 11-28 స్టెప్ అప్, మధ్యాహ్నం: 01-21 ది తక్సెడో, 03-03 జాక్ ది జయింట్ స్లేయర్, సాయంత్రం: 05-11 ఘోస్ట్ రైడర్: స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్, 06-55 10000 బీసీ, రాత్రి: 09-00 గెట్ స్మార్ట్, 11-03 ఘోస్ట్ షిప్.



జీవన ఎరువులతో ప్రయోజనాలు

నేలలో ఉన్న పోషకాలను మొక్కలకు అందించేందుకు దోహదపడే వాటిని జీవన ఎరువులు అంటారని కొత్తచెరువు వ్యవసాయ అధికారి సతీష్‌బాబు తెలిపారు.

జీవన ఎరువుల్లో నేలకు, పంటలకు మేలు చేసే కోట్లాది సూక్ష్మజీవులు ఉంటాయి. ఈ సహజ ఎరువులను ఉపయోగించడం సులువు. కాలుష్యం ఉండదు. పంటకు, భూమికి ఎలాంటి హాని కలిగించవు. సేంద్రియ ఎరువుల కొరత, రసాయన ఎరువుల ధరలు ఆకాశాన్నంటుతున్న పరిస్థితుల్లో జీవన ఎరువుల ప్రాధాన్యం రోజు రోజుకు పెరుగుతోంది. జీవన ఎరువుల వాడకంతో నేలలో సూక్ష్మజీవుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతాయి. దీంతో నేల ఆరోగ్యం, పంట దిగుబడి, నాణ్యత అధికమవుతాయి.



అజొల్లా

జీవన ఎరువులు – రకాలు: జీవన ఎరువులు రెండు రకాలు. నత్రజనిని స్థిరీకరించేవి. భాస్వరాన్ని మొక్కలకు అందుబాటులోకి తెచ్చేవి. రైజోబియం, అజటోబాక్టరు, అజోస్పైరిల్లం, అసిటోబాక్టరు, ఆల్గే, అజొల్లాలు నత్రజనిని అందించే వాటిలో ప్రధానమైనవి. వీటిని వరి, వేరుసెనగ, పప్పుజాతి పంటల్లో ఉపయోగించడం వల్ల 30శాతం రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించవచ్చు. భాస్వరాన్ని అందించడానికి ఫాస్ఫోబాక్టీరియా, మైకోరైజా జీవన ఎరువులు పనిచేస్తాయి. మైకోరైజా రకాలు నేలలో స్థిరంగా ఉండే భాస్వరాన్ని మొక్కల వేర్లకు అందిస్తాయి. సూక్ష్మజీవులు, శిలీంద్రాలు భాస్వరాన్ని కరిగించి, మొక్కలకు ఈ పోషకాన్ని అందుబాటులోకి తీసుకువస్తాయి. జీవన ఎరువులను అన్ని రకాల నేలలకు ఉపయోగించవచ్చు.

పంట నాణ్యత, రుచి కూడా పెరుగుతుంది. నత్రజని, భాస్వరం జీవన ఎరువుల వినియోగంతో అధిక ప్రయోజనం ఉంటుంది. నీలి ఆకుపచ్చనాచు నాలుగు కిలోలు, 100 కిలోల అజొల్లాను ఎకరా వరి పొలంలో నేరుగా వెదజల్లాలి. ఇవి చేలో వృద్ధి చెంది, పంటకు అవసరమైన నత్రజనిని అందిస్తాయి. రైజోబియం, అజటోబాక్టరు, అజోస్పైరిల్లం, అసిటోబాక్టరు కల్చరును విత్తనశుద్ధికి, సేంద్రియ ఎరువులో కలుపుకుని దుక్కిలో వెదజల్లాలి. భాస్వరపు జీవన ఎరువులైన ఫాస్ఫోబాక్టీరియా, మైకోరైజాలను రెండు కిలోల చొప్పున పశువుల ఎరువులో కలిపి చల్లితే మొక్కకు అవసరమైనపుడు, భాస్వరం అంది రోగకారకాల ప్రవేశాన్ని నిరోధిస్తుంది.

జీవన ఎరువుల ఉపయోగంలో జాగ్రత్తలు: జీవన ఎరువులను వేడి, వెలుతురు ఉన్న ప్రదేశాల్లో కాకుండా చల్లని ప్రదేశాల్లో ఉంచాలి. రసాయక ఎరువులు, పురుగు మందులతో కలిపి వాడకూడదు. విత్తనశుద్ధి చేయాలనుకుంటే.. మొదట శిలీంద్ర నాశనులతో శుద్ధిచేసిన 24 గంటల తరువాత విత్తనానికి జీవన ఎరువులను పట్టించాలి. జీవన ఎరువుల ప్యాకెట్లపై ముద్రించిన గడువు లోపు వాటిని వినియోగించాలి. గడువు దాటిని జీవన ఎరువులను ఉపయోగించకూడదు.

– న్యూస్‌టుడే, కొత్తచెరువు

సీతాఫలం సాగు వివరాలు

సీతాఫలం ప్రధానంగా ఉష్ణమండల పంట. ఎక్కువ వర్షపాతాన్ని, వర్షాభావ పరిస్థితులను తట్టుకుంటుంది. పుష్పించే దశలో పొడి వాతావరణం, కాయ ఏర్పడే దశలో అధిక తేమ, 50-75 సెం.మీ. వర్షపాతం సీతాఫలం పంటకు అనుకూలం. చౌడు, క్షార గుణం కలిగిన నేలల్లో మినహా అన్ని రకాల నేలల్లోనూ సాగు చేయవచ్చు. మురుగునీరు పోయే సదుపాయం కలిగిన చల్కా, గరప, ఎర్ర నేలలు, రాళ్లతో కూడిన కంకర నేలలు సైతం సీతాఫలం సాగుకు అనుకూలం.

మొక్కలు నాటే విధానం: 60×60 ×60 సెంటీమీటర్ల పరిమాణంలో 5×5 మీటర్ల దూరంలో గుంతలు తవ్వాలి. ఒక్కో గుంతకు 20 కిలోల పశువుల ఎరువు, కిలో సూపర్‌ఫాస్ఫేట్, 100 గ్రాముల ఫాలిడాల్‌ను పొడిగుంత నుంచి తీసిన పైపొర మట్టిలో కలిపి గుంతను నింపాలి. అంటు మొక్కలను గుంత మధ్యలో నాటాలి. నాటేటప్పుడు అంటుభాగం భూమికి 15-20 సెం.మీ. పైకి ఉండేలా నాటి, మొక్కకు ఊతంగా కర్రను ఏర్పాటు చేయాలి. అంటు మొక్కల వేరుమూలంపై వచ్చే చిగుళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలి. సీతాఫలంలో లేత కొమ్మల మీద పూత వస్తుంది. కనుక తక్కువ స్థాయిలో కొమ్మల కత్తిరింపు చేస్తే లేత కొమ్మలు, పూత బాగావచ్చి ఎక్కువ దిగుబడి వస్తుంది. కొమ్మల కత్తిరింపు జనవరి-మార్చి మాసాల్లో, ఆకురాల్చే సమయంలో చేయాలి. అడ్డదిడ్డంగా ఉన్న కొమ్మలను కత్తిరించాలి.

★ మొక్కలు నాటిన తర్వాత అవసరాన్ని బట్టి 2-3 రోజులకు ఒకసారి నీరు పారించాలి. నీరు తక్కువైతే కాయలు గట్టిగా మారి త్వరగా పండుబారతాయి. బెట్టలో మొక్కల మొదళ్లలో వరిపొట్టు, వేరుసెనగ పొట్టులాంటివి వేసి పాదుల్లో తేమను నిలుపుకోవచ్చు.

★ కాపులో ఉన్న ఒక్కో చెట్టుకు 50 కిలోల పశువుల ఎరువు, కిలో ఆముదపు పిండి, కిలో ఎముకల పొడిని మొదళ్ల చుట్టూ గాడిచేసి జూన్-జులై మాసాల్లో వేయాలి. వీటితోపాటు 250 గ్రాములు నత్రజని, 125 గ్రాములు భాస్వరం, 125 గ్రాములు పొటాష్ వేసుకోవచ్చు.



ఆయకర్ సేతు యాప్పు.. కష్టాలను బాపు

ఎన్‌జీవో కాలనీ, (కడప, న్యూస్‌టుడే): జీఎస్టీ.. జీఎస్టీ.. జీఎస్టీ.. ఎక్కడ చూసినా.. ఎవరి మాట విన్నా జీఎస్టీ.. నిన్న పెద్ద నోట్ల రద్దు.. నేడు వస్తు సేవల పన్ను, రేపు ఆర్థిక సంవత్సరం మార్పు లాంటి నూతన విధానాలు మన దేశ ఆర్థిక వ్యవస్థలో చోటుచేసుకున్న పెను మార్పులు. వీటి ప్రభావం అందరిపైనా ఉంది. ఇపుడు ఆధార్, పాన్‌కార్డుల అనుసంధానం తప్పని సరైంది. ఫలితంగా ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఏడాదికి రూ.2.50 లక్షల ఆదాయం దాటిన వారందరూ పన్ను పరిధిలోకి వస్తున్నారు. ఆదాయపు పన్నుశాఖకు సంబంధించిన సేవల సమాచారం కూడా ఏ కొద్ది మందికో గతంలో తెలిసేది.. ఇపుడు ఏది చేయాలన్నా అంతా ఆన్‌లైన్.. చాలా మంది వ్యాపారులు రిటర్నులు దాఖలు చేయడం దగ్గర నుంచి పన్నుల చెల్లింపుల వరకు ఇలా అన్ని రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు అందరికీ ఆ శాఖ సేవల్ని చేరువ చేయడంతో పాటు ఇంట్లోనే కార్యాలయంలో కూర్చున్న చోటు నుంచే పన్ను విధింపుల సమాచారం తెలుసుకోవడంతో పాటు సులువుగా వాటిని చెల్లించుకునే అవకాశాన్ని ప్రభుత్వ ఉద్యోగులకు, సామాన్యులకు కేంద్ర ఆదాయపు పన్ను శాఖ కల్పించింది. మీకు ఉన్న సందేహాలు, వాటికి సమాధానాలు అంతా మీ చరవాణిలోనే లభిస్తాయి.

ఆదాయపు పన్నుల శాఖ విభిన్న అంశాల సమాహారం : ప్రయోజనకర సేవలతో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా 'ఆయకర్ సేతు' యాప్‌ను తాజాగా ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. కేంద్ర ప్రత్యక్ష మండలి (సీబీడీటీ) దీన్ని రూపకల్పన చేసింది. గత నెల 10వ తేదీన యాప్‌ను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ దీన్ని ఆవిష్కరించారు. ఆదాయపు పన్నుల పరంగా ఉండే సందేహాలతో పాటు పాన్, ఆధార్ అనుసంధానం.. పన్నుల సమస్యలకు సంభందించి పరిష్కార వేదికగా దీన్ని రూపొందించారు.

నిత్యం సందేశాల రూపంలో...

జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత రూ.200కు పైబడి క్రయ విక్రయాలన్నింటికీ రాబోయే రోజుల్లో పాన్‌కార్డు, ఆధార్ అనుసంధానం కీలకం కాబోతున్నాయి. ఈ దశలో పాన్‌కార్డు లేని వారు పొందేందుకు మరియు ఆధార్‌తో పాన్‌కార్డు అనుసంధానం చేయించుకోనివారు దాన్ని సులువుగా పూర్తి చేసుకునేందుకు ఆయకర్ సేతు యాప్ అవకాశం కల్పిస్తుంది. పాన్, ఆధార్ వివరాల్ని కచ్చితంగా నమోదు చేసుకోవడం.. ఇప్పటికే అనుసంధానమైన కార్డుల్లోని వివరాల్లో తప్పులుంటే దిద్దుబాటు చేసుకునే అవకాశం కూడా ఉంది.



ఆయకర్ సేతు మొబైల్ యాప్స్

మిస్డ్‌కాల్‌తో అందరికీ అందుబాటులోకి పరిజ్ఞానం

నమోదవడం.. సమాచారం పొందడం చాలా సులువు

ఫోన్ ద్వారానే పన్నులు చెల్లించుకోవచ్చు

కీలక సేవలు.. ఛాటింగ్‌తోనూ.. అప్‌డేట్ చేసుకోవచ్చు

ఆదాయపు పన్నును చెల్లించడం, పన్ను విధింపు వివరాల్ని తెలుసుకోవడం, పన్నుల విధింపుతో పాటు ఏవైనా సమస్యలుంటే ఫిర్యాదులు చేయడం, పాన్‌కార్డు కోసం దరఖాస్తు చేయడం.. వంటి ఈ నాలుగు కీలక సేవలను ఆదాయపు పన్ను శాఖ (ఐటీ) ఈ యాప్‌తో అందుబాటులోకి తెచ్చింది.

- ఛాట్‌బాత్ ద్వారా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు, లైవ్ ఛాట్ ద్వారానూ సమస్యలకు పరిష్కారాలు తెలుసుకోవచ్చు.
- పన్ను చెల్లింపు వివరాలు, శాశ్వత ఖాతా సంఖ్య (పాన్), ట్యాన్, టీడీఎస్, రిటర్న్‌ల దాఖలు, రీఫండ్ స్టేటస్ వివరాలను కూడా తెలుసుకోవచ్చు. అలాగే అంశల వారీగా పన్నులు మదింపు చేసుకోవచ్చు.
- ఏదైనా సమస్య వస్తే ఈ-నివారణ్ మాడ్యుల్‌లో ఫిర్యాదు చేసి వెంటనే పరిష్కారం పొందవచ్చు. ఐటీ శాఖలోని వివిధ ప్రక్రియలతో అనుసంధానం కావచ్చు. అన్ని సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.
- అలాగే యాప్‌లో రిజిష్టర్ అయిన మన చరవాణి నంబరుకు ఐటీశాఖ నుంచి రెగ్యులర్‌గా అప్‌డేట్లు వస్తాయి. ముఖ్యంగా పన్నుల చెల్లింపుల తేదీల వివరాలు, ఫారాలు, నోటిఫికేషన్లు, వివిధ ఉత్వరులు, ఇతర వివరాలు సంక్షిప్త సందేశాల రూపంలో వస్తాయి. ఈ సేవలకు ఎలాంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేదు.

కొన్ని వేల మందికి ప్రయోజనం : జిల్లాలోని సామాన్యులకు, ఉద్యోగులకు, వ్యాపారులకు, యువతకు ఈ యాప్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఇప్పటికే కొంతమంది ఆదాయపు పన్ను చెల్లిస్తున్నారు. నోట్ల రద్దు తర్వాత పన్ను పరిధిలోకి వచ్చే వారు రెండింతలు పెరిగారు. పాన్‌కార్డు అందరికీ అవసరంగా మారుతుండటంతో కార్డు పొందడం.. ఆధార్‌తో అనుసంధానం చేసుకునే ప్రక్రియను ప్రతి ఒక్కరూ చేసుకోవచ్చు.

- మీరు రెడీనా.. ఇంకెందు కాలస్యం ఇన్ని ప్రయోజనాలున్నా యాప్‌ను పొందేందుకు ఒక్క మిస్డ్‌కాల్ ఇవ్వండి చాలు. మీరు ఐటీ శాఖ సేవా విభాగంలోకి క్షణాల్లో చేరిపోవచ్చు.

8 విభాగాలు.. అన్ని కీలకమే....

యాప్‌ను ప్రధానంగా ఎనిమిది విభాగాల అంశాలతో తీర్చిదిద్దారు. టీఆర్‌పీ యువర్ డోర్ స్టెప్, ట్యాక్స్ టూల్స్, పాన్, ట్యాక్స్ పేమెంట్స్, రిటర్న్స్ ప్రిపరేషన్ మేడ్ ఈజీ, గాట్ ఏ ప్రోబ్లమ్, టీడీఎస్/ ట్రీసెస్, ట్యాక్స్ ఏ గేమ్ విభాగాలు ఉన్నాయి. ఏ విభాగం కావాలనుకుంటే అది ఎంచుకుని వాటికి సంబంధించిన సమగ్ర సేవల సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకోవచ్చు.

అవగాహన పెంచుకోవచ్చు

ఈ యాప్ ద్వారా యువతకు ఆదాయపు పన్ను శాఖ సేవలపై అవగాహన పెంపొందించేందుకు మంచి ప్రయత్నం జరుగుతుంది. భవిష్యత్తు పన్ను చెల్లింపుదారులు వారే కావడంతో అన్ని అంశాలపై వారికి ఆసక్తి కలిగించే విధంగానే సమాచారం అందించే ఏర్పాటు చేశారు. ట్యాక్స్‌గైన్ వెబ్ ఆధారిత క్రీడను రూపకల్పన చేశారు. ప్రశ్నలు.. సందేహాల రూపంలోనూ భిన్న అంశాలపై వారికి అవగాహన పెంపొందించనున్నారు. ఇప్పటికి వివిధ ఉద్యోగాల్లో ఉన్న యువకులతో పాటు పీజీ, ఇంజినీరింగ్, డిగ్రీ, ప్రొఫెషనల్ కోర్సుల విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఆగస్టు 31 తర్వాత పాన్ కార్డులు చెల్లవు

ఆగస్టు 31 తర్వాత ఆధార్‌తో అనుసంధానం చేయని పాన్ కార్డులు చెల్లవని కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. నిర్దేశించిన సమయంలోనే పాన్ కార్డులను ఆధార్‌తో అనుసంధానించుకోవాలని తెలిపింది. ఆధార్ నెంబరుతో దాఖలు చేయని ఐటీ రిటర్న్‌లను కూడా పరిగణలోకి తీసుకోబోమని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది.

యాప్ పొందాలంటే...

ఆయకర్ సేతు యాప్‌ను పొందాలనుకునే వారు 73065 25252 నెంబరుకు మిస్డ్‌కాల్ చేస్తే చాలు. కాల్ చేసిన వెంటనే దానికదే కనెక్ట్ అవుతుంది. ఆ వెంటనే మొబైల్‌కు ఒక లింక్ మెసేజ్ వస్తుంది. దాన్ని ఓపెన్ చేస్తే గూగుల్ ప్లేస్టోర్‌తో కనెక్ట్ అయి ఇన్‌స్టాల్ చేసుకోవాలి. తరువాత సైన్‌ఇన్ కోసం మొబైల్ నంబరు, ఈ-మెయిల్ ఐడీ నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఇన్‌స్టాల్ చేయాలా..? వద్దా..? అని అడుగుతుంది. ఇన్‌స్టాల్‌ను ప్రెస్ చేసిన వెంటనే యాప్ మన ఫోన్‌లో నిక్షిప్తమవుతుంది. ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్లలో ఈ యాప్‌ను ఉచితంగా.. సులభంగా నిక్షిప్తం చేసుకోవచ్చు.

పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలోని పునరావాస కేంద్రాల్లో మౌళిక వసతులు కల్పించేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బాబూరావు నాయుడు అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని దృశ్య మాధ్యమ కేంద్రంలో భూసేకరణ, ఆర్అండ్ఆర్ కేంద్రాల్లో చేపట్టాల్సిన అంశాలపై రెవెన్యూ, నీటిపారుదల, రహదారులు భవనాలు, విద్యుత్తు తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని పది పునరావాస కేంద్రాల్లో చేపట్టాల్సిన అంశాలపై అధికారులతో విచారణ చేయించామని ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కూడా నివేదిక పంపగా వాటికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారన్నారు. ఈ మేరకు సుగుమంచిపల్లె, శెట్టివారిపల్లె, గండ్లూరు, ఓబన్న పేట, పొన్నతోట, కలమల్ల, హనుమాన్ గుత్తి, నేదారపేట, ముచ్చుమర్రి, కొర్రపాడులో విద్యుత్తు సరఫరా, ఎల్ఈడీ బల్బుల పంపిణీ, పాఠశాలలకు అదనపు గదులు, మరుగుదొడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, డ్రైనేజీ, రహదారులు, ఉపాధి పనులకు మొదటి ప్రాధాన్యం ఇచ్చి పనులను వేగవంతంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. అనంతరం కడప- రాయచోటి, ఖాజీపేట-కమలాపురం, కడప-పులివెందుల రహదారిపనులు, ఊటుకూరు రైల్వే వంతెన పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు. సుమారు నాలుగు గంటల పాటు జరిగిన సమీక్షలో సంయుక్త కలెక్టర్ శ్వేత, ప్రత్యేక కలెక్టర్ నాగేశ్వర్రావు, ప్రాజెక్టుల ముఖ్య ఇంజినీరు వరదరాజు, డీఆర్‌డీఏ పీడీ రామచంద్రారెడ్డి, జాతీయ రహదారుల విభాగం ఈఈ ఓబులరెడ్డి, ఎస్ఈలు నాగేశ్వర్రావు, శివప్రసాద్‌రెడ్డి, డీపీవో సుబ్రమణ్యం, ఆర్డీవోలు చిన్నరాముడు, దేవేంద్రరెడ్డి, వీరబ్రహ్మం తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న కలెక్టర్ బాబూరావు.. చిత్రంలో జేసీ శ్వేత తదితరులు

డ్వాక్రా సభ్యుల ఆర్థికాభివృద్ధికి కృషి

జీవనోపాధులకు స్త్రీనిధి రుణం పెంపు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: ప్రతి స్వయం సహాయక సభ్యురాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. డ్వాక్రా సభ్యులు ప్రతి నెలా రూ.10 వేలు సంపాదించేలా జీవనోపాధుల కల్పనకు స్త్రీనిధి రుణాలను విరివిగా అందించాలని నిర్ణయించినట్లు మెప్మా రాష్ట్ర ప్రధాన కార్యాలయ అధికారిణి నర్మద తెలిపారు. మంగళవారం కడపలోని డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో స్త్రీనిధి రుణాలను జీవనోపాధులకు వినియోగించడంపై మెప్మా సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నర్మద మాట్లాడుతూ.. పట్టణ ప్రాంతాల్లో మెప్మా ద్వారా స్వయం సహాయక సంఘంలోని సభ్యులకు జీవనోపాధుల నుంచి రూ.2.50 లక్షలు స్త్రీనిధి రుణాలు ఇస్తున్నామని చెప్పారు. ఇందులో రూ.లక్ష చొప్పున జీవనోపాధుల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు రుణాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ రుణాలతో సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. సిబ్బంది ఈ రుణాలను పక్కాగా అందించాలని, అలాగే చెల్లింపులు కూడా అనుకున్న సమయంలో చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మెప్మా పథక సంచాలకులు రామ్మోహన్‌రెడ్డి, సెర్ప్ ఏజీఎం నాగ ప్రసాద్, స్త్రీనిధి జిల్లా సమన్వకర్త అనితదీప్తి, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెప్మా రాష్ట్ర ప్రధాన కార్యాలయ అధికారిణి నర్మద

ఉక్కు పరిశ్రమ నిరుద్యోగులకు వరం

కడపలో 47వ రోజుకు ఉక్కు దీక్షలు

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు వలన రాయలసీమ జిల్లాలోని నిరుద్యోగులకు ఎంతో మేలు జరుగుతుందని చైతన్య విద్యా సంస్థల అధినేత మల్లికార్జున అన్నారు. కడప కోటిరెడ్డి కూడలిలో రాకపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉక్కు దీక్షలు మంగళవారంతో 47వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను ప్రారంభించిన మల్లికార్జున మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమకు న్యాయం చేయాలంటే కడపలో ఉక్కు పరిశ్రమ ఎంతో అవసరమని చెప్పిన పాలకులు నోరుమెదపకపోవడం దారుణమని అన్నారు. సీమలోనే అత్యంత వెనుకబడిన జిల్లా కడప జిల్లా అని, ఇక్కడ రైతులు ఆత్మహత్యలు, నిరుద్యోగులు ఉపాధి లేక వలసలు వెలుతున్నారని, అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీ మేరకు కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో యువత, నిరుద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. మురళీ, ఐవారయ్య, లాజర్ తదితరులు దీక్షలలో కూర్చున్నారు.



దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న చైతన్య విద్యాసంస్థల అధినేత మల్లికార్జున

పదోతరగతి

సాంఘికశాస్త్రం

ప్రతిభ

★ పాఠ్యపుస్తకంలో అభ్యాసాల్లో ఇచ్చిన ప్రశ్నలను ఉన్నవి ఉన్నట్లుగా పబ్లిక్ పరీక్షల్లో ఇవ్వరు. వాటిలో చాలా తక్కువ శాతం ప్రశ్నలు మాత్రమే రావచ్చు. కాబట్టి ఇచ్చిన ప్రశ్నల స్వభావం తెలుసుకుని, జవాబులు రాయాలి.

★ ఒకే ప్రశ్నను వివిధ రూపాల్లో అడిగే అవకాశం ఉంది. జవాబు చదివే సమయంలోనే దానిపై రకరకాల ప్రశ్నలను తయారు చేసి పెట్టుకుంటే ఉపయుక్తంగా ఉంటుంది.

★ ఏ ప్రశ్నకు ఏ జవాబు రాయాలో, ఎలా రాయాలో తెలుసుకుని వాటిపై పట్టు సాధిస్తే పరీక్షలో ఎలాంటి ప్రశ్నకైనా తేలికగా జవాబు రాయగలుగుతారు.

భారతదేశం - భౌగోళిక స్వరూపాలు

ఒక మార్కు ప్రశ్నలు

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.



ప్ర: దక్కన్ పీఠభూమి సరిహద్దులను రాయండి.

జ. ఉత్తరాన: సాత్పురా పర్వతాలు, దక్షిణాన: నీలగిరి పర్వతాలు, తూర్పున: తూర్పు కనుమలు; పశ్చిమాన: పశ్చిమ కనుమలు దక్కన్ పీఠభూమికి సరిహద్దులుగా ఉన్నాయి.

★ కింది పటాన్ని గమనించి ఇచ్చిన ప్రశ్నకు జవాబివ్వండి.

హిమాలయాలు - సమాంతర శ్రేణులు

	హిమాద్రి శ్రేణి	నిమ్న హిమాలయాలు	శివాలిక్ శ్రేణి
ఎత్తు	6100 మీ.	3700–4500 మీ.	900 – 1100 మీ.
ఉనికి	హిమాలయాల్లో అన్నిటి కంటే ఉత్తరాన ఉంది.	హిమాద్రి, శివాలిక్ శ్రేణుల మధ్యలో ఉంది.	అన్నింటి కంటే దక్షిణాన ఉన్న శ్రేణి

ప్ర: హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి ఏది? దానికి ఉన్న మరో పేరేమిటి?

జ. 'హిమాద్రి శ్రేణి' హిమాలయాల్లో ఎత్తయిన పర్వత శ్రేణి. దీనికి మరోపేరు 'ఉన్నత హిమాలయాలు.'

దేశంలో అత్యంత పొడవైన కాలువ..?



రచయిత
బొమ్మిడి నారాయణరావు
విషయ నిపుణులు

ప్ర: దేశంలో అత్యంత పొడవైన కాలువ ఏది? ఇది ఏ రాష్ట్రానికి నీరు అందిస్తుంది?

జ. దేశంలో అత్యంత పొడవైన కాలువ ఇందిరా గాంధీ కాలువ. ఇది ముఖ్యంగా రాజస్థాన్‌కు నీరు అందిస్తుంది.

ప్ర: శివాలిక్ పర్వతాలకు వివిధ ప్రాంతాల్లో ఉన్న పేర్లను తెలపండి.

జ. జమ్మూ ప్రాంతంలో జమ్మూ కొండలనీ, అరుణాచల్ ప్రదేశ్‌లో మిష్మి కొండలనీ, అసోంలో కచార్ అనీ పిలుస్తారు.

ప్ర: డూన్ అంటే ఏమిటి? ఉదాహరణ ఇవ్వండి.

జ. నిమ్న హిమాలయాలు, శివాలిక్ శ్రేణుల మధ్య ఉండే లోయలను స్థానికంగా 'డూన్'లు అంటారు

ఉదా: డెహ్రాడూన్.

ప్ర: 'భారతదేశం ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఎందుకు ఉపయోగిస్తారు?

జ. భారతదేశానికి మూడువైపులా నీరు ఉన్న కారణంగా, దక్షిణ భారతదేశాన్ని ఉద్దేశించి 'ద్వీపకల్పం' అనే పదాన్ని తరచూ ఉపయోగిస్తారు.

ప్ర: అండమాన్ నికోబార్ దీవుల్లో అగ్ని పర్వతాల వల్ల ఏర్పడిన దీవులేవి?

జ. నార్కొండం, బారెన్ దీవులు అగ్ని పర్వతాల వల్ల ఏర్పడ్డాయి.

ప్ర: ప్రపంచ పటంలో భారతదేశాన్ని గుర్తించాలంటే ఏయే అక్షాంశ, రేఖాంశాలు మనకు తెలియాలి?

జ. $8^\circ4' – 37^\circ6'$ ఉత్తర అక్షాంశాలు, $68^\circ7' – 97^\circ25'$ తూర్పు రేఖాంశాలు మనకు తెలిస్తే, ప్రపంచ పటంలో భారతదేశాన్ని సులభంగా గుర్తించవచ్చు.

ప్ర: రెండు నదుల మధ్య ప్రాంతాన్ని ఏమని అంటారు?

జ. రెండు నదుల మధ్య ప్రాంతాన్ని 'అంతర్వేది' అని అంటారు.

ప్ర: గోవా వెళితే మనకు తారసపడే తీర ప్రాంతమేది?


జ. గోవా వెళితే మనకు కొంకణ తీరం తారసపడుతుంది.

ప్ర: పూర్వాంచల్ పర్వతాలు అని వేటిని పిలుస్తారు?

జ. భారతదేశానికి తూర్పు సరిహద్దుగా ఉన్న హిమాలయాలను పూర్వాంచల్ పర్వతాలు అంటారు.

ప్ర: కింది చిత్రంలో పేర్కొన్న పగటి సమయాలను పరిశీలించి, వాటికి సంబంధించిన నగరాలను (ఢిల్లీ, లండన్) గడుల్లో రాయండి.

జ.



నాలుగు మార్కుల ప్రశ్న

ప్ర: 'భారతదేశంలోని మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' - ఈ వాక్యాన్ని ఎలా సమర్థిస్తారు?

జ. హిమాలయ నదులైన గంగా, సింధూ, బ్రహ్మపుత్ర వాటి ఉప నదుల వల్ల విశాల ఉత్తర మైదానం ఏర్పడింది. హిమాలయాల నుంచి వచ్చే ఈ నదులు తెచ్చిన రకరకాల ఒండ్రుమట్టి వల్ల ఇది క్రమేపీ పూడుకుంటూ వచ్చింది. అందువల్ల ఇక్కడి నేలలు అధిక భూసారంతో ఉండి, ఎక్కువ దిగుబడిని ఇస్తాయి.

- పీఠభూమి ప్రాంతాలు అగ్నిపర్వత శిలలతో ఏర్పడ్డాయి. ఇవి ఉత్తర మైదాన ప్రాంతాలంత సారవంతమైనవి కావు.
- ఉత్తర మైదాన ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు. ఇవి ఎప్పుడూ నీటితో ఉంటాయి.
- దక్కన్ పీఠభూమి ప్రాంతంలో ప్రవహించే నదులు జీవ నదులు కావు. ఇక్కడ రెండో పంటకు సాగు నీటి కోసం చెరువులు, బోరు బావులపై ఆధారపడవలసి వస్తుంది.
- మైదాన ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలు పీఠభూమి ప్రాంతాల్లో ఉండవు. అందువల్ల 'భారతదేశంలోని ఉత్తర మైదాన ప్రాంతాలు వ్యవసాయానికి దోహదపడినంతగా పీఠభూమి ప్రాంతాలు తోడ్పడవు' అనే వాక్యాన్ని నేను సమర్థిస్తాను.

ముఖ్యమైన ప్రశ్నలు

1) తూర్పు, పశ్చిమ తీర మైదాన ప్రాంతాల మధ్య పోలికలు, తేడాలను రాయండి.
2) హిమాలయాలు భారతదేశానికి ఏ విధంగా ఉపయోగపడుతున్నాయి?
3) భాబర్, టెరాయిల మధ్య తేడాలను రాయండి.

BANK EXAMS

General Awareness

Sovereign Gold Bonds issued by..



Writer:
A. Veeraswami
Subject Expert

1. Sovereign Gold Bond 2017 – 2018 Series II issued as per the announcement of RBI on 6 July 2017. These bonds issued by RBI on behalf of ....
   1) SBI 2) World Bank
   3) Muthoot Finance
   4) Government of India 5) SEBI
2. The SGB (Sovereign Gold Bond) issued to the buyers on ....
   1) 23 July 2) 31 July 3) 1 August
   4) 13 July 5) 28 July
3. The RBI sold the SGB to buyers through .....
   1) banks 2) designated Post Offices
   3) recognized Stock Exchanges
   4) Stock Holding Corporation of India Limited (SHCIL) 5) All of above
4. The person / entity eligible to buy SGB Bonds is / are ....
   1) Individuals 2) HUFs 3) Trusts
   4) Universities and Charitable Institutions
   5) All of above
5. SGB will be denominated in multiples of gram(s) of gold with a basic unit of ....
   1) 3 grams 2) 8 grams 3) 10 grams
   4) 1 gram 5) 12 grams
6. Under the Sovereign Gold Bond 2017 - 18 Series II, instead of buying physical gold, Indian residents can buy the Gold Bonds. These Bonds would be issued for the term of 8 years with exit option from ....
   1) 5th year 2) 1st year 3) 4th year
   4) 2nd year 5) 3rd year
7. Maximum amount of gold that can be subscribed by person / HUF per fiscal year under SGB scheme as announced on 26 July 2017 is ....
   1) 100 gms 2) 1000 gms 3) 4000 gms
   4) 2000 gms 5) 250 gms
8. Maximum amount of gold that can subscribe by trust and similar entities in SGB scheme as per the notification given by the government is ....
   1) 50 kgs 2) 80 kgs 3) 20 kgs
   4) 40 kgs 5) 30 kgs
9. Wrong statement regarding SGB (Sovereign Gold Bond) scheme is ....
   1) Bonds are eligible for conversion into DEMAT form
   2) Bonds will be tradable on stock exchanges
   3) the interest accrued on Gold Bonds shall not be taxable under Income Tax Act,1961
   4) Capital gains tax arising on redemption of SGB to an individual has been exempted
   5) KYC (Know Your Customer) compulsory to buy
10. Under the Sovereign Gold Bonds 2017-18 Series Scheme, investors earn interest rate up to .... payable semi-annually on the initial value of investment.
    1) 2.50 % per annum 2) 1.50 % per annum
    3) 8.50 % per annum 4) 4.50 % per annum
    5) 7.50 % per annum
11. SGB can be used as collateral for loans and for this purpose LTV ratio is to be set equal to ordinary gold loan mandated by the RBI from time to time. In this context, LTV stands for ....
    1) LIBOR-to-value 2) linked-to-value
    3) liability-to-value 4) loan-to-value
    5) locker rent-to-value
12. On 6 July 2017, RBI released Compendium of Guidelines for Small Finance Banks - Financial Inclusion and Development. As per it, Small Finance Banks required to open at least .... of its branches in unbanked rural centers
    1) 5% 2) 40% 3) 50% 4) 15% 5) 25%
13. Small Finance Banks required to extend 75% of its ANBC to priority sector. In this context, ANBC stands for ....
    1)Average Net Bank Credit
    2)Adjusted Net Batch Credit
    3) Adjusted Nil Bank Credit
    4) Adjusted Net Bank Credit
    5) Allotment Net Bank Credit
14. Total Agricultural advances must be .... of ANBC given by Small Finance Banks
    1) 24% 2) 60% 3) 15% 4) 32% 5) 18%
15. Within the 18 percent target for Agriculture, a target of .... of ANBC is prescribed for Small and Marginal Farmers by Small Banks.
    1) 4% 2) 6% 3) 8% 4) 2% 5) 1%
16. Advances to weaker sections is the part of Priority Sector holding. What percentage of ANBC must be given to weaker section people by the Small Finance Banks (SFB)?
    1)10% 2) 20% 3) 25% 4) 15% 5) 12%
17. A target of .... percent of ANBC must be given to micro enterprises as part of Priority Sector Lending by SFBs.
    1) 7.5% 2) 10.5%
    3) 6.8% 4) 8.2% 5)10.5%
18. Operating Guidelines for Small Finance banks issued by RBI on 6 October 2016. The guidelines for Licensing of Small Finance Banks earlier passed by RBI on...
    1) 1 June 2016 2) 26 February 2016
    3) 1 February 2014 4) 21 December 2015
    5) 27 November 2014
19. Minimum Capital Requirement for Small Finance Banks is .... as per the guide lines issued on 6 October 2016.
    1) 9% 2) 10% 3) 15% 4) 21% 5) 11.5%
20. Tier 1 common capital ratio is a measurement of a bank's core equity capital compared with its total risk-weighted assets that signifies a bank's financial strength. As per operating guidelines, for Small Finance Banks, the Common Equity Tier 1 is .... ?
    1) 7% 2) 8.5% 3) 10% 4) 9.8% 5) 6%
21. The Minimum paid-up equity capital for small finance banks shall be.....?
    1) Rs.1,000 crore
    2) Rs.5,000 crore 3) Rs.500 crore
    4) Rs.10 crore 5) Rs.100 crore

Key

1-4	6-1	11-4	16-1	21-5.
2-5	7-3	12-5	17-1	
3-5	8-3	13-4	18-5	
4-5	9-3	14-5	19-3	
5-4	10-1	15-3	20-5	

ఉద్యోగాలు Jobs



భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్

బెంగళూరులోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ టెక్నికల్ అప్రెంటిసెస్ (డిప్లొమా హోల్డర్లు) పోస్టుల భర్తీకి వాక్- ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనుంది.

- ✦ ఖాళీలు: టెక్నీషియన్ అప్రెంటిసెస్ - 310.
- ✦ వ్యవధి: ఏడాది.
- ✦ విభాగాలు: ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్/ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్/ సివిల్ ఇంజినీరింగ్/ మెకానికల్ ఇంజినీరింగ్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో (2015 తర్వాత) డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 1 ఆగస్టు 2017 నాటికి 18 నుంచి 27 సంవత్సరాల మధ్య ఉండాలి. ఓబీసీ అభ్యర్థులకు మూడేళ్లు, ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు అయిదేళ్లు వయోపరిమితిలో మినహాయింపు లభిస్తుంది.
- ✦ స్టయిపెండ్: నెలకు రూ.4000 చెల్లిస్తారు.
- ✦ ఎంపిక: 21 ఆగస్టు నుంచి 31 ఆగస్టు వరకు నిర్వహించే ఇంటర్వ్యూల ఆధారంగా.
- ✦ ఇంటర్వ్యూ వేదిక: భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, ఎలక్ట్రానిక్స్ డివిజన్, మైసూరు రోడ్, బెంగళూరు - 560026.
- ✦ అర్హులైన అభ్యర్థులు పూర్తి వివరాలతో ఇంటర్వ్యూకి హాజరుకావొచ్చు.

చివరి తేదీ: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.bheledn.com**

ఇస్రోలో ఖాళీలు

మహేంద్రగిరి (తమిళనాడు)లో ఇస్రోకి చెందిన ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ ట్రేడ్ అండ్ టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 139 (ట్రేడ్ అప్రెంటిస్ - 80, టెక్నీషియన్ అప్రెంటిస్ - 59)
- ✦ అర్హత: పదోతరగతితోపాటు సంబంధిత ట్రేడ్/ బ్రాంచ్‌లో ఐటీఐ/ ఇంజినీరింగ్ డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 35 ఏళ్లకు మించకూడదు.
- ✦ ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్‌లో సూచించిన నమూనాలో పూర్తి వివరాలు జత చేసి పంపాలి.
- ✦ చిరునామా: ఇస్రో ప్రొపల్షన్ కాంప్లెక్స్ (ఐపీఆర్‌సీ), మహేంద్రగిరి, తిరునల్వేలి జిల్లా, తమిళనాడు

✦ చివరి తేదీ: **2 సెప్టెంబరు**

✦ వెబ్‌సైట్: **www.iprc.gov.in**

ఐఐటీ, మద్రాస్

మద్రాస్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 32.
- ✦ రిజిస్ట్రార్ - 1.
- ✦ సిస్టమ్స్ ఇంజినీర్ - 1.
- ✦ సెక్యూరిటీ ఆఫీసర్ - 1.
- ✦ జూనియర్ ఇంజినీర్ - 3.
- ✦ స్టాఫ్ నర్స్ - 4
- ✦ జూనియర్ టెక్నీషియన్ - 12.
- ✦ జూనియర్ అసిస్టెంట్ - 10.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 8 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 15 సెప్టెంబరు

వెబ్‌సైట్: **www.iitm.ac.in**

మరింత విద్యా ఉద్యోగ సమాచారం కోసం చూడండి..

www.eenadupratibha.net

ముఖ్యమైన తేదీలు

- ★ హార్టిసెట్ - 2017కు దరఖాస్తు చేయడానికి: *31 ఆగస్టు*
- ★ ఇస్రోలో అప్రెంటిస్ ఖాళీలకు దరఖాస్తు చేయడానికి: *2 సెప్టెంబరు*
- ★ దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డులోని ఖాళీలకు: *15 సెప్టెంబరు*
- ★ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయడానికి: *4 సెప్టెంబరు*

ప్రతిభ

ఇస్రోలో అప్రెంటీస్‌లు...

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు

దిల్లీ సబార్డినేట్ సర్వీసెస్ సెలక్షన్ బోర్డు పలు విభాగాల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 15116
- ✦ జూనియర్ ఇంజినీర్ (సివిల్ - 70, మెకానికల్ - 15)
- ✦ పట్వారీ - 140
- ✦ లీగల్ అసిస్టెంట్ - 13
- ✦ స్పెషల్ ఎడ్యుకేటర్ - 1540
- ✦ ప్రైమరీ టీచర్ - 4366
- ✦ స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ - 496
- ✦ అసిస్టెంట్ టీచర్ (నర్సరీ - 320, ప్రైమరీ - 1394)
- ✦ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ - 919
- ✦ డ్రాయింగ్ టీచర్ - 295
- ✦ డొమెస్టిక్ సైన్స్ టీచర్ - 199
- ✦ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (పీజీటీ): హోమ్‌సైన్స్ - 114, ఫిజికల్ ఎడ్యుకేషన్ - 160, ఫైన్ ఆర్ట్ - 30, మ్యూజిక్ - 1, బయాలజీ - 15, కెమిస్ట్రీ - 21, కామర్స్ - 28, ఎకనామిక్స్ - 32, ఇంగ్లిష్ - 156, హిందీ - 179, హిస్టరీ - 205, పొలిటికల్ సైన్స్ - 203, సంస్కృతం - 48, జాగ్రఫీ - 69, మ్యాథ్స్ - 20, ఫిజిక్స్ - 18, పంజాబీ - 3, ఉర్దూ - 2, అగ్రికల్చర్ - 1, సోషియాలజీ - 83.
- ✦ ట్రెయిన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్స్ (టీజీటీ): ఇంగ్లిష్ - 678, మ్యాథ్స్ - 610, నేచురల్ సైన్స్ - 416, సోషల్ సైన్స్ - 603, బెంగాలీ - 1, హిందీ - 422, పంజాబీ - 214, సంస్కృతం - 254, ఉర్దూ - 213.
- ✦ ఎడ్యుకేషనల్ అండ్ ఒకేషనల్ గైడెన్స్ కౌన్సెలర్ - 432
- ✦ మ్యూజిక్ టీచర్ - 46
- ✦ దరఖాస్తు: 25 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష (టైర్ - 1, టైర్ - 2) ఆధారంగా.

✦ చివరి తేదీ: **15 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dsssonline.nic.in**

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: రిస్క్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్స్ - 7 (క్రెడిట్ రిస్క్ - 3, ఆపరేషనల్ రిస్క్ - 2, మార్కెట్ రిస్క్ - 2)
- ✦ అర్హత: ఏదైనా డిగ్రీతోపాటు ఎంబీఏ/ సీఏ/ ఐసీడబ్ల్యూఏ
- ✦ వయసు: 30 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలి.
- ✦ **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది.**
- ✦ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) - 1. సీఏ ఉత్తీర్ణతతోపాటు 15 ఏళ్ల అనుభవం అవసరం.
- ✦ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో) - 1. ఇంజినీరింగ్ డిగ్రీ లేదా ఎంసీఏ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అనుభవం ఉండాలి.
- ✦ ప్రిన్సిపల్ - స్టాఫ్ ట్రెయినింగ్ కాలేజ్ - 1. ఎకనామిక్స్/ కామర్స్‌లో పీజీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఎంబీఏ (ఫైనాన్స్)/ పీహెచ్‌డీ ఉన్నవారికి ప్రాధాన్యం లభిస్తుంది.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్ దరఖాస్తులు 2 సెప్టెంబరు వరకు అందుబాటులో ఉంటాయి.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: 12 సెప్టెంబరు
- ✦ చిరునామా: ది అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఐఆర్ అండ్ హెచ్ఆర్‌డీ), బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లోక్‌మంగల్, 1501, శివాజీ నగర్, పుణె - 411 005

✦ వెబ్‌సైట్: **www.bankofmaharashtra.in**

టీచింగ్ పోస్టులు

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ (టిస్) టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ మొత్తం ఖాళీలు: 16
- ✦ టీచింగ్ - 9. ప్రొఫెసర్ - 1, అసోసియేట్ ప్రొఫెసర్ - 3, అసిస్టెంట్ ప్రొఫెసర్ - 5

అర్హత: 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీతోపాటు పీహెచ్‌డీ, బోధన/ రిసెర్చ్‌లో అనుభవం అవసరం.

నాన్ టీచింగ్ పోస్టులు: 7

- ✦ సైకియాట్రిక్ సోషల్ వర్కర్ - 1, డేటా ఎంట్రీ ఆపరేటర్ - 1, స్టెనోగ్రాఫర్ - 5.
- ✦ ఎంపిక: రాతపరీక్ష/ ఇంటర్వ్యూ ఆధారంగా.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

✦ చివరి తేదీ: **31 ఆగస్టు**

వెబ్‌సైట్: **www.tiss.edu**

మేనేజ్‌మెంట్ ట్రెయినీలు

నేషనల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ మేనేజ్‌మెంట్ ట్రెయినీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: 36
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (హెచ్ఆర్) - 12. అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ/ పీజీ డిగ్రీ లేదా పర్సనల్ మేనేజ్‌మెంట్ అండ్ ఇండస్ట్రియల్ రిలేషన్స్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ హెచ్ఆర్ లో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ మేనేజ్‌మెంట్ ట్రెయినీ (మార్కెటింగ్) - 24. అర్హత: 60 శాతం మార్కులతో ఎంఎస్సీ (అగ్రికల్చర్) లేదా తత్సమాన అర్హత అవసరం. లేదా మార్కెటింగ్/ అగ్రిబిజినెస్ మార్కెటింగ్/ ఇంటర్నేషనల్ మార్కెటింగ్/ రూరల్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ/ పీజీడీబీఎం ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- ✦ ఎంపిక: ఆన్‌లైన్ రాతపరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

✦ చివరి తేదీ: **6 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.nationalfertilizers.com**

అసిస్టెంట్ ప్రొఫెసర్లు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం 224 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ అగ్రికల్చర్ - 186 (6 లైబ్రరీ సైన్స్ పోస్టులతో కలిపి).


అర్హత: అగ్రికల్చరల్ ఎకనామిక్స్/ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్/ అగ్రికల్చరల్ మైక్రోబయాలజీ/ ఆగ్రోనమీ/ క్రాప్ ఫిజియాలజీ/ ఎంటమాలజీ/ జెనెటిక్స్ అండ్ ప్లాంట్ బ్రీడింగ్/ హార్టికల్చర్/ ప్లాంట్ పాథాలజీ/ ప్లాంట్ మాలిక్యులర్ బయాలజీ అండ్ బయోటెక్నాలజీ/ సీడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ/ సాయిల్ సైన్స్ అండ్ అగ్రికల్చరల్ కెమిస్ట్రీ/ స్టాటిస్టిక్స్ అండ్ మ్యాథమెటిక్స్‌లో నాలుగేళ్ల బ్యాచిలర్స్ డిగ్రీ, కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్)లో అర్హత సాధించి ఉండాలి.

లైబ్రరీ సైన్స్ పోస్టులకు లైబ్రరీ సైన్స్/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ డాక్యుమెంటేషన్ సైన్స్‌లో 55 శాతం మార్కులతో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత లేదా తత్సమాన అర్హత అవసరం.

- ✦ అగ్రికల్చరల్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 22, హోమ్‌సైన్స్ - 16.
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 20 సెప్టెంబరు వరకు.

✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**

- ✦ హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ బ్యాక్‌లాగ్ (ఎస్సీ, ఎస్టీ) పోస్టులను కూడా భర్తీ చేయనుంది.
- ✦ ఖాళీలు: అగ్రికల్చర్ - 10, అగ్రికల్చర్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ - 5, హోమ్ సైన్స్ - 3
- ✦ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో 12 సెప్టెంబరు వరకు.



✦ పూర్తి చేసిన దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ: **29 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **www.pjtsau.ac.in**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ✦ ఖాళీలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (బ్యాక్‌లాగ్ - 178, రెగ్యులర్ - 20)
- ✦ విభాగాలు: అనాటమీ, ఫిజియాలజీ, ఫార్మకాలజీ, మైక్రోబయాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్, ట్రాన్స్‌ఫ్యూజన్ మెడిసిన్.
- ✦ అర్హత: సంబంధిత విభాగంలో ఎండీ, ఎంఎస్, ఎండీఎస్, డీఎం, ఎంసీహెచ్, డీఎన్‌బీ, పీహెచ్‌డీ లేదా తత్సమాన అర్హత అవసరం.
- ✦ వయోపరిమితి: 1 జులై 2017 నాటికి 40 సంవత్సరాలకు మించకూడదు.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు

✦ చివరి తేదీ: **4 సెప్టెంబరు**

వెబ్‌సైట్: **dme.ap.nic.in**

ప్రవేశాలు

హార్టిసెట్ - 2017

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర హార్టికల్చరల్ యూనివర్సిటీ 2017 - 18 విద్యాసంవత్సరానికి బీఎస్సీ హార్టికల్చర్ డిగ్రీలో ప్రవేశానికి నిర్వహించే 'హార్టిసెట్ - 2017' కు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- ✦ సీట్ల సంఖ్య: 23.
- ✦ అర్హత: హార్టికల్చర్ డిప్లొమా కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.
- ✦ వయసు: 31 డిసెంబరు 2017 నాటికి 17 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసున్నవారై ఉండాలి.
- ✦ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు
- ✦ పూర్తి చేసిన దరఖాస్తుకు కంప్ట్రోలర్, ఎస్‌కేఎల్‌టీఎస్‌హెచ్‌యూ, రాజేంద్రనగర్, హైదరాబాద్ పేరిట చెల్లేలా తీసిన రూ.750 డీడీ (ఎస్సీ/ ఎస్టీ/ పీహెచ్ అభ్యర్థులు రూ.350) జత చేసి పంపాలి.
- ✦ పరీక్ష తేదీ: 18 సెప్టెంబరు

✦ చివరి తేదీ: 31 ఆగస్టు

వెబ్‌సైట్: **www.skltshu.ac.in**

హాయ్! బుజ్జీ!!

> అందం చూసే కళ్లలో ఉండదు, సాయం చేసే చేతుల్లో ఉంటుంది
>
> - అబ్దుల్ కలాం

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Protection = రక్షణ
- మనోజ్ఞం = అందం

నవ్వుల జల్లులు!



టీచర్: కళ్లు, ముక్కు, చెవులు ఎందుకు ఉపయోగపడతాయి?
బిట్టు: కళ్లద్దాలు పెట్టుకోవడానికి టీచర్!

- **జి. వెంకట రమణ,** తూర్పునాయుడుపాలెం



టీచర్: రాముా! పిల్లుల జాతికి చెందిన జంతువుల పేర్లు చెప్పు?
రాము: తల్లి పిల్లి, తండ్రి పిల్లి, పిల్లి పిల్లలు టీచర్!

- **పి. నారాయణ,** అనంతపురం

2034లో మీ దగ్గరా చూడొచ్చు!



◆ హాయ్... సూర్యుడు గారూ! నాపేరు కిట్టూ! హాయ్‌బుజ్జీ తరఫున మిమ్మల్ని సరదాగా పలకరిద్దామని వచ్చా. 'నా గురించి తెలియనిదేముందబ్బా?' అనుకుంటున్నారేమో కానీ మరేమీ లేదు.. రెండు మూడు రోజులుగా అంతా మీ సంగతులే మాట్లాడుతున్నారు... అమెరికాలో, ప్రసార మాధ్యమాల్లో సంపూర్ణ సూర్యగ్రహణం అంటూ హల్‌చల్ నడిచింది. అవునుగానీ ఇంతకీ మీరు మా దగ్గర ఇలా ఎప్పుడు కనిపిస్తారేంటి?

▶▶ నన్ను కలవడానికి వచ్చినందుకు చాలా సంతోషం కిట్టూ. మీ దగ్గర నా సంపూర్ణ సూర్యగ్రహణం చూడాలంటే 2034 వరకు ఆగాల్సిందే. లేదంటే 2019లో దక్షిణ అమెరికా దేశాల దగ్గర కనిపిస్తానిలా. అప్పటిలోగా నా గ్రహణం గురించి మీ శాస్త్రవేత్తలేమైనా కొత్త విషయాలు తెలుసుకుంటారేమో చూద్దాం.

◆ అవును నాకూ ఉత్సాహంగానే ఉంది. అది సరే... మరి ఇప్పటి సూర్యగ్రహణం సంగతులు ఏంటి?

▶▶ ఆ విషయానికే వస్తున్నా. కానీ ఇంకాస్త దూరంగా నిలబడు! లేదంటే నా వేడిని తట్టుకోలేవు. భూమికీ, నాకూ మధ్య చంద్రుడు వచ్చినప్పుడు, మీ భూమిపై కొంత భాగంలో నేను కనిపించను. దాన్నే సూర్యగ్రహణం అంటారని వినే ఉంటావుగా. అత్యంత ప్రకాశవంతంగా వెలిగే నేను చంద్రుడి ఛాయ వల్ల ఒక సన్నటి అంచులా కనిపిస్తా. అప్పుడు ఆ ప్రదేశంలో మాత్రం సూర్యగ్రహణం కనిపిస్తుంది. ఇప్పుడు అమెరికాలో జరిగింది అచ్చంగా ఇదేనన్నమాట.

◆ అయితే ఈసారి వచ్చిన సంపూర్ణ గ్రహణం దాదాపు 99 ఏళ్ల తర్వాత ఏర్పడిందటగా. పసిఫిక్ తీర ప్రాంతం నుంచి అట్లాంటిక్ తీరం వరకు మీ గ్రహణం వల్ల చీకటి పడటం చాలా అరుదైన విషయమంటూ మా శాస్త్రవేత్తలూ చెబుతున్నారు. ఎప్పుడో 1918లో ఇలాంటి గ్రహణం కనిపించిందట. మళ్లీ ఇన్నాళ్లకు ఇలా. అందుకే దీనికి 'గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్' అంటూ పేరూ పెట్టేశారు.

▶▶ అవును కిట్టూ. అమెరికా ఒరెగాన్ నుంచి దక్షిణ కరోలినా వరకు 14 రాష్ట్రాల మీదుగా 98 కిలోమీటర్ల నుంచి 113 కిలోమీటర్ల మేర నాకు చంద్రుడు అడ్డొచ్చాడు. ఈ తతంగమంతా 2 గంటల 40 నిమిషాల పాటు జరిగింది. అందుకే ఆ ప్రాంతమంతా పట్టపగలే రెండు మూడు నిమిషాలు చీకటయ్యింది. అప్పుడు నా గ్రహణాన్ని చూడ్డానికి భారీ ఏర్పాట్లే జరిగాయనుకుంటా!

◆ అవునవును. సోమవారం అమెరికాలో అన్ని చోట్లా ఒకటే సందడి. అమెరికాలో కొన్ని చోట్ల పాక్షికంగా కనిపిస్తే కొన్ని రాష్ట్రాల్లో మాత్రం సంపూర్ణంగా గ్రహణం కనిపించింది. నేను నేరుగా చూడలేదు కానీ నాసా వాళ్లు అందించిన ప్రత్యేక ప్రసారాల్లో చూశా. విద్యార్థులకు అంతరిక్షం విషయాలు పుస్తకాల్లోనే తప్ప నిజంగా చూపించడానికి కుదరదు కదా. కానీ ఈ సందర్భంగా ఆరిజోనా స్టేట్ యూనివర్సిటీ, నేషనల్ ఇన్‌ఫార్మల్ స్టెమ్ ఎడ్యుకేషన్ నెట్‌వర్క్ లాంటివి పిల్లల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. కళ్లకు హాని జరగకుండా ఉండేందుకు కళ్లజోళ్లు ఇచ్చి నేరుగా సూర్యగ్రహణాన్ని దగ్గరుండి చూపించాయి. కొన్ని మ్యూజియాల్లో వారి కోసం గ్రహణంపై తరగతులు నిర్వహించాయి. టెలిస్కోపులిచ్చి, దాంట్లోంచి గ్రహణాన్ని చూపిస్తూ వివరాలు చెప్పుకొచ్చాయి. ఇదంతా భలేగా సాగిపోయింది.

▶▶ శాస్త్రవేత్తలు కూడా చాలా ఆసక్తి చూపినట్టున్నారే!

◆ అవును మరి. అమెరికా అంతరిక్ష పరిశోధనా కేంద్రం నాసా వారైతే మరీనూ. ఏదో రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ పెట్టినట్లు మీ గ్రహణానికీ పెట్టి ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఇక చాలామంది శాస్త్రవేత్తలైతే ఆ సమయంలో మిమ్మల్నీ, చంద్రుడినీ టెలిస్కోపుల ద్వారా ఎంతో పరీక్షగా చూశారు. దాన్నుంచి వాళ్లు నేర్చుకునే విషయాలు మీపై చేసే పరిశోధనల్లో ఎంతో ఉపయోగపడతాయని చెబుతున్నారు వాళ్లు.

మరో విషయం చెప్పడం మరిచా. మీ గ్రహణాన్ని నేల మీద నుంచే కాదు. విమానాల్లోంచి, సముద్రంలో ఓడల మీద నుంచి కూడా చూశారు కొంత మంది. ఇక వస్తా సూర్యుడు గారూ! ఈ కబుర్లన్నీ మా వాళ్లకీ చెప్పాలి కదా!

▶▶ సరే కిట్టూ. బైబై మరి!

ప్రశ్నలోనే సమాధానం!

ఇక్కడున్న ఆంగ్ల పదాల్లోనే దాని పక్కనున్న తెలుగు పదాల సమానార్థకాలు ఉన్నాయి. అవేంటో కనిపెట్టండి.

1. Boxలో ఎద్దు
2. Beatలో తిను
3. Teamలో తేనీరు
4. Stageలో వయసు
5. Priceలో మంచు
6. Partలో కళ
7. Phoneలో ఒకటి
8. Earthలో చెవి

- **ఎస్. మణెమ్మ,** కాజీపేట

పట్టికలో పదాలు

P	F	I	E	S	P	D	T	B	N	L	P
C	E	T	U	J	T	H	R	I	I	N	Q
J	K	N	A	R	D	H	A	E	B	H	J
H	E	F	M	S	A	T	U	R	N	B	I
V	I	M	M	L	F	N	E	M	A	U	I
Y	G	F	E	N	O	T	U	H	N	Z	K
U	I	I	R	E	I	W	T	S	P	M	G
M	S	Q	C	P	H	C	R	W	M	E	F
A	P	L	U	T	O	A	M	S	E	L	A
S	O	J	R	U	M	M	D	E	A	R	M
D	I	A	Y	N	R	X	H	G	M	D	X
R	E	E	P	E	O	F	B	N	H	O	O


ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

MERCURY, VENUS, EARTH, MARS, JUPITER, SATURN, URANUS, NEPTUNE

చుక్కలు కలపండి



చిలిపి ప్రశ్న



నూతిలో ఉన్న పది కప్పల్లో తొమ్మిది చచ్చిపోతే ఇంక ఎన్ని ఉంటాయి?

- **జి. రమేష్,** పెనుబర్తి

జవాబులు: బొమ్మలో ఉన్నవే: Xantus, Xerus, Xray, Xiphias, X ray fish చిలిపి ప్రశ్న: పది కప్పలూ ఉంటాయి! ప్రశ్నలోనే సమాధానం: 1. Ox 2. Eat 3. Tea 4. Age 5. Ice 6. Art 7. One 8. Ear



బొమ్మలో ఉన్నవే

బొమ్మలో X ఆంగ్ల అక్షరంతో మొదలయ్యే అంశాలున్నాయి. అవేంటో పట్టుకుని గడుల్లో రాయగలరా?

X



అక్రమాలకు పాల్పడిన వారిపై తప్పనిసరిగా చర్యలు

యోవేవి ఉపకులపతి ఆచార్య ఎ.రామచంద్రారెడ్డి

యోవేవి (కడప, న్యూస్‌టుడే): యోగి వేమన విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల యజమాన్యాలు అక్రమాలకు పాల్పడ్డారని తేలితే కఠినమైన చర్యలు తీసుకుంటామని యోవేవి ఉపకులపతి ఆచార్య ఎ.రామచంద్రారెడ్డి తెలిపారు. 2016-17 సంవత్సరంలో ఇచ్చిన అనుబంధ కళాశాలల అఫిలియేషన్ ప్రక్రియలో కొన్ని కళాశాలలు నకిలీ పత్రాలతో గుర్తింపు పొందారని చేసిన ఫిర్యాదులను స్వీకరించామన్నారు. కళాశాలలు తమకు ఉండాల్సిన రెండు ఎకరాల భూమి, కళాశాల భవనం నిర్మించిన స్థలానికి సంబంధించిన పత్రాలను రెవెన్యూ కార్యాలయంలో ఈసీ తీసుకొని యోవేవిలో సమర్పించాలని తెలిపారు. భూముల పత్రాలు పరిశీలించేందుకు రెవెన్యూ అధికారుల సహాయం తీసుకుంటామన్నారు. ప్రైవేటు కళాశాలు పంపిన పత్రాలు పరిశీలించమని, రాష్ట్ర ఉన్నత విద్యామండలికి లేఖ పంపినట్లు తెలిపారు. జ్ఞనభూమి పోర్టల్‌ను ద్వారా యోవేవి అఫిలియేషన్ ప్రక్రియ మరింత పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. నకిలీ పత్రాలతో అఫిలియేషన్ పొందిన కళాశాలలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని రాయలసీమ విద్యార్థి వేదిక జిల్లా కన్వీనర్ నాగార్జున, భరత్ డిమాండ్ చేశారు.

యోవేవిలో అకడమిక్ కన్సల్‌టెంట్లు ప్రకటన

యోగి వేమన విశ్వవిద్యాలయంలో పలు విభాగాలలో అకడమిక్ కన్సల్‌టెంట్ల నియామకానికి యోవేవి అధికారులు ప్రకటన విడుదల చేశారు. ఆగస్టు 28వ తేదీన నియామకానికి సంబంధించిన ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణరెడ్డి తెలిపారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు యోవేవి వెబ్‌సైట్‌ను చూడవచ్చని తెలిపారు. అభ్యర్థులు తమ పూర్తి బయోడేటా, నిజ ధ్రువీకరణ పత్రాల కోసం 28న ఉదయం 10 గంటలకు సంబంధిత విభాగాధిపతిని కలవాలని సూచించారు.

ట్రిపుల్ ఐటీల్లో నేడు 'సూపర్ న్యూమరరీ' అభ్యర్థులకు ప్రవేశాలు

వేంపల్లె, న్యూస్‌టుడే: రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక, సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటీ) పరిధిలోని ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీల్లో సూపర్ న్యూమరరీ, క్రీడాకోటా కింద బుధవారం 338 మంది విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నారు. ఈ ట్రిపుల్ ఐటీల్లో ఇదివరకే సాధారణ, వివిధ కోటాల కింద 1990 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు. అయితే ప్రతి మండలం నుంచి ఒక ఓసీ, బీసీ, ఎస్సీ, ఎస్టీలలో కనీసం ముగ్గురికి సీట్లు కేటాయించాలని వర్సిటీ అధికారులు, ప్రభుత్వ పాలకులు నిర్ణయించారు. ఆమేరకు ఇడుపులపాయ, ఒంగోలు ట్రిపుల్ ఐటీలకు అదనంగా ఒక్కొక్క ట్రిపుల్ ఐటీకి 164 సీట్లు చొప్పున కేటాయించారు. అంతేకాకుండా క్రీడా కోటా కింద రెండు ట్రిపుల్ ఐటీలకు పది సీట్లు కేటాయించారు. ఇక్కడి కేంద్ర గ్రంథాలయంలో బుధవారం రెండు ట్రిపుల్ ఐటీలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నారు. ఈ మేరకు ప్రవేశాల కల్పనకు ఇక్కడ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని డైరెక్టర్లు భగవన్నారాయణ, వెంకటబసవరావు, పరిపాలనాధికారులు అమరేంద్రకుమార్, జిలానీ తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ఉదయాన్నే కేంద్ర గ్రంథాలయానికి చేరుకోవాలని వారు కోరారు.

డ్వాక్రా మహిళలకు మరింత ఆర్థిక సాయం

● రుణం రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు పెంపు

● జిల్లాలో 4,88,440 మంది డ్వాక్రా సభ్యులకు లబ్ధి

బిల్టప్, (కడప) న్యూస్‌టుడే: స్త్రీ నిధి నుంచి వడ్డీ లేని రుణాలను స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు చెల్లిస్తున్నారు. ఇప్పటి వరకు డ్వాక్రా సభ్యురాలికి అత్యధికంగా రూ. 25 వేలు వ్యక్తిగతంగా, డ్వాక్రా సంఘానికి రూ.1.50 లక్షల వరకు స్త్రీ నిధి ఇస్తున్నారు. అయితే ఈ మొత్తంతో నిరుపేదల అవసరాలు తీరకపోవడంతో ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించి అధిక వడ్డీకి అప్పులు చేసి, అవి తీర్చలేక నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం ప్రభుత్వంతో పాటు స్త్రీ నిధి ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో డ్వాక్రా సభ్యురాలికి వ్యక్తిగతంగా రూ.లక్ష వరకు రుణం ఇచ్చేందుకు స్త్రీ నిధి నిర్ణయించింది. యూనిట్ విలువ ఆధారంగా రూ.లక్షలోపు రుణం మంజూరు చేస్తుంది. ఎస్‌హెచ్‌జీలోని సభ్యులు ఉమ్మడిగా కూడా రూ.4 లక్షల వరకు గరిష్ఠంగా రుణం మంజూరు చేస్తారు. గతంలో సభ్యులు ఆరుగురు మాత్రమే రుణం తీసుకోవాలనే నిబంధనను సవరించి 10 యనుంచి 12 మంది సభ్యులు కలిసి తీసుకోవడానికి కూడా అవకాశం కల్పించారు.

స్త్రీ నిధి రుణపెంపుతో మహిళల ఆర్థికాభివృద్ధి



డ్వాక్రా మహిళలకు స్త్రీ నిధి రుణాలను ప్రభుత్వం పెంచింది. రూ.25 వేల నుంచి రూ.లక్ష వరకు రుణాలను తీసుకోవచ్చు. రుణం పొందిన సభ్యురాళ్లు ఏదో ఒకటి యూనిట్ నెలకొల్పితే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు. సంఘంగా యూనిట్ నెలకొల్పేందుకు రూ.4 లక్షల వరకు రుణం అందజేయడం జరుగుతుంది. రికవరీలు కూడా బాగా ఉండడంతో స్త్రీ నిధి వారు రుణాలను విరివిగా అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. స్త్రీ నిధి రుణాల పెంపు వలన మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యపడుతుంది.

- నాగరాజు, డీఆర్‌డీఏ అదనపు పథక సంచాలకులు

జిల్లాలో 4,88,440 మందికి లబ్ధి

జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాలు నడుస్తుండగా, గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఏ) ద్వారా సంఘాలు నడుస్తున్నాయి. ఈ రెండు శాఖల ద్వారా స్వయం సహాయక సంఘ సభ్యులకు రుణాలు మంజూరు చేస్తున్నారు. డీఆర్‌డీఏ ద్వారా 35,044 గ్రూపులలో 3,50,440 మంది సభ్యురాళ్లు ఉండగా, మెప్మా ద్వారా 13800 గ్రూపులలో 13800 మంది సభ్యురాళ్లు ఉన్నారు. మొత్తం 4,88,440 మంది డ్వాక్రా సభ్యురాళ్లు జిల్లాలో ఉన్నారు. వీరందరికీ ప్రభుత్వం, స్త్రీ నిధి వారు తీసుకున్న నిర్ణయంతో లబ్ధి పొందనున్నారు. ఈ ఏడాది డీఆర్‌డీఏ ద్వారా రూ. 100 కోట్లు స్త్రీ నిధి రుణాలను అందించాలని, మెప్మా ద్వారా రూ. 29 కోట్లు రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం డీఆర్‌డీఏ వారు రూ.30 కోట్లు, మెప్మా వారు రూ.5.82 కోట్లు స్త్రీ నిధి రుణాలను మంజూరు చేశారు. బ్యాంకు అనుబంధ పథకంలో డీఆర్‌డీఏ రూ.607 కోట్లు రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకోగా, మెప్మా వారు రూ.210 కోట్లు రుణాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే బ్యాంకులు కొన్ని చోట్ల రుణాలు ఇచ్చేందుకు వెనుకాడుతున్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ప్రభుత్వ ఆధ్వర్యంలోని స్త్రీ నిధి వడ్డీ లేని రుణాలను ఎస్‌హెచ్‌జీ సంఘాలు, మహిళలకు పంపిణీ చేస్తుండటంతో ఆర్థిక ఇబ్బందులు నుంచి ఉపశమనం పొందుతున్నారు.

మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బ్యాంకు అనుసంధానంతో స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందిస్తూనే, వడ్డీ లేకుండా వ్యక్తిగతంగా స్త్రీనిధి రుణాలను అందిస్తూ వస్తోంది ప్రభుత్వం. నిరుపేద మహిళలకు మరింత ఆర్థిక చేయూతనిచ్చేందుకు స్త్రీ నిధి సహకార ఆర్థిక సంస్థ రుణాలను ఎక్కువ మొత్తంలో ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుంది. డ్వాక్రా సంఘంలోని సభ్యులు అందరితో పాటు వ్యక్తిగతంగా సభ్యులకు ఇచ్చే రుణ మొత్తాన్ని పెంచింది. ప్రభుత్వ నిర్ణయంతో కుటుంబ అవసరాలకు, ఇతర ఖర్చులకు బయట వడ్డీలకు తెచ్చుకునే ఇబ్బందులకు స్వస్తి చెప్పవచ్చు.

యూనిట్ల ఏర్పాటుతో ఆదాయం

డ్వాక్రా మహిళలకు గతంలో రూ.25 వేలు వరకు మాత్రమే రుణం అందించేవారు. దీంతో ఏదైనా యూనిట్ ఏర్పాటు చేసుకోవడానికి ఇబ్బంది పడేవారు. రూ.25 వేలతో కిరాణ, జనరల్ స్టోర్ వంటి యూనిట్లు పెట్టుకునే వారు. కొందరు వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకునే వారు. ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని స్త్రీ నిధి డ్వాక్రా మహిళల వ్యక్తిగతంగా రుణాలు తీసుకోవడానికి దరఖాస్తు చేస్తే రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు రుణాన్ని అందిస్తారు. తద్వారా జీవనోపాధుల యూనిట్లు నెలకొల్పే వారి సంఖ్య పెరుగుతుందని, యూనిట్లు నెలకొల్పడంతో ఆర్థికంగా ఆదాయం పెరుగుతుందని భావించి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. సంఘం తరుపున యూనిట్లను నెలకొల్పుకోవడానికి రూ.4 లక్షల వరకు రుణం అందిస్తారు. వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో మహిళలకు ఆర్థిక ఆసరా లభించినట్లు అయింది.

పొగలేని పొయ్యిల రాష్ట్రంగా ఏపీ

★ స్టాక్‌పాయింట్లలో కూడా ఈపాస్ యంత్రాలు

★ త్వరలో అన్న క్యాంటీన్‌లు ప్రారంభం

★ పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ లింగారెడ్డి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని పొగలేని పొయ్యిగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని అందుకోసమే జిల్లాలో దీపం పథకంలో సుమారు 1,15,717 మందికి గ్యాస్ కనెక్షన్‌లు ఇచ్చామని పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ లింగారెడ్డి అన్నారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణంలోని జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు కేవలం రూ.1000 చెల్లించాల్సి ఉంటుందన్నారు. కాగా మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి 1765 పాఠశాలలకు, మరో 1675 అంగన్వాడీ కేంద్రాలకు కూడా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ప్రజలకు పారదర్శకంగా నిత్యవసర వస్తువులు ఇవ్వాలన్న సంకల్పంతో ప్రతి చౌకదుకాణంలో ఈపాస్ పద్ధతిలో రేషన్ ఇస్తున్నామని అదే విధంగా ఎర్రగుంట్ల, సిద్ధవటం మండల స్టాక్‌పాయింట్ కేంద్రాలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి అక్కడ ఈ పాస్ యంత్రాలతో వస్తువులను తరలిస్తున్నామని ఇక్కడ విజయవంతమైతే జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద కూడా అమలు చేస్తామని లింగారెడ్డి పేర్కొన్నారు. వీటితోపాటుగా ప్రభుత్వ గోదాముల ఏర్పాటు చేసుకోవాలన్న సంకల్పంతో పులివెందుల, రాయచోటి, చిన్నమండెం, చెన్నూరు మండలాల్లో గోదాంలు నిర్మిస్తున్నామని త్వరలోనే ప్రొద్దుటూరులో కూడా నిర్మించేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లోనూ, కడపలోనూ త్వరలోనే అన్న క్యాంటీన్‌లు ఏర్పాటుకు ముఖ్యమంత్రి అంగీకరించారని ఆయన పేర్కొన్నారు. కాగా 2231 మందికి ఆస్తి పన్ను కట్టుస్తుందని చౌకదుకాణాల నుంచి రేషన్ ఇవ్వకపోవడంపై విచారణ చేపట్టామని అయితే సాంకేతికంగా పలు అడ్డంకులు వచ్చిన నేపథ్యంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆ రేషన్‌కార్డులను పునరుద్ధించామని వచ్చే నెల నుంచి ఆయా లబ్ధిదారులు నిత్యవసర వస్తువులను తీసుకోవచ్చన్నారు. అంతేగాకుండా కార్డున్న సుమారు 390 మంది లబ్ధిదారులకు కూడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయలేదని తాము విచారణ చేసిన పిదప 86 కార్డులను అమల్లోనికి తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. సమావేశంలో డీఎస్వో విజయరాణి, డీఎం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



పాత్రికేయులతో మాట్లాడుతున్న పౌర సరఫరాల సంస్థ రాష్ట్ర ఛైర్మన్ లింగారెడ్డి, చిత్రంలో డీఎస్వో, డీఎం

రైతన్నకు చంద్రన్న దన్ను

వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు

వేముల, న్యూస్‌టుడే: రైతుల ఆర్థికాభివృద్ధికి చంద్రన్న రైతు క్షేత్రాలు ఎంతో తోడ్పాటునిస్తాయని ఏపీ వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయ జేడీ లక్ష్మణరావు అన్నారు. చంద్రన్న రైతు క్షేత్రాల కార్యక్రమం కింద భూమయ్యగారిపల్లెలో ఎంపికైన పదిమంది రైతులకు సంబంధించిన పంటలను ఆయన ఏడీ రమణారెడ్డి, ఏవో శ్రీవాణితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ పథకం కింద ఎంపికైన రైతులకు 500 కిలోల జిప్సం, 5 కిలోల ట్రయికోడెర్మియా విరిడి ఉచితంగా అందిస్తున్నామన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచితంగా అందిస్తున్న జిప్సం, ట్రయికోడెర్మియావిరిడి అందిందా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కడప వ్యవసాయశాఖ కార్యాలయ ఏవో గోవర్దన్, ఏఈవోలు రమణారెడ్డి, మౌనిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.




వేరుసెనగ పంటను పరిశీలిస్తున్న జేడీ లక్ష్మణరావు తదితరులు

ఇసుక లారీలు స్వాధీనం

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : జమ్మలమడుగు మండలం సుగుమంచిపల్లె సమీపం నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న వివిధ ప్రాంతాలకు చెందిన 6 లారీలను మంగళవారం గ్రామీణ పోలీసులు పట్టుకున్నారు. బాధ్య సి.ఐ. వెంకటశివారెడ్డి వివరాలను వెల్లడించారు. జమ్మలమడుగు మండలం సుగుమంచిపల్లె-పెద్ద దండ్లూరు మధ్య పెన్నా నది నుంచి జేసీబీతో ఇసుకను ఆరు లారీల్లో నింపుకొని ప్రొద్దుటూరు వైపు వస్తున్నట్లు తమకు సమాచారం వచ్చిందన్నారు. తెల్లవారుజామున స్థానిక రైల్వే గేటు సమీపంలో కాపు కాసి ఒక్కో లారీని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. లారీలు వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చి ఇసుకను తీసుకెళ్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. లారీల్లో ఇసుకను నంద్యాల, గిద్దలూరు ప్రాంతాలకు తరలిస్తున్నట్లు సి.ఐ. తెలిపారు. పట్టుబడిన లారీలు బి. మఠం మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన రెండు లారీలు, గిద్దలూరు మండలం గడికోటకు చెందిన గంధం నాగేంద్రకు చెందిన రెండు, రాజుపాళెం మండలం వెలవలి గ్రామానికి చెందిన పద్మనాభరెడ్డికి చెందినది ఒకటి, పోరుమామిళ్లకు చెందిన షేక్ అమీనాకు చెందిన ఒకటి కలిపి మొత్తం ఆరు లారీలు ఒకేసారి జమ్మలమడుగు వైపు నుంచి వస్తుండగా ఎస్సై చంద్ర శేఖర్, సిబ్బంది కలిసి పట్టుకున్నట్లు చెప్పారు. ఒక్కో లారీ ఇసుక విలువ రూ. 40 వేలకు పైగా ఉంటుందన్నారు. డ్రైవర్లు సుధాకర్, శ్రీనివాసులు, రామాంజనేయులు, షేక్ మహబూబ్ షరీఫ్, ఆనందరావు, ఉదయరాజు, క్లీనర్లు సుబ్బయ్య, వెంకటేశులు, మున్సీర్‌బాషా, రవీంద్రారెడ్డిలను అరెస్టు చేసి రిమాండుకు తరలించామన్నారు. ఇసుక అక్రమ రవాణాను ఎవరు చేస్తున్నారనేది తెలియాల్సి ఉందని సి.ఐ. తెలిపారు. పట్టుబడిన ఇసుకను రెవెన్యూ వారికి అప్పగించి లారీ ఓనర్లపై కూడా ఇసుక అక్రమరవాణా తరలిస్తున్నట్లు కేసు నమోదు చేసినట్లు సి.ఐ వెంకటశివారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్, పోలీసులు పాల్గొన్నారు.



పోలీసులకు పట్టుబడిన లారీలు



అరెస్టు చేసిన నిందితులతో సి.ఐ. ఎస్సైలు

భవితను నేలరాస్తున్నారు..!



- సమున్నత లక్ష్యంతో ఆరంభించిన సర్కారు
- ప్రత్యేక అవసరాలుగల చిన్నారుల్లో మార్పునకు జరిగే కృషి అంతంతమాత్రమే
- సరిగా నడవని కేంద్రాలు.. పర్యవేక్షించేవారే కరవు
- ప్రయాణఛార్జీల మంజూరులో జాప్యం

ఈ చిత్రం ఎర్రగుంట్లలోని భవితకేంద్రం. ఈ కేంద్రంలో 28 మంది ప్రత్యేక అవసరాలుగల పిల్లలున్నారు. ఒక్కొక్క చిన్నారికి ఎస్కార్ట్ అలవెన్సు, ప్రయాణ ఖర్చుల కింద నెలకు రూ.500ను ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉంది. కానీ 3 నెలలుగా ఈ అలవెన్సులు మంజూరు చేయలేదు. దీంతో ఆటోఛార్జీలు చేతినుంచి చెల్లించే సోమతలేకపోవడంతో ఈ చిన్నారులను తల్లిదండ్రులు కేంద్రానికి తీసుకురావడం లేదు. ఈ మేరకు 28 మంది పిల్లలు రావాల్సి ఉండగా.. నేడు కేవలం 8 నుంచి 10 మంది పిల్లలు మాత్రమే హాజరవుతున్నారు.



మానసిక వైకల్యంతో ఇబ్బందులు పడే చిన్నారుల ప్రవర్తనలో మార్పు తెచ్చేందుకు ప్రభుత్వం మంజూరుచేసిన ఆటవస్తువులను చూడండి.. ఎలా మూలనపడేశారో.. ఈ చిత్రం పులివెందులలోని భవితకేంద్రంలోనిది. ఇక్కడ 28 మంది ప్రత్యేక అవసరాలుగల పిల్లలు ఈ కేంద్రానికి ప్రతిరోజూ హాజరవుతున్నట్టు రికార్డుల్లో నమోదైంది. కానీ 10 నుంచి 17 మందికి మించి రావడంలేదనే విమర్శలున్నాయి. చిన్నారులకు ప్రతినెల ఇవ్వాల్సిన ప్రయాణఛార్జీలు, వారికి తోడుగా వచ్చే సంరక్షకులకు అలవెన్సులు ప్రతి నెల సక్రమంగా చేతికందడం లేదు. దీంతో ఈ కేంద్రానికి వచ్చే చిన్నారుల సంఖ్య క్రమంగా తగ్గడంతో ..ఆటవస్తువులు అటకెక్కినట్టు విమర్శలు వస్తున్నాయి.

పులివెందుల, న్యూస్‌టుడే : ప్రత్యేక అవసరాలుగల పిల్లలకు ఏ సమయంలో ఏం చేయాలో కూడా తెలియదు. వారు ఇళ్లల్లో ఒంటరిగా ఉండడం వల్ల మానసికంగా కుంగిపోతుంటారు. అటువంటి వారిని ఒక చోటుకు చేర్చి వారి లోపాలను అధిగమించేలా చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం భవితకేంద్రాలను ఏర్పాటుచేసింది. జిల్లా పరిధిలో భవిత, నాన్ భవిత కేంద్రాలు మొత్తం 51 ఉన్నాయి. ఇందులో 812 మంది ప్రత్యేక అవసరాలుగల పిల్లలు ఉన్నారు. వీరంతా పేద కుటుంబాల నుంచి వచ్చిన పిల్లలే. ఈ నేపథ్యంలో ఈ పిల్లలను ఇంటి వద్ద నుంచి కేంద్రాల వద్దకు తీసుకొచ్చేందుకు ప్రయాణ ఖర్చులు, సంరక్షకులకు అలవెన్సుల కింద ప్రతి నెల రూ. 500 చొప్పున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేయాల్సి ఉంది. కానీ గత మూడు నెలలుగా ఈ అలవెన్సులు మంజూరు చేయడంలో జాప్యం జరుగుతోంది. దీంతో కేంద్రాలకు వచ్చే చిన్నారుల సంఖ్య క్రమంగా తగ్గిపోయింది. పిల్లల సంఖ్య తగ్గిపోయేకొద్దీ చిన్నారుల్లో మార్పు తేవాల్సిన ఐఈఆర్‌టీలో నిర్లక్ష్యపు నీడలు అలుముకున్నాయనే విమర్శలు వస్తున్నాయి.



జమ్మలమడుగులోని భవితకేంద్రం

శిక్షణ అంతంత మాత్రమే : జిల్లాలో ఉన్న 51 కేంద్రాల్లో ఉండే ప్రత్యేక అవసరాలుగల చిన్నారులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు 102 మంది ఐఈఆర్‌టీలను ప్రభుత్వం నియమించింది. కానీ కేంద్రాలకు వచ్చే పిల్లల సంఖ్య నేడు క్రమంగా తగ్గడంతో.. ఒక కేంద్రంలో ఇద్దరు ఐఈఆర్‌టీలున్నచోట ఒకరు హాజరైతే.. ఇంకొకరు సెలవుపై వెళుతున్నారు. లేదంటే సెలవు పెట్టకుండా రికార్డుల్లో సంతకం చేసి తమ సొంత కార్యక్రమాలు చూసుకుంటున్నారనే విమర్శలున్నాయి. ప్రత్యేక అవసరాల పిల్లలతో ప్రతి రోజు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నడిపించడం, అక్షరాలను పలికించడం, రాయించడం, వ్యాయామం తదితర కార్యక్రమాలు చేయించాల్సి ఉండగా.. కేంద్రాల్లో ఇవి మొక్కుబడిగా జరుగుతున్నాయి. కొన్ని కేంద్రాల్లో అసలు జరగడం లేదు.

అటకెక్కిన ఆటవస్తువులు : కేంద్రాలకు ప్రభుత్వం మంజూరుచేసిన వివిధ రకాల ఆటవస్తువులు అటకెక్కాయి. ఈ వస్తువులను ఉపయోగించి మానసికంగా కుంగిపోయే చిన్నారుల్లో మార్పు తెవాల్సిఉంది. కానీ రూ.వేల వ్యయంతో కొనుగోలుచేసిన ఈ వస్తువులు నేడు నిరుపయోగంగా మారాయి.

దిద్దుబాటు దిశగా అడుగులు

గాడితప్పిన భవిత కేంద్రాల నిర్వహణను క్రమంగా సరిదిద్దేందుకు చర్యలు చేపట్టాం. ఈ కేంద్రాల్లో ఉండే చిన్నారుల్లో మార్పు తెచ్చే దిశగా కృషిచేస్తాం. ప్రయాణ ఛార్జీలు, చిన్నారులకు తోడుగా వచ్చే సంరక్షకులకు ఇవ్వాల్సిన అలవెన్సులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. త్వరలోనే ప్రభుత్వం నిధులు మంజూరుచేస్తుంది.

- రామమోహన్‌నాయుడు, ఏఐఈ కోఆర్డినేటర్.

బ్యాంకుల ప్రైవేటీకరణను అడ్డుకుంటాం



సమ్మెలో మాట్లాడుతున్న వివిధ బ్యాంకుల యూనియన్ల నాయకులు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడితే తగిన బుద్ధి చెబుతామని వివిధ బ్యాంకుల యూనియన్ నాయకులు హెచ్చరించారు. యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంకు యూనియన్స్ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా బ్యాంకు ఉద్యోగులు మంగళవారం సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిండికేట్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి, ఎస్‌బీఐఎస్‌యూ హెచ్‌సీ సహాయ సంయుక్త క్యాదర్శి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎఐబీఓఏ సంయుక్త కార్యదర్శి గరుడయ్య, మధుశంకర్, ఆంధ్ర బ్యాంకు యూనియన్ నాయకులు దస్తగిరి, సంజీవరాయుడు తదితరులు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఆర్థిక విధానాలు, కార్మిక వ్యతిరేక విధానాలు, కార్మిక సంఘాల హక్కులను కాలరాస్తున్నాయన్నారు. కేంద్రప్రభుత్వ వైఖరికి నిరసనగా 10 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు మంగళవారం ఒక రోజు సమ్మెలో పాల్గొన్నారని చెప్పారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ప్రైవేటీకరణ, బ్యాంకు విలీన ప్రయత్నాలను విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్పొరేట్ మొండి బకాయిలను రద్దు చేయవద్దని, బ్యాంకు రుణ ఎగవేతదారులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. పెద్దనోట్ల రద్దు, ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో ప్రభుత్వ రంగ బ్యాంకులకు అయిన ఖర్చులను కేంద్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలన్నారు. అప్పుడే బ్యాంకుల మరింత లాభాల బాటలో నడుస్తాయన్నారు. బ్యాంకు బోర్డుకు ఉద్యోగ, అధికార డైరెక్టర్లను వెంటనే నియమించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా కారుణ్య నియామకాలను చేపట్టాలన్నారు. అన్ని ప్రభుత్వ బ్యాంకులు, అన్ని కేడర్లలో తగిన సంఖ్యలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, కార్మిక సంఘాలన్నీ ముక్తకంఠంతో కోరుకుంటున్నాయన్నారు. ప్రభుత్వ బ్యాంకులలో ఖాతాదారులపైన అనవసర ఛార్జీలను మోపడాన్ని కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకిస్తున్నాయన్నారు. ఈ సమ్మెలో సిండికేట్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి, ఎల్ఐసీ రీజనల్ సెక్రటరీ రఘునాథరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి మనోహర్, ఎఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, యూనియన్ బ్యాంకు నాయకులు ప్రసన్న క్రిష్ణ, కడప కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఆంజనేయుల నాయక్, షబ్బీర్ హుస్సేన్ చంద్రశేఖర్, మాలతి, లావణ్య, లలిత, సుజాత, మంజూష తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నిక

చిన్నచౌకు (కడప, న్యూస్‌టుడే): ఏపీఎస్ ఆర్టీసీ జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలను మంగళవారం నిర్వహించినట్లు రాష్ట్ర కమిటి నాయకులు పటేల్, రాజారెడ్డిలు తెలిపారు. కడప రాజారెడ్డి వీధిలోని ఎస్టీయు భవన్‌లో ఎన్నికలు నిర్వహించామన్నారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులుగా బీసీ హెచ్. సుబ్బారెడ్డి, గౌరవాధ్యక్షులు యల్లయ్య, ఉపాధ్యక్షులుగా ఎల్ ఎన్. రెడ్డి, కార్యదర్శి రఘునాథ్‌రెడ్డి, కోశాధికారిగా వెంకటస్వామి, ప్రచార కార్యదర్శిగా వెంకటేష్, జిల్లా ముఖ్య సలహాదారులుగా కత్తిసుబ్బరాయుడు తదితరులను ఎన్నుకున్నారు.

జిల్లా సాఫ్ట్‌బాల్ జట్టుకు ముగ్గురు ఎంపిక



ఖలీల్‌బాషా, రాణితో స్వర్ణలత..



షాలినితో రమణ, అంకాల్‌రెడ్డి

పెద్దపసుపుల(పెద్దముడియం), న్యూస్‌టుడే: మూడు రోజుల పాటు జమ్మలమడుగు పట్టణంలో జరిగిన నియోజకవర్గ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీల్లో మండల విద్యార్థులు పాల్గొని మంచి ప్రతిభ కనబరిచారు. పెద్దముడియం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు జె. ఖలీల్‌బాషా, జె. రాణి, పెద్దపసుపుల జిల్లా పరిషత్తు పాఠశాల బాలిక షాలినీ జిల్లాస్థాయి బాలుర, బాలికల సాఫ్ట్‌బాల్ జట్టులో చోటు సాధించారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు రాజసింహ, అంకాల్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మూడు రోజుల పాటు జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో విద్యార్థులు మంచి ప్రతిభ కనపరచి ఎంపికైనట్లు చెప్పారు. వీరు సెప్టెంబరు 1, 2, 3 తేదీల్లో ఒంగోలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరుపున పాల్గొంటారని చెప్పారు. ఈ విద్యార్థుల ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, రమణ హర్షం వ్యక్తంచేశారు.